https://epaper.dksaardyamlochaatimpu.com

E-mail: dkchaatimpu80@gmail.com RNI. NO. APTEL/2008/26737



డీకే సారథ్యంలో
చాటింపు
తెలంగాణ దిన పత్రిక

హైదరాబాద్ సంపుటి : 18 సంచిక : 55 ఎడిటర్ : పూసాల శ్రీనివాస్ శుక్రవారం,నవంబర్,27, 2026 పేజీలు : 8 వెల : రూ.1/-

డిసెంబర్ 15లోపు పార్లమెంట్ సమావేశాలు? మంత్రులకు ప్రధాని మోడీ కీలక ఆదేశాలు!



న్యూఢిల్లీ,నవంబర్,26 :పార్లమెంట్ శీతాకాల సమావేశాల నిర్వహణకు కేంద్ర ప్రభుత్వం సన్నాహాలు ముమ్మరం చేస్తున్నట్లు తెలుస్తోంది. డిసెంబర్ 15లోపు పార్లమెంట్ తదుపరి సమావేశాల కోసం అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని, అప్పటివరకు విదేశీ పర్యటనలకు దూరంగా ఉండాలని ప్రధానమంత్రి నరేంద్ర మోడీ తన మంత్రివర్గ సహచరులకు సూచించినట్లు సమాచారం. కీలక బిల్లులు, రాజకీయ పరిణామాల నేపథ్యంలో మంత్రులందరూ అందుబాటులో ఉండాలని ప్రభుత్వం భావిస్తున్నట్లు ఈ పరిణామాలు సూచిస్తున్నాయి. బుధవారం ప్రధాని మోడీ అధ్యక్షతన జరిగిన కేంద్ర మంత్రివర్గ సమావేశంలో ఈ అంశం చర్చకు వచ్చినట్లు సంబంధిత వర్గాలు వెల్లడించాయి. డిసెంబర్ 15లోపు పార్లమెంట్ సమావేశాలు ప్రారంభమయ్యేలా సిద్ధంగా ఉండాలని, తమ తమ శాఖలకు సంబంధించిన ఏర్పాట్లను పూర్తి చేయాలని మంత్రులకు సూచించినట్లు సమాచారం. అయితే సమావేశాల ప్రారంభ తేదీ, వ్యవధిపై పార్లమెంటరీ వ్యవహారాల క్యాబినెట్ కమిటీ తుది నిర్ణయం తీసుకోనుంది. పార్లమెంట్ శీతాకాల సమావేశాల నిర్వహణలో జాప్యం జరుగుతోందంటూ ప్రతిపక్ష పార్టీలు ఇప్పటికే కేంద్ర ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తున్నాయి. ఆగస్టు 13న ఉభయ సభలు నిరవధికంగా వాయిదా పడినప్పటికీ, బుధవారం రాత్రి నాటికి వర్షాకాల సమావేశాలకు అధికారికంగా ముగింపు పలకలేదు. అప్పటికి 103 రోజులు గడిచింది. పార్లమెంట్ సమావేశాలను అధికారికంగా ముగించే ప్రక్రియను 'ప్రొరోగేషన్ అంటారు. సభలు నిరవధికంగా వాయిదా పడిన తర్వాత కూడా ఈ ప్రక్రియ పూర్తికాకపోవడంపై ప్రతిపక్షాలు అభ్యంతరం వ్యక్తం చేస్తున్నాయి. ఇదిలా ఉండగా, లోక్‌సభ, అసెంబ్లీ నియోజకవర్గాల పునర్విభజన ప్రతిపాదన నేపథ్యంలో ప్రత్యేక పార్లమెంట్ సమావేశాలు నిర్వహించే అవకాశం ఉందనే ఊహాగానాలు కూడా వినిపిస్తున్నాయి. మహిళా రిజర్వేషన్ల అమలుకు సంబంధించిన నియోజకవర్గాల పునర్విభజన బిల్లును ప్రభుత్వం ప్రవేశపెడుతుందా? అన్నది ఇప్పుడు ఆసక్తికరంగా మారింది.

మహిళల హక్కులు, స్వేచ్ఛకు రాజ్యాంగమే రక్షణ: కవిత



హైదరాబాద్, నవంబరు 26 :మహిళల హక్కులు, స్వేచ్ఛకు రాజ్యాంగమే రక్షణ అని తెలంగాణ రక్షణ సేన అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత వ్యాఖ్యానించారు. మహిళల సాధికారత కోసమే తాను పార్టీ పెట్టానని పేర్కొన్నారు. పంచాయతీ టు పార్లమెంట్ వరకు మహిళలు జెండా ఎగరవేసే వరకు ఆర్థికంగా, అండగా ఉంటానని భరోసా కల్పించారు. తెలంగాణ రక్షణ సేన మహిళ విభాగానికి తెలంగాణ రుద్రమ సేనగా నామకరణం చేస్తున్నానని ప్రకటించారు. తెలంగాణ సాయిధ రైతాంగ పోరాటంలో ఎంతోమంది మహిళలు పాల్గొన్నారని తెలిపారు. బాగ్ లింగంపల్లిలోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో 'మహిళలు- రాజ్యాంగ సదస్సు'జరిగింది. ఈ సదస్సులో కవిత పాల్గొని, ప్రసంగించారు. ఇవ్వాళ మనం రాజ్యాంగ అవతరణ దినోత్సవం జరుపుకుంటున్నామని తెలిపారు. నిజానికి మన మహిళలకు దీపావళి, దసరా, క్రిస్మస్, ఈద్ కంటే కూడా ఇవ్వాళే పెద్ద పండుగ రోజని చెప్పుకొచ్చారు. మన రాజ్యాంగం ఆడబిడ్డలకే ఎక్కువ హక్కులు ఇచ్చిందని ప్రస్తావించారు. వేలాది మంది ఎంపీలు,ఎమ్మెల్యేలు, జడ్పీ ఛైర్మన్లు అయ్యారంటే రాజ్యాంగం ప్రసాదించిన హక్కేనని ఉద్ఘాటించారు. ఏళ్లుగా ఆడవాళ్లను ఒక వస్తువుగానే చూస్తూ ఎంతో అవమానిస్తున్నారని కవిత చెప్పారు. మన రాజ్యాంగమే మనల్ని మనుషులుగా గుర్తించిందని తెలిపారు. 1947లో రాజ్యాంగాన్ని ప్రారంభించి నాలుగేళ్లలో మనకు రాజ్యాంగ అమల్లోకి తెచ్చారని వెల్లడించారు. ఆ రాజ్యాంగమే మనల్ని మనుషులుగా గుర్తించిందని అన్నారు. అది మాత్రమే కాదు మహిళలకు ఓటు హక్కు ఇచ్చింది కూడా మన రాజ్యాంగమేనని చెప్పుకొచ్చారు. అందుకే ప్రతి ఇంట్లో వాళ్ల మత గ్రంథంతో పాటు రాజ్యాంగం ఉండాల్సిందేనని తెలిపారు. ప్రతి మహిళ కచ్చితంగా రాజ్యాంగాన్ని చదవాల్సిందేనని స్పష్టం చేశారు. అప్పుడు మాత్రమే వారికి తమ హక్కులు తెలుస్తాయని చెప్పారు. ఆడబిడ్డలంటే ప్రభుత్వానికి ఎందుకంతా వివక్ష? వాళ్లకు కనీస భద్రత కూడా ఇవ్వరా? అని ప్రశ్నించారు.తాను ఏదో టైమ్ పాస్ కోసం పార్టీ పెట్టలేదని చెప్పారు. తెలంగాణ మహిళలకు అన్ని రంగాల్లో అవకాశాలు రావాలనే పార్టీ పెట్టానని వెల్లడించారు. మగవాళ్లు మనకోసం ఆలోచించటం లేదని.. మనకు పెన్షన్, బంగారం, సైకిళ్లు ఇస్తామని అంటారని.. కానీ ఎందుకు అమలు చేయరని ప్రశ్నించారు.

ఘోర అగ్నిప్రమాదం.. 31 మంది సజీవదహనం!



కైరో: ఈజిప్టు రాజధాని కైరో సమీపంలో బుధవారం రాత్రి ఘోర ప్రమాదం చోటుచేసుకుంది. చమురు ట్యాంకర్ అదుపుతప్పి బోల్తాపడటంతో మంటలు చెలరేగి భారీ పేలుడు సంభవించింది. ఈ ప్రమాదంలో 31 మంది ప్రాణాలు కోల్పోగా, మరో 21 మందికి పైగా గాయపడ్డారు. ప్రమాద సమయంలో సమీపంలో ఉన్న 20కి పైగా కార్లు, ద్విచక్రవాహనాలు మంటల్లో చిక్కుకుని దగ్ధమయ్యాయి. కైరో శివారు ప్రాంతమైన ఇంబాబాలోని వారాక్ జిల్లాలో ఈ ఘటన జరిగింది. డ్రైవర్ నియంత్రణ కోల్పోవడంతో చమురు లోడుతో వెళ్తున్న ట్యాంకర్ బోల్తాపడినట్లు ప్రాథమిక సమాచారం. అనంతరం చెలరేగిన మంటలు వేగంగా ఇతర వాహనాలకు వ్యాపించాయి. హైవేపై వెళ్తున్న వాహనాలు సైతం అగ్నికి ఆహుతయ్యాయి. ఈ ప్రమాద దృశ్యాలు ఓ కారు డ్యాష్‌క్యామ్‌లో రికార్డయ్యాయి. సమాచారం అందుకున్న అగ్నిమాపక సిబ్బంది ఘటనా స్థలానికి చేరుకుని మంటలను అదుపులోకి తెచ్చారు. కార్లలో చిక్కుకున్న వారిని స్థానికులు బయటకు తీసి ఆసుపత్రులకు తరలించారు. సహాయక చర్యల కోసం మొత్తం 39 అంబులెన్సులను రంగంలోకి దించారు. గాయపడిన వారిని జాయెద్ స్పెషలైజ్డ్, ఇంబాబా జనరల్, వారాక్ సెంట్రల్ ఆసుపత్రుల్లో చేర్చి చికిత్స అందిస్తున్నారు. ప్రమాదంపై ఈజిప్టు అధ్యక్షుడు అబ్దెల్ ఫతా ఎల్‌సీసీ తీవ్ర సంతాపం వ్యక్తం చేశారు. ఈజిప్టులో రోడ్డు ప్రమాదాలు ఏటా వందలాది మందిని బలిగొంటున్నాయి. అతివేగం, రహదారుల నిర్వహణ లోపాలు, ట్రాఫిక్ నిబంధనల ఉల్లంఘన ప్రధాన కారణాలుగా ఉన్నాయి. ఈ ఏడాది జనవరిలో బెనీ సుయెఫ్ గవర్నరేట్ సమీపంలో పలు వాహనాలు ఢీకొన్న ఘటనలో 21 మంది మరణించగా, 16 మంది గాయపడ్డారు.

2028 వరకు ఆగని యుద్ధం.. జ్యోతిష్యుల హెచ్చరిక!



జరూసలేం: ఇరాన్- ఇజ్రాయెల్ ఉద్రిక్తతలు మళ్లీ భగ్గుమనే అవకాశాలున్నాయని ఇజ్రాయెల్‌కు చెందిన పలువురు జ్యోతిష్యులు, భవిష్యవాణి చెప్పేవారు అంచనా వేస్తున్నారు. నవంబర్ నెలాఖరుకే పరిస్థితులు మరోసారి ఉద్రిక్తంగా మారవచ్చని జ్యోతిష్యుడు టోమర్ మకోరి హెచ్చరించారు. ఈ సంక్షోభం 2027 ఆగస్టు వరకు లేదా 2028 ఏప్రిల్ వరకు కొనసాగవచ్చని పేర్కొన్నారు. సోషల్ మీడియా పర్యవేక్షణ సంస్థ డాబర్ నిర్వహించిన విశ్లేషణలో ఇజ్రాయెల్ జ్యోతిష్యులు, న్యూమరాలజిస్టులు, భవిష్యవాణి చెప్పేవారి మధ్య భిన్నాభిప్రాయాలు వెల్లడయ్యాయి. ఇరాన్‌తో వ్యవహారం ఇంకా ముగియలేదని మకోరి వ్యాఖ్యానించారు. మరోవైపు, ఇజ్రాయెల్‌కు చెందిన రికి కిట్రో స్వల్పకాలిక సైనిక ఘర్షణ జరిగే అవకాశముందని, అయితే దాని పరిణామాలు తీవ్రంగా ఉంటాయని అంచనా వేశారు. ఇరాన్, గాజా, లెబనాన్ ప్రాంతాలను కలుపుతూ బహుముఖ ఘర్షణ తలెత్తవచ్చని ఈడెన్ హోదయా కోహెన్ పేర్కొన్నారు. అయితే అందరూ యుద్ధం తప్పదని చెప్పడం లేదు. ఉద్రిక్తతలు చివరకు చర్చలకు దారితీస్తాయని న్యూమరాలజిస్ట్ నహుమ్ తమీర్ అభిప్రాయపడ్డారు. విమాన ప్రయాణాలు, వివాహాలు సహా ముందుగా నిర్ణయించుకున్న కార్యక్రమాలను రద్దు చేసుకోవాల్సిన అవసరం లేదని సూచించారు. సమీప భవిష్యత్తులో యుద్ధం జరిగే అవకాశాన్ని సైకిక్ హాయ్ అమిత్ కూడా తోసిపుచ్చుతూ ప్రజలు ప్రశాంతంగా ఉండాలని కోరారు. త్వరలో జరగనున్న యూదుల పండుగ హనుక్కా కూడా ఇజ్రాయెల్‌లో చర్చనీయాంశంగా మారింది. పండుగ వేళ యుద్ధం మొదలవుతుందే మోనని కొందరు ఆందోళన చెందుతుండగా, మరికొందరు అద్భుతం జరిగి శాంతి నెలకొంటుందని ఆశిస్తున్నారు. యుద్ధం ఉండదని భరోసా ఇచ్చినవారి అంచనాలకు సోషల్ మీడియాలో ఎక్కువ స్పందన లభించినట్లు డాబర్ విశ్లేషణ వెల్లడించింది. అయితే జ్యోతిష్యుల అంచనాలకు ఎలాంటి శాస్త్రీయ ఆధారాలు లేవని, వాటిని ధ్రువీకరించిన సైనిక నిఘా సమాచారంగా పరిగణించరాదని స్పష్టమవుతోంది.

వ్యాపారులకు కేంద్రం ఊరట..

ఇక క్షణాల్లో జీఎస్టీ రిజిస్ట్రేషన్ రద్దు..



న్యూఢిల్లీ,నవంబర్,26 :వ్యాపారులకు, పన్ను చెల్లింపుదారులకు కేంద్ర ప్రభుత్వం ఒక గొప్ప శుభవార్త అందించింది. ఇకపై జీఎస్టీ రిజిస్ట్రేషన్‌ను రద్దు చేసుకోవడానికి ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ తిరగాల్సిన అవసరం లేదు. 2026, డిసెంబర్ 1వ తేదీ నుంచి ఈ ప్రక్రియను పూర్తిగా ఆన్‌లైన్‌లోనే చేసుకునేలా కేంద్ర ఆర్థిక శాఖ కొత్త నిబంధనలను తీసుకువచ్చింది. ఇందుకోసం 2017 నాటి జీఎస్టీ నియమాలలో కీలక మార్పులు చేస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. కొత్త నిబంధనల ప్రకారం ఎవరైనా తమ జీఎస్టీ రిజిస్ట్రేషన్‌ను రద్దు చేసుకోవాలనుకుంటే, ముందుగా తమ చివరి పన్ను కాలానికి సంబంధించిన రిటర్నులను దాఖలు చేయాలి. అలాగే ప్రభుత్వానికి చెల్లించాల్సిన పన్నులు, ఇతర బకాయిలన్నీ పూర్తిగా చెల్లించాలి. ఆ తర్వాత ఆన్‌లైన్ పోర్టల్ ద్వారా రద్దు కోసం దరఖాస్తు చేసుకుంటే, అధికారుల ప్రమేయం లేకుండానే నేరుగా పోర్టల్ ద్వారానే రిజిస్ట్రేషన్ రద్దు అవుతుంది. దరఖాస్తులో పేర్కొన్న తేదీ నుంచే ఈ రద్దు అమల్లోకి వస్తుంది. దీనికి సంబంధించిన సమాచారాన్ని పన్ను చెల్లింపుదారులకు 'ఫామ్ జీఎస్టీ ఆర్ఈజీ-38' ద్వారా ఆన్‌లైన్‌లోనే పంపిస్తారు. ఒకవేళ దరఖాస్తుదారుడు తమ రిటర్నులను సరిగ్గా దాఖలు చేయకపోయినా, లేదా ప్రభుత్వానికి కట్టాల్సిన పన్నులు, వడ్డీలు, జరిమానాలు ఏవైనా బాకీ ఉన్నా ఆ దరఖాస్తు ఆటోమేటిక్‌గా రద్దు కాదు. అలాంటి దరఖాస్తులు సంబంధిత అధికారి పరిశీలనకు వెళ్తాయి. అన్ని బకాయిలు క్లియర్ చేస్తేనే సులభంగా ఆన్‌లైన్‌లో పని పూర్తవుతుంది. కొత్తగా జీఎస్టీ రిజిస్ట్రేషన్ చేసుకునే వారి కోసం కూడా ప్రభుత్వం పోర్టల్‌లో మరిన్ని మార్పులు చేసింది.

దరఖాస్తు ఫామ్ నింపేటప్పుడు ఎలాంటి తప్పులు జరగకుండా ఎప్పటికప్పుడు సూచనలు కనిపించేలా వెసులుబాటు కల్పించింది. పత్రాలను సులభంగా అప్‌లోడ్ చేసేందుకు డ్రాప్-డౌన్ బాక్సులను కూడా చేర్చింది. రిజిస్ట్రేషన్ చేసుకునే పూర్తి విధానాన్ని తెలుసుకోవడానికి జీఎస్టీ వెబ్‌సైట్‌లోని 'హెల్ప్' విభాగంలో ఉన్న 'జీఎస్టీ నాలెడ్జ్ పోర్టల్' ద్వారా స్టెప్-బై-స్టెప్ గైడ్‌ను కూడా అందుబాటులో ఉంచింది.

25 లక్షల మందికి ప్రభుత్వ ఉద్యోగాలు..

సమాజ్‌వాది పార్టీ మేనిఫెస్టో విడుదల



లక్నో,నవంబర్,26 :వచ్చే ఏడాది ఉత్తర్‌ప్రదేశ్‌లో అసెంబ్లీ ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో సమాజ్‌వాది పార్టీ (ఎస్పీ) తమ మేనిఫెస్టోను విడుదల చేసింది. ఉద్యోగకల్పన, సామాజిక సంక్షేమం, ఆర్థిక భద్రత వంటి అంశాలకు ప్రాధాన్యమిస్తూ ఆ పార్టీ మేనిఫెస్టోను రూపొందించింది. ఇందులో.. నిరుద్యోగులందరికీ ప్రతినెలా రూ.5000 భృతి, ఆరేళ్లల్లో 25 లక్షలమంది యువతీయువకులకు ప్రభుత్వ ఉద్యోగాలు, వయసు పైబడిన మహిళలకు రూ.40,000 వార్షిక పెన్షన్లు లాంటి ముఖ్యమైన హామీలు ఉన్నాయి. ఇవాళ రాజ్యాంగ దినోత్సవం కాబట్టి.. ఈ మేనిఫెస్టోను ఎస్పీ ఈరోజే విడుదల చేసింది. ఈ ఎన్నికల హామీల పత్రానికి 'జన్-మన్ కా మేనిఫెస్టో' అని సమాజ్‌వాది పార్టీ నామకరణం చేసింది. ఈ సందర్భంగా ఆ పార్టీ అధ్యక్షుడు అఖిలేశ్ యాదవ్ ప్రజలకు పలు వాగ్దానాలు చేశారు. తమ ప్రభుత్వం అధికారంలోకి వస్తే 25 లక్షలమందికి ప్రభుత్వ ఉద్యోగాలతో పాటు 2 నుంచి 3 కోట్ల మందికి ఉపాధి కల్పిస్తామని ఆయన హామీ ఇచ్చారు. అలాగే రాష్ట్రంలో కులగణన నిర్వహిస్తామని చెప్పారు. యూపీ వ్యాప్తంగా సమాజ్‌వాది క్యాంటీన్లను తెరుస్తామని, వాటి ద్వారా రూ.5కే భోజనం అందిస్తామని వివరించారు. వయసు పైబడిన మహిళలకు రూ.40,000 వార్షిక పెన్షన్లు ఇస్తామని భరోసా కల్పించారు. కాగా మేనిఫెస్టో విడుదల కోసం రాజ్యాంగ దినోత్సవాన్ని తన పార్టీ ఎందుకు ఎంచుకుందో అఖిలేష్ యాదవ్ వివరించారు. 'గతంలో మంచి రోజులు (అచ్చే దిన్) వస్తాయని బీజేపీ మోసం చేసింది. కానీ అవి రాలేదు. అందుకే వారిని గద్దె దించేందుకు మనం రాజ్యాంగ దినోత్సవం రోజు సమావేశమయ్యాం. ఇవాళే మన మేనిఫెస్టోను విడుదల చేశాం'అని ఆయన తెలిపారు.

ఆదిలాబాద్‌లో దారుణం..

పెళ్లి పీటలెక్కాల్సిన యువతిని హత్య చేసిన తండ్రి

ఆదిలాబాద్, నవంబర్ 26: ఇంట్లో పెళ్లి సందడి నెలకొంది. మరికొన్ని రోజుల్లో నిశ్చితార్థం జరగాల్సి ఉంది. కుటుంబ సభ్యులంతా పెళ్లి ఏర్పాట్లలో నిమగ్నమయ్యారు. ఇంతలోనే ఆ ఇంట్లో ఊహించని విషాదం చోటుచేసుకుంది. పెళ్లి పీటలు ఎక్కాల్సిన ఆ యువతి ప్రేమ వ్యవహారం కారణంగా శవమై కనిపించింది. పరువు పోతుందనే కోపంతో ఆమెను కన్న తండ్రే కడతేర్చాడు. ఈ ఘటన ఆదిలాబాద్ జిల్లాలో తీవ్ర కలకలం రేపుతోంది. ఆదిలాబాద్ జిల్లా నార్నూర్ మండలం ఉమ్రిలో అడే కైలాష్, సుమిత్ర దంపతులు నివాసం ఉంటున్నారు. వారికి కల్యాణి (18) అనే కుమార్తె ఉంది. ఇటీవల ఆమెకు ఓ పెళ్లి సంబంధం కుదరగా.. నవంబర్ 25న నిశ్చితార్థం జరగాల్సి ఉంది. ఇందుకోసం కుటుంబ సభ్యులు అన్ని ఏర్పాట్లు చేశారు. అయితే, నవంబర్ 23న కల్యాణి ప్రవర్తనలో మార్పును గమనించిన తండ్రి ఆమెను గట్టిగా నిలదీశాడు. ఈ క్రమంలో మేనత్త కుమారుడిని ప్రేమిస్తున్నానని, అతడినే పెళ్లి చేసుకోవాలని భావిస్తున్నట్లు తెలిపింది. దీంతో కైలాష్ తీవ్ర ఆగ్రహానికి గురయ్యాడు. నవంబర్ 24 తెల్లవారుజామున ఇంట్లో కుటుంబ సభ్యులంతా నిద్రిస్తుండగా కుమార్తె వద్దకు వెళ్లాడు. ఆమె గొంతు నులిమి హత్య చేశాడు కైలాష్. అనంతరం ఆత్మహత్యగా చిత్రీకరించేందుకు ప్రయత్నించాడు. యువతి చున్నీతోనే ఫ్యాన్‌కు ఉరితీశాడు. ఉదయం నిద్రలేచిన తల్లి.. కుమార్తె మృతదేహాన్ని చూసి బోరున విలపించింది. తొలుత కల్యాణి ఆత్మహత్య చేసుకుందని స్థానికులు, కుటుంబ సభ్యులు భావించారు. అయితే, హడావుడిగా అంత్యక్రియలు నిర్వహించడంపై అనుమానాలు తలెత్తాయి.ఈ ఘటనపై పోలీసులకు సమాచారం అందింది. గ్రామానికి చేరుకున్న పోలీసులు.. కైలాష్‌ను విచారించగా అసలు విషయం బయటపడింది.

119 ఏళ్ల చరిత్రకు ముగింపు..

నాంపల్లి రైల్వే స్టేషన్ కూల్చివేత..!



హైదరాబాద్,నవంబర్,26 :హైదరాబాద్ నగర చరిత్రలో మరో కీలక మార్పు చోటుచేసుకుంది. నిజాం కాలం నాటి చారిత్రక కట్టడాల్లో ఒకటైన నాంపల్లి రైల్వే స్టేషన్‌ను దక్షిణ మధ్య రైల్వే (రాజ=) పాక్షికంగా కూల్చివేసింది. రైల్వే స్టేషన్ల ఆధునీకరణలో భాగంగా ఈ చర్య చేపట్టింది. ఇప్పటికే సికింద్రాబాద్ రైల్వే స్టేషన్‌ను కూల్చివేసి పునరాభివృద్ధి పనులు చేపట్టిన రైల్వే శాఖ.. ఇప్పుడు నాంపల్లి స్టేషన్‌పైనా దృష్టి పెట్టింది.నాంపల్లి రైల్వే స్టేషన్‌ను హైదరాబాద్-దక్కన్ స్టేషన్ అని కూడా పిలుస్తారు. నగరంలోని అత్యంత కీలకమైన రైల్వే స్టేషన్లలో ఇది ఒకటి. ప్రయాణికులకు మెరుగైన సౌకర్యాలు కల్పించడంతో పాటు స్టేషన్‌ను ఆధునిక హంగులతో అభివృద్ధి చేయాలనే లక్ష్యంతో దక్షిణ మధ్య రైల్వే ఈ నిర్ణయం తీసుకుంది. అయితే ఈ కూల్చివేతపై గతంలోనే పలువురు పౌరులు, వారసత్వ కట్టడాల పరిరక్షణ కార్యకర్తలు ఆందోళన వ్యక్తం చేశారు. ఈ విషయంపై రైల్వే అధికారులను సంప్రదించగా.. నాంపల్లి స్టేషన్ వారసత్వ కట్టడాల పరిరక్షణ జాబితాలో లేదని స్పష్టం చేసినట్లు సమాచారం. అందుకే పునరాభివృద్ధి పనుల్లో భాగంగా కూల్చివేత చేపట్టినట్లు అధికారులు తెలిపారు. అయితే హైదరాబాద్‌లోని కాచిగూడ రైల్వే స్టేషన్ మాత్రం రక్షిత స్మారక కట్టడాల జాబితాలో ఉండటంతో దాని పునరాభివృద్ధి చేపట్టడం లేదని పేర్కొన్నారు. నాంపల్లి రైల్వే స్టేషన్‌కు ఎంతో చారిత్రక ప్రాధాన్యత ఉంది. 1907లో హైదరాబాద్ ఆరో నిజాం మహబూబ్ అలీ పాషా పాలనలో దీనిని నిర్మించారు. అప్పట్లో హైదరాబాద్ నగరాన్ని ముంబైతో అనుసంధానించే ముఖ్యమైన రైల్వే కేంద్రంగా ఇది పనిచేసింది. ప్రయాణికుల కోసం నాంపల్లి సరాయ్ పేరుతో విశ్రాంతి భవనాన్ని కూడా ఏర్పాటు చేశారు. నిజాం పాలనలో నిర్మించిన ఈ స్టేషన్ నగర చరిత్రలో ప్రత్యేక స్థానాన్ని సంపాదించుకుంది.

సంవిధాన్ రక్షక్ మార్చ్ ర్యాలీలో ఆర్మూర్ కాంగ్రెస్ నాయకులు





ఆర్మూర్ విలేఖరి నవంబర్ 26 (డీకే చాటింపు): రాజ్యాంగ దినోత్సవం పురస్కరించుకొని హైదరాబాదులో లిబర్టీ సర్కిల్ లోని డా. బి.ఆర్. అంబేద్కర్ విగ్రహం నుండి నెక్లెస్ రోడ్ లోని ఇందిరా గాంధీ విగ్రహం వరకు పౌరసరఫరాల మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి ఆధ్వర్యంలో ఆర్మూర్ కు చెందిన వినయ్ కుమార్ రెడ్డి తదితర నాయకులు విద్యార్థులుపాల్గొన్నారు. రాజ్యాంగం అంటే కేవలం ఒక పుస్తకం కాదు,కోట్లాది భారతీ యుల ఆత్మగౌరవం, హక్కు, భవిష్యత్తు. సమానత్వం, స్వేచ్ఛ, సౌభ్రాతృత్వం, న్యాయం అనే పునాదు లపై డా. బాబాసాహెబ్ అంబేద్కర్ రచించిన రాజ్యాంగాన్ని కాపాడుకోవడం ప్రతి భారతీయుడి బాధ్యత అని పిలుపునిచ్చారు. ఈ రోజు రాజ్యాంగ విలువలకు ముప్పు వాటిల్లుతున్న సమ యంలో, రాజ్యాంగాన్ని రక్షించుకోవాలనే సంక ల్పంతో వేలాది మంది కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, యువత, మహిళలు, అభిమానులు ఈ మార్చ్ లో పాల్గొని తమ గళాన్ని వినిపించారు.రాజ్యాంగం ఉంటేనే ప్రజాస్వా మ్యంఉంటుంది.ప్రజాస్వామ్యం ఉంటేనే పేదవాడికి న్యాయం జరుగుతుంది అన్నారు ఈ మార్చ్ ను విజయవంతం చేసిన ప్రతి ఒక్కరికీ, పాల్గొన్న ప్రతి కార్యకర్తకు హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు.రాజ్యాంగాన్ని రక్షిద్దాం – ప్రజాస్వా మ్యాన్నికాపాడుకుందాం అంటూ పెద్ద ఎత్తున నినాదాలు చేశారు.

మైక్రోసాఫ్ట్, బ్యాంకులు, విమానాల సేవలు ఒకేసారి ఆగిపోవడంపై అనుమానాలు క్లారిటీ ఇచ్చిన అమెరికా



కృత్రిమ మేధ (ఏఐ) పాత్రపై ఊహాగానాలు చేయవద్దని విజ్ఞప్తి అమెరికాలో ఇటీవలి కాలంలో మైక్రోసాఫ్ట్ సేవలు, విమాన రాకపోకలు, బ్యాంకింగ్ రంగాన్ని కుదిపేసిన సాంకేతిక అంతరాయాల మధ్య ఎలాంటి సంబంధం లేదని అమెరికా విదేశాంగ మంత్రి మార్కో రూబియో స్పష్టం చేశారు. మనీలా పర్యటనలో ఉన్న ఆయన బుధవారం మీడియాతో మాట్లాడుతూ ఈ కీలక అంశాలను వెల్లడించారు. ఈ వరుస వైఫల్యాల వెనుక సైబర్ దాడులు గానీ, శత్రు మూకల కుట్రలు గానీ ఉన్నట్లు ఎలాంటి ఆధారాలు లభించలేదని వివరించారు.
మైక్రోసాఫ్ట్ క్లౌడ్ సేవల అంతరాయానికి, ఫెడరల్ ఏవియేషన్ అడ్మినిస్ట్రేషన్ (ఎఫ్ఏఏ) ఎదుర్కొన్న సమస్యకు ఏమాత్రం సంబంధం లేదని రూబియో పేర్కొన్నారు. అలాగే కొన్నిరోజుల క్రితం బ్యాంకింగ్ వ్యవస్థ స్తంభించడం కూడా వీటికి లింకు లేదని తేల్చిచెప్పారు. వరుస ఘటనలతో ప్రజల్లో తీవ్ర ఆందోళన నెలకొన్న మాట వాస్తవమేనని, అయితే వ్యవస్థలపై జరుగుతున్న దుష్ప్రచారాలను నమ్మవద్దని సూచించారు. కంప్యూటర్ వ్యవస్థల్లో లోపాలను సరిదిద్దే క్రమంలో తాత్కాలికంగా సమస్యలు తలెత్తవచ్చని, కృత్రిమ మేధ (ఏఐ) పాత్రపై ఊహాగానాలు చేయవద్దని కంపెనీలనే నేరుగా వివరాలు అడగాలని హితవు పలికారు.గత శుక్రవారం దేశవ్యాప్తంగా విమానాల రాకపోకలు నిలిచిపోవడంపై దర్యాప్తు జరిపిన ఎఫ్ఏఏ సైతం సైబర్ దాడి ఆనవాళ్లు లేవని నిర్ధారించింది. టెలికాం నెట్వర్క్లోకి డేటా విపరీతంగా పోటెత్తడంతో విమాన రాడార్, కమ్యూనికేషన్ వ్యవస్థల్లో సమస్యలు తలెత్తినట్లు తేల్చింది. అర్కాన్సాస్లోని నెట్వర్క్ కేంద్రంలో ఎల్3 హ్యారిస్ సంస్థ కొత్త రూటర్ను ఏర్పాటు చేసే సమయంలో సాంకేతిక లోపం తలెత్తినట్లు గుర్తించారు. దాదాపు ఐదు గంటల పాటు రాకపోకలు స్తంభించినప్పటికీ గాల్లో ఉన్న 3,500 విమానాలు సురక్షితంగా ల్యాండ్ అయ్యాయి. సెనేట్ ఇంటెలిజెన్స్ కమిటీ ఉపాధ్యక్షుడు మార్క్ వార్నర్ కూడా ఈ వైఫల్యాల వెనుక ఎలాంటి విదేశీ శక్తుల జోక్యం లేదని ధ్రువీకరించారు.

హైదరాబాద్ లో దాహం కేకలు....

హైదరాబాద్. : హైడ్రా ఇప్పుడు తన ఫుల్ ఫోకస్ ను హైదరాబాద్ లోని నీటి ట్యాంకర్ల మాఫియాపై పెట్టింది. భూగర్భ జలాలను దోపిడీ చేస్తూ.. అక్రమ వాటర్ ట్యాంకర్ మాఫియా వసూలు చేస్తున్న అడ్డగోలు దందాపై దృష్టిసారించింది. హైదరాబాద్ పరిధిలో అనుమతులు లేకుండా వేస్తున్న లోతైన బోర్లు.. వాటి ద్వారా సాగుతున్న అపరిమిత నీటి వ్యాపారంపై నిఘా పెట్టేందుకు హైడ్రా కమిషనర్ రంగనాథ్ రంగం సిద్ధం చేస్తున్నారు. ప్రస్తుతం హైదరాబాద్ లో పరిస్థితి ఎలా ఉందంటే.. వివిధ కంపెనీలు, విద్యాసంస్థలు నీటి కొరతతో సెలవులు ఇస్తూ విద్యార్థులు, ఉద్యోగులను ఇంటికి పంపించేస్తున్నాయి. ముఖ్యంగా మాదాపూర్, గచ్చిబౌలి, కొండాపూర్, నానక్ రామ్ గూడ వంటి ఐటీ కారిడార్లలో భూగర్భ జలాలు ప్రమాదకర స్థాయికి పడిపోవడంతో స్థానిక బోర్లు పూర్తిగా ఎండిపోయాయి. దీంతో అక్కడ ఉన్న వేలాది అపార్ట్ మెంట్లు, పీజీలు, హాస్టళ్లు, వాణిజ్య సముదాయాలు పూర్తిగా ప్రైవేట్ వాటర్ ట్యాంకర్లపైనే ఆధారపడే పరిస్థితి దాపురించింది. కోటి జనాభా దాటిన హైదరాబాద్ మహానగరంలో తాగునీటి సరఫరా సవాలుగా మారింది. వాతావరణ మార్పులు, వర్షాభావ పరిస్థితుల కారణంగా భూగర్భ జలాలు అగాధానికి పడిపోవడంతో నగరవాసులు ఇప్పటికే నీటి చుక్క కోసం తీవ్ర అల్లాడిపోతున్నారు. ప్రభుత్వ జలమండలి పైపులైన్ల ద్వారా నగరంలోని అన్ని ప్రాంతాలకు నిరంతరాయంగా నీటిని అందించడంలో తీవ్ర నిస్సహాయత ఎదుర్కొంటోంది. ఇలాంటి తరుణంలో వేలాది బహుళ అంతస్తుల అపార్ట్మెంట్లు, ఐటీ కారిడార్లోని విల్లాలు, కమర్షియల్ కాంప్లెక్స్లు, చివరకు శివారు కాలనీల దాహార్తిని తీరుస్తున్నది ప్రైవేటు బోర్ల ఆధారంగా నడిచే నీటి ట్యాంకర్లే. అయితే, ముందస్తు ప్రత్యామ్నాయాలు ఆలోచించకుండా హైడ్రా ఏకపక్షంగా రంగంలోకి దిగి అక్రమ బోర్ల పేరిట విరుచుకుపడటంతో మహానగరం ఒక్కసారిగా నీటి గందరగోళంలోకి జారుకుంది.సున్నం చెరువు, తమ్మిడికుంట, తెల్లాపూర్ వంటి ప్రాంతాలలో సరస్సుల సమీపంలో , ప్రభుత్వ స్థలాలలో వ్యాపార రీత్యా నడుస్తున్న వాటర్ పాయింట్లు, అక్రమ బోర్లపై హైడ్రా దాడులు చేసి, కనెక్షన్లు కట్ చేయడం, మోటార్లు, సంపులను ధ్వంసం చేయడంతో ట్యాంకర్ల వ్యవస్థ దెబ్బతిన్నది. అక్రమంగా భూగర్భ జలాలను తోడేస్తున్నారని, వాటర్ ట్యాంకర్లు ర్యాష్ డ్రైవింగ్ చేస్తున్నాయన్న నెపంతో హైడ్రా తీసుకున్న ఈ ఉన్నపళంగా కఠిన చర్యలు సత్ఫలితాల కంటే నగరవాసులకు నరకాన్ని చూపించాయి. అక్రమ జల దందాను అరికట్టడం మంచిదే అయినప్పటికీ, ప్రజలకు ప్రత్యామ్నాయ సరఫరా మార్గాలను సుగమం చేయకుండా మూలాధారమైన కనెక్షన్లు తెంచివేయడం ప్రైవేటు ట్యాంకర్ల వ్యవస్థను స్తంభింపజేసింది. ఫలితంగా మాదాపూర్, గచ్చిబౌలి, కొండాపూర్, తెల్లాపూర్ వంటి ఐటీ కారిడార్ ప్రాంగణాలతో పాటు చుట్టుపక్కల విస్తరించిన మియాపూర్, కూకట్పల్లి, మణికొండ శివారు ప్రాంతాలలో తీవ్రమైన జల సంక్షోభం తలెత్తింది. ఆర్డర్ పెడితే మూడు రోజులైనా ట్యాంకర్ రాని పరిస్థితి ఏర్పడగా, లభ్యత తక్కువ కావడంతో ప్రైవేటు వ్యాపారులు ఒక్కో ట్యాంకర్కు రెట్టింపు ధరలు వసూలు చేస్తూ బ్లాక్ మార్కెట్కు తెరతీశారు. రోజువారీ అవసరాలకు నీరు దొరక్క అపార్ట్మెంట్లలోని ప్రజలు బిందెలు పట్టుకుని రోడ్లెక్కి నిరసన తెలిపే దైన్య స్థితికి చేరుకున్నారు. ట్యాంకర్ల యజమానులు సమ్మె బాట పట్టడంతో గందరగోళం మరింత పెరిగింది. పరిస్థితి చేయిదాటి ప్రజల ఆగ్రహం కట్టలు తెంచుకోవడంతో హైడ్రా కమిషనర్ రంగంలోకి దిగి ట్యాంకర్ల అసోసియేషన్తో అత్యవసర చర్చలు జరపాల్సి వచ్చింది. అక్రమ బోర్ల తొలగింపు పేరుతో ప్రజల తాగునీటి సరఫరాకు విఘాతం కలగకుండా, ఔటర్ రింగ్ రోడ్ వెలుపల ఉన్న ప్రాంతాల నుంచి నీటిని తెచ్చుకునేలా తాత్కాలిక సడలింపులు ఇవ్వడంతో ఎట్టకేలకు ట్యాంకర్లు మళ్లీ రోడ్లక్కాయి. అయితే, రెండు రోజుల పాటు సాగిన ఈ హైడ్రా హడావుడి సృష్టించిన గందరగోళం మాత్రం నగరవాసులను తీవ్ర ఇబ్బందులకు గురిచేసిందనడంలో సందేహం లేదు. సంక్షోభ సమయాల్లో చట్టాలను, నిబంధనలను బుల్డోజర్ల ధోరణితో కఠినంగా అమలు చేయడం కంటే పౌరుల ప్రాథమిక అవసరాలైన నీటి సరఫరాకు మొదటి ప్రాధాన్యత ఇవ్వడం ఏ ప్రభుత్వానికైనా ముఖ్యం. ఏజెన్సీలు అక్రమాలను అరికట్టే సమయంలో క్షేత్రస్థాయి వాస్తవాలను, సాధారణ పౌరుల అవసరాలను పరిగణనలోకి తీసుకోకపోతే.. ప్రజలు ఆ నిబంధనలను పక్కనబెట్టి తమ దాహార్తిని తీర్చడంలో విఫలమైన ప్రభుత్వాన్నే నిందిస్తారు. పర్యావరణ పరిరక్షణ, భూగర్భ జలాల కాపాడుకోవడంతో పాటు ప్రత్యామ్నాయ జల వనరులను పెంచే పక్కా ప్రణాళికతో ముందడుగు వేస్తేనే హైదరాబాద్ లాంటి విశ్వనగరం దాహంతో అల్లాడిపోకుండా నిలబడుతుంది.ఈ తీవ్రమైన అత్యవసర అవసరాన్నే ఆసరాగా చేసుకున్న ప్రైవేట్ వ్యాపారులు, నగర శివారు ప్రాంతాలలో ఎటువంటి అనుమతులు లేకుండా వందల అడుగుల లోతుకు బోర్లు వేసి వ్యాపార ప్రయోజనాల కోసం భూగర్భ జాలలను తోడేస్తున్నారు. ఇటీవల అక్రమ బోర్లను హైడ్రా సీజ్ చేయడం.. వెంటనే వాటర్ ట్యాంకర్ల సమ్మెతో నిమిషాల వ్యవధిలోనే సరఫరా నిలిచిపోయి హైదరాబాద్ లో అల్లకల్లోలమైంది. హైదరాబాద్ నీటి వ్యవస్థ ఎంత దారుణంగా ఉందో ఈ పరిణామం కళ్లకు కట్టింది. అక్రమంగా నీటిని వెలికి తీస్తున్న బోర్లను ఒక్కసారిగా సీజ్ చేస్తే మున్సిపల్ నీటి సదుపాయం లేని శివారు ప్రాంతాలలో తీవ్ర నీటి కొరత ఏర్పడే ప్రమాదం ఉంది. అందుకే ప్రస్తుతం హైడ్రా ఆచితూచి పక్కా ప్లాన్ తో సాగుతోంది. అక్రమ మార్గాలను మూసివేస్తూనే సాధారణ పౌరులకు తాగునీటి కొరత రాకుండా ప్రత్యామ్నాయ సరఫరా మార్గాలను సుగమం చేయడం హైడ్రా ముందున్న అసలైన సవాల్.

వందల కొద్ది బస్తాల వరి ధాన్యం విక్రయానికి రాక

స్థలం సరిపోక సెలవులు ప్రకటిస్తున్న అధికారులు

-గురువారం సెలవుతో బంద్ అయిన బీట్... -నేడు యధావిధిగా బీట్... -

నారాయణపేట వ్యవసాయ మార్కెట్ యార్డులో తాజా పరిస్థితి...





నారాయణపేట,(డీకే చాటింపు): నారాయణపేట వ్యవసాయ మార్కెట్ యార్డులో వారం రోజుల వ్యవధిలో రెండు రోజుల పాటు మార్కెట్ యార్డుకు అధికారులు సెలవులు ప్రకటించారు. మార్కెట్ యార్డుకు ప్రతి నిత్యం వేలాది బస్తాల వరి ధాన్యం విక్రయానికి వస్తుండడంతో ధాన్యం కుప్పలు పోసేందుకు, బస్తాలు దింపేందుకు స్థల సమస్య ఉత్పన్నమవుతుంది.ఈ నేపథ్యంలో తప్పని పరిస్థితిలోనూ మార్కెట్ యార్డు అధికారులు బీట్ బంద్ చేసి సెలవులు ప్రకటించవలసి వస్తుంది. గురువారం మార్కెట్ యార్డులో ధాన్యం విక్రయాలు జరగలేదు.వేలాది కింటాళ్ల వరి ధాన్యం రాశులతో మార్కెట్ యార్డ్ కళకళలాడింది. నారాయణపేట వ్యవసాయ మార్కెట్ యార్డుకు అధిక సంఖ్యలో వరి ధాన్యం వచ్చిందని,అమ్మకాలు జరిగినటువంటి సరుకులు లోడింగ్ చేయవలసి ఉన్నందున మార్కెట్ యార్డు నందు సరుకులు దించుటకు స్థలం లేనందున గంజ్ అసోసియేషన్ వారి అభ్యర్థన మేరకు గురువారం మార్కెట్ యార్డుకు సెలవు ప్రకటించినట్లు అధికారులు తెలిపారు.రైతులు తమ సరుకులను అమ్ముటకు శుక్రవారం మార్కెట్ యార్డుకు తీసుకురావాలని వ్యవసాయ మార్కెట్ కమిటీ కార్యదర్శి భారతి తెలిపారు.మార్కెట్ యార్డుకు అధిక సంఖ్యలో సరుకులు వచ్చినందున లోడింగ్ చేయవలసి ఉన్నందున ఈనెల 20న (శుక్రవారం)మార్కెట్ యార్డ్ కు సెలవు ప్రకటించారు. అలాగే ఈనెల 24న కార్తీక పౌర్ణమి,గురునానక్ జయంతి నందర్భంగా ప్రభుత్వం సెలవు ప్రకటించింది. ఈనెల 25న(బుధవారం)మార్కెట్ యార్డుకు వచ్చిన సరుకుల వివరాలు ఇలా ఉన్నాయి. ఆర్ఎన్ఆర్ వరి ధాన్యం 15,837 బస్తాలు విక్రయానికి వచ్చింది.(9,502.20 క్వింటాళ్లు)ఇక క్వింటాలు ధర విషయానికొస్తే..రూ.3,766, రూ.2,360 లభించింది.ధర ఒక స్థాయిలో ఉన్న విక్రయాలు సక్రంగా జరగకపోవడంతో రైతులు ఆందోళన చెందుతున్నారు. వారం రోజుల వ్యవధిలోనే రెండు రోజులపాటు అధికారు లు బీట్ బంద్ చేసిన విషయాన్ని పరిశీలిస్తే ఈ మార్కెట్ యార్డుకు ఏ మేరకు వరి ధాన్యం విక్రయానికి వస్తుందో స్పష్టమవుతుంది.

తమిళనాడు, కర్ణాటక మధ్య కావేరి వార్

చెన్నై, , కర్ణాటకలోని కావేరీ నదిపై మేకదాటు దగ్గర భారీ జలాశయం నిర్మించాలని అక్కడి ప్రభుత్వం ప్రతిపాదించింది. బెంగళూరుతో పాటు పరిసర ప్రాంతాల తాగునీటి అవసరాలు తీర్చడం ఈ ప్రాజెక్టు ప్రధాన లక్ష్యం. నీటిని నిల్వ చేయడంతో పాటు విద్యుత్ ఉత్పత్తి చేయాలని కర్ణాటక భావిస్తోంది. ఈ ప్రాజెక్టు ద్వారా సుమారు 67 టీఎంసీల నీటిని నిల్వ చేయాలని ప్రతిపాదించింది. తాగునీటి అవసరాలకు 4.75 టీఎంసీలు వినియోగించాలని ప్రణాళికలో పేర్కొంది. సుమారు 400 మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తి కూడా లక్ష్యంగా పెట్టుకుంది. అయితే తమిళనాడు ఈ ప్రతిపాదనను తీవ్రంగా వ్యతిరేకిస్తోంది. జలాశయం నిర్మిస్తే తమకు వచ్చే కావేరీ నీటి ప్రవాహంపై ప్రభావం పడుతుందని ఆందోళన వ్యక్తం చేస్తోంది. ముఖ్యంగా డెల్టా ప్రాంత రైతుల సాగునీటి అవసరాలు దెబ్బతింటాయని వాదిస్తోంది. కర్ణాటకకు నీటి నిల్వ అవసరం. తమిళనాడుకు నీటి ప్రవాహంపై భరోసా కావాలి. ఈ రెండు వాదనల మధ్యే మేకదాటు వివాదం కొనసాగుతోంది.కావేరీ నదిపై ఎగువ ప్రాంతంలో కర్ణాటక జలాశయం నిర్మిస్తే నీటి నిల్వ, విడుదలపై ఆ రాష్ట్రానికి మరింత నియంత్రణ లభిస్తుందని తమిళనాడు భావిస్తోంది. దీనివల్ల తమకు కేటాయించిన నీటి వాటా అందడంలో ఇబ్బందులు తలెత్తవచ్చని వాదిస్తోంది. కావేరీ డెల్టాలో వరి సాగు ఎక్కువగా జరుగుతుంది. ఈ ప్రాంత రైతులు నదీ జలాలపైనే ఆధారపడుతున్నారు. విజయ్ ఢిల్లీ పర్యటనపై బీజేపీ తీవ్ర అభ్యంతరం

నిబంధనలు ఉల్లంఘించిన రియల్ ఎస్టేట్ సంస్థలపై టీజీ రెరా కొరడా

-అనుమతులు లేకుండా ప్రాజెక్ట్ ప్రచారం చేసిన సనాలి ఐటీ పార్క్స్‌కు రూ. 25 లక్షల జరిమానా

హైదరాబాద్:నిబంధనలను ఉల్లంఘిస్తూ కొనుగోలుదారులను మోసగిస్తున్న పలు రియల్ ఎస్టేట్ కంపెనీలపై తెలంగాణ రియల్ ఎస్టేట్ రెగ్యులేటరీ అథారిటీ (టీజీ రెరా) కఠిన చర్యలు చేపట్టింది. ముందస్తు రిజిస్ట్రేషన్ లేకుండా ప్రాజెక్టులను మార్కెటింగ్ చేయడం, ఇళ్ల నిర్మాణంలో తీవ్ర జాప్యం, చట్టబద్ధమైన అనుమతులు పొందకపోవడం, కొనుగోలుదారుల నుంచి వసూలు చేసిన మొత్తాలను తిరిగి చెల్లించకపోవడం వంటి ఉల్లంఘనలపై అథారిటీ కొరడా ఝళిపించింది. ఈ మేరకు న వెలువరించిన ఉత్తర్వుల ద్వారా పలు సంస్థలపై భారీ జరిమానాలు విధించడంతో పాటు, బాధితులకు వడ్డీతో సహా నగదు తిరిగి చెల్లించాలని ఆదేశించింది. రంగారెడ్డి జిల్లా గండిపేట మండలం మంచిరేవులలో చేపట్టిన 'సనాలి ది ఎడ్జ్' ప్రాజెక్టుకు రెరా రిజిస్ట్రేషన్ లేకుండానే ప్రచారం, విక్రయాలు చేపట్టినందుకు గాను సనాలి ఐటీ పార్క్స్ సంస్థకు అథారిటీ రూ. 25 లక్షల భారీ జరిమానా విధించింది. మేనేజింగ్ పార్టనర్ నూర్ హక్ ప్రాతినిధ్యం వహిస్తున్న ఈ సంస్థ రెరా చట్టం సెక్షన్ 3(1)ని ఉల్లంఘించినట్లు తేల్చింది. జరిమానా మొత్తాన్ని 30 రోజుల్లోగా చెల్లించాలని, ప్రాజెక్టుకు రిజిస్ట్రేషన్ వచ్చేంతవరకు ప్రకటనలు, బుకింగ్‌లు, విక్రయాలు తక్షణమే నిలిపివేయాలని స్పష్టం చేసింది. అయితే, భూముల రిజిస్ట్రేషన్ రద్దు తమ పరిధిలోకి రాదని స్పష్టం చేస్తూ, పరిహారం కోసం బాధితులు సంబంధిత న్యాయస్థానాలను ఆశ్రయించవచ్చని తెలిపింది. సంగారెడ్డి జిల్లా వెలిమలలోని 'ఆరా' ప్రాజెక్టులో ఇద్దరు కొనుగోలుదారుల నుంచి పెద్దమొత్తంలో డబ్బులు వసూలు చేసి, నిర్మాణాన్ని గడువులోగా పూర్తి చేయని భువన్‌తేజ ఇన్‌ఫ్రాప్రాజెక్ట్స్ ప్రైవేట్ లిమిటెడ్‌కు టీజీ రెరా కీలక ఆదేశాలు జారీ చేసింది. 1,700 చదరపు అడుగుల ఫ్లాట్ కోసం చెల్లించిన రూ. 26 లక్షలను 10.85 శాతం వార్షిక వడ్డీతో కలిపి 45 రోజుల్లోగా తిరిగి చెల్లించాలని ఆదేశించింది. అలాగే సదరు డెవలపర్‌ను డిఫాల్టర్‌గా ప్రకటిస్తూ ప్రాజెక్ట్ కార్యకలాపాలను తక్షణమే నిలిపివేయాలని, భవిష్యత్ ప్రాజెక్టులలోనూ బుకింగ్‌లు చేపట్టరాదని స్పష్టం చేసింది. తెల్లాపూర్‌లోని 'త్రిపుర నిర్వాణ' ప్రాజెక్టులో అనుమతులు లేకుండానే రూ. 41.85 లక్షలు వసూలు చేసిన త్రిపుర కన్‌స్ట్రక్షన్స్ సంస్థకు కూడా రెరా షాక్ ఇచ్చింది. ఆ మొత్తాన్ని 10.85 శాతం వడ్డీతో వాపస్ ఇవ్వాలని నిర్దేశించింది. నవంబర్ 20, 2026 నాటికి రూ. 10 లక్షలు, మిగిలిన మొత్తాన్ని ఫిబ్రవరి 2027 నాటికి నాలుగు సమాన వాయిదాల్లో చెల్లించాలని, వడ్డీ బకాయిలను 60 రోజుల్లో తీర్చాలని ఆదేశించింది. శంకర్‌పల్లిలోని 'జాస్విత ఎస్టేట్స్'లో ప్లాట్ కోసం రూ. 47 లక్షలు తీసుకుని రిజిస్ట్రేషన్ చేయకుండా, ఇచ్చిన చెక్కులు బౌన్స్ అయిన కేసులో శాండ్‌స్టోన్ ఇన్‌ఫ్రా ప్రైవేట్ లిమిటెడ్ 10.85 శాతం వడ్డీతో పూర్తి నగదును 60 రోజుల్లో తిరిగి ఇవ్వాలని పేర్కొంది.

గేటర్ లో 15 ఏళ్ల క్రితం జీవోలతోనే నిర్మాణాలు

అప్ డేట్ కానీ సిటీ కార్పొరేషన్

హైదరాబాద్, : హైదరాబాద్‌లో ఇళ్ల నిర్మాణాలకు కొత్త సమస్య వచ్చి పడింది. 20 అడుగుల కంటే తక్కువ రహదారి వెడల్పు ఉన్న నివాస స్థలాలకు నిర్మాణ అనుమతులు ఇవ్వకూడదనే 14 ఏళ్ల క్రితం నాటి జీవోను కఠినంగా అమలు చేయడంతో వివాదం మొదలైంది. ముఖ్యంగా పాతబస్తీలో 60 నుంచి 70 చదరపు గజాల స్థలాల్లో ఉన్న పాత ఇళ్లను తిరిగి నిర్మించుకోవాలనుకునేవారు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. నిరసనల నేపథ్యంలో ప్రభుత్వం సాఫ్ట్‌వేర్‌లో మార్పులు చేసి దరఖాస్తుల స్వీకరణకు అవకాశం కల్పించింది. అయితే అనుమతులు ఇచ్చే ముందు అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలన చేయనున్నారు. చిన్న స్థలాల్లో భద్రత, మౌలిక సదుపాయాలు దెబ్బతినకుండా చూడాలన్నది అధికారుల వాదన కాగా, పేద, మధ్యతరగతి కుటుంబాలకు వెసులుబాటు కల్పించాలని రియల్టర్లు కోరుతున్నారు.హైదరాబాద్‌లో పాత ఇళ్ల పునర్నిర్మాణానికి భవన నిర్మాణ నిబంధనలు అడ్డంకిగా మారాయి. దాదాపు 14 ఏళ్ల క్రితం తీసుకొచ్చిన 20 అడుగుల ప్లాట్ వెడల్పు నిబంధనను రాష్ట్ర ప్రభుత్వం బిల్డ్‌నౌ సాఫ్ట్‌వేర్ ద్వారా కఠినంగా అమలు చేయడంతో చిన్న స్థలాల యజమానులు, రియల్ ఎస్టేట్ వ్యాపారులు తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ముఖ్యంగా పాతబస్తీతో పాటు హైదరాబాద్ నగరంలోని పాత కాలనీల్లో ఈ నిబంధన ప్రభావం ఎక్కువగా కనిపిస్తోంది. దీంతో మధ్యతరగతి, ఆర్థికంగా వెనుకబడిన కుటుంబాలు ఇళ్లను పునర్నిర్మించుకోవడంలో ఇబ్బందులు ఎదుర్కొంటున్నాయి. రాష్ట్రవ్యాప్తంగా భవన నిర్మాణాలకు సంబంధించి ప్రభుత్వం 2012 ఏప్రిల్‌లో జీవో 168ను జారీ చేసింది.దీని ప్రకారం నివాస స్థలానికి రహదారి వైపు కనీసం 20 అడుగుల వెడల్పు ఉండాలి. అంతకంటే తక్కువ వెడల్పు ఉన్న స్థలాల్లో భవన నిర్మాణ అనుమతులు మంజూరు చేయకూడదనే నిబంధనను ఇందులో పొందుపరిచారు. భవనాల ఎత్తు, రహదారుల వెడల్పు, సెట్‌బ్యాక్‌లు వంటి అంశాలనూ ఈ నిబంధనలు నియంత్రిస్తాయి. అయితే ఈ నిబంధన దాదాపు 14 ఏళ్లుగా అమల్లో ఉన్నప్పటికీ.. క్షేత్రస్థాయిలో అధికారులు గతంలో అంత కఠినంగా అమలు చేయలేదు. చిన్న స్థలాల్లోనూ నిర్మాణాలకు అనుమతులు ఇచ్చేవారు.ఇటీవల హైదరాబాద్ నగరంలో భవనాలు కూలిన ఘటనలు చోటుచేసుకోవడంతో భద్రతా అంశాలపై అధికారులు దృష్టి సారించారు. దీంతో బిల్డ్‌నౌ సాఫ్ట్‌వేర్‌లో మార్పులు చేసి.. రహదారికి ఎదురుగా 20 అడుగుల కంటే తక్కువ వెడల్పు ఉన్న స్థలాల దరఖాస్తులను ఆటోమేటిక్‌గా తిరస్కరించే విధంగా రూపొందించారు. ఈ నిర్ణయంతో హైదరాబాద్ పాతబస్తీ, పాత నివాస ప్రాంతాల్లోని చిన్న స్థలాల యజమానులు ఇబ్బందులు ఎదుర్కొన్నారు. అక్కడ చాలా ఇళ్లు దశాబ్దాల క్రితమే 60 నుంచి 70 చదరపు గజాలు లేదా అంతకంటే తక్కువ విస్తీర్ణంలో నిర్మించారు.వీటిలో అనేక స్థలాలకు రహదారి వైపు 20 అడుగుల కంటే తక్కువ వెడల్పు ఉంది. పాత ఇళ్లను కూల్చి తిరిగి నిర్మించుకోవాలనుకున్నా సాఫ్ట్‌వేర్ దరఖాస్తులను స్వీకరించకపోవడంతో యజమానులు నిరసన వ్యక్తం చేశారు. ఈ నిబంధన వల్ల పెద్ద స్థలాలు కొనుగోలు చేసే ఆర్థిక స్థోమత లేని మధ్యతరగతి, పేద కుటుంబాలే ఎక్కువగా నష్టపోతాయని రియల్టర్లు వాదిస్తున్నారు. ఇప్పటికే ఉన్న ఇళ్లను పునర్నిర్మించుకునే విషయంలోనూ వెసులుబాటు కల్పించాలని కోరుతున్నారు.మరోవైపు.. చిన్న స్థలాల్లో నిర్మాణాలను నియంత్రించడం పట్టణ ప్రణాళికలో భాగమని అధికారులు చెబుతున్నారు. పెద్ద స్థలాలను చిన్న చిన్న భాగాలుగా విభజించి నిర్మాణాలు చేపట్టడం వల్ల నగర అభివృద్ధి అస్తవ్యస్తంగా మారుతోందని అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. కొన్ని రియల్ ఎస్టేట్ సంస్థలు 200 చదరపు మీటర్లకు మించిన స్థలాలకు వర్తించే తనఖా నిబంధనను తప్పించుకునేందుకు ప్లాట్లను చిన్నవిగా విభజిస్తున్నాయని మున్సిపల్ శాఖకు చెందిన ఓ ఉన్నతాధికారి పేర్కొన్నారు.చాలా ఇరుకైన స్థలాల్లో ఇళ్లు నిర్మించడం వల్ల గదుల పరిమాణం.. గాలి, వెలుతురు, డ్రైనేజీ, ఇతర మౌలిక సదుపాయాల కల్పనలో సమస్యలు తలెత్తుతాయని అధికారులు చెబుతున్నారు. ఇరుకైన వీధులు, నడిచేందుకు తగిన స్థలం లేకపోవడం, భవన భద్రతకు సంబంధించిన సమస్యలు కూడా పెరుగుతాయని వివరిస్తున్నారు.

డీకే చాటింపు
తెలంగాణ దిన పత్రిక
శుక్రవారం,నవంబర్,27, 2026

టీ-శాట్ విప్లవం విద్యార్థులకు ప్రత్యామ్నాయ వేదిక..!

పాఠశాల విద్యా వ్యవస్థను బలోపేతం చేయాలనే లక్ష్యంతో టీ-శాట్ విద్యా శాఖతో సమన్వయం చేసుకుంటూ కార్యకలాపాలను విస్తరిస్తోంది. పాఠశాల విద్యాశాఖ టీ-శాట్ మధ్య కుదిరిన అవగాహన ఒప్పందం ఈ దిశలో ముందడుగుగా నిలుస్తోంది. రాష్ట్రంలోని సుమారు 28వేల పాఠశాలల విద్యార్థులకు డిజిటల్ పాఠ్యాంశాలను చేరువ చేయడం, తరగతి గది బోధనకు అనుబంధంగా సాంకేతిక వనరులను వినియోగించడం ఈ ప్రయత్నంలో ముఖ్యమైన అంశాలు. నేటి ఆధునిక విద్యా వ్యవస్థలో సాంకేతిక రంగం కీలక పాత్ర పోషిస్తున్న నేపథ్యంలో కార్పొరేట్ విద్యా సంస్థలకు దీటుగా పేద విద్యార్థులకు కూడా టెక్నాలజీని అందుబాటులోకి తీసుకొచ్చిన టీ-శాట్ అందరి మన్ననలు పొందుతోంది. ముఖ్యం గా గ్రామీణ ప్రాంతాలు, మారుమూల పల్లెల్లోని విద్యార్థులకు నాణ్యమైన విద్యా బోధనను అందుబాటులోకి తీసుకురావడంతోపాటు, అన్ని రకాల పోటీ పరీక్షలకు సిద్ధమయ్యే అభ్యర్థులకు ఉచిత శిక్షణ అందిస్తూ డిజిటల్ విద్యలో దిక్సూచిగా టీ-శాట్ నిలుస్తోంది. విద్య అంటే తరగతి గదికే పరిమితం కావాల్సిన అవసరం లేదని, సరైన సాంకేతిక వేదిక అందుబాటులో ఉంటే నిపుణుల బోధనను రాష్ట్రంలోని ఏ ప్రాంతం విద్యార్థికైనా చేరవచ్చని టీ-శాట్ నిరూపిస్తోంది. ఆర్థిక ఇబ్బందుల కారణంగా ప్రైవేటు కోచింగ్ కేంద్రాలకు వెళ్లలేని నిరుపేద విద్యార్థులకు ఇది ఒక ప్రత్యామ్నాయ వేదికగా మారుతోంది. తెలంగాణలోని పేద విద్యార్థులందరికీ నాణ్యమైన విద్య అందుబాటులో ఉండాలని లక్ష్యంగా పెట్టుకున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆశయాలకు అనుగుణంగా తెలంగాణ సొసైటీ ఫర్ నాలెడ్జ్ నెట్‌వర్క్‌గా పేరొందిన టీ-శాట్ ద్వారా విద్యా కార్యక్రమాలు టెలివిజన్ ఛానళ్లతోపాటు డిజిటల్ వేదికల ద్వారా విద్యార్థులకు అందుతున్నాయి. పాఠశాల విద్యార్థుల అవసరాలకు అనుగుణంగా పాఠ్యాంశాల బోధన, పరీక్షలకు సన్నద్ధత, పునశ్చరణ తరగతులు, నిపుణుల వివరణలు వంటి కార్యక్రమాలను ప్రసారం చేస్తున్నారు. విద్యార్థులు పాఠశాలలో నేర్చుకున్న అంశాలను ఇంటి వద్ద మరోసారి అర్థం చేసుకోవడానికి, సందేహాలను నివృత్తి చేసుకోవడానికి ఈ కార్యక్రమాలు తోడ్పడుతున్నాయి. మ్యాప్‌లుచూడండి పాఠ్యాంశాలను సులభంగా వివరించడంతో పాటు పరీక్షల సమయంలో ముఖ్యమైన అంశాలపై దృష్టి సారించేలా చేయడం ద్వారా విద్యార్థుల్లో ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించేందుకు టీ-శాట్ తోడ్పడుతోంది. ప్రత్యేకంగా పోటీ పరీక్షలకు సిద్ధమయ్యే వారికి టీ-శాట్ అందిస్తున్న సేవలు ప్రాధాన్యం సంతరించుకున్నాయి. ఎంసెట్, ఇఎపిసెట్, పాలిసెట్, గురుకుల ప్రవేశ పరీక్షలు, పిజిసెట్, గ్రూప్స్, ఎస్ఎస్సి, రైల్వే రిక్రూట్‌మెంట్, పోలీసు నియామకాలు, డిఎస్సి, టెట్ తదితర పరీక్షలకు ఉపయోగపడే పాఠ్యాంశాలను అందిస్తోంది. పరీక్షల విధానం, సిలబస్, ముఖ్యమైన అంశాలు, మాదిరి ప్రశ్నలు, ప్రాక్టీస్ పరీక్షలపై రూపొందించిన ప్రత్యేక కార్యక్రమాలు అభ్యర్థులకు ఉపయోగపడుతున్నాయి. ఇఎపిసెట్ కోసం టీ-శాట్ 112 రోజుల పాటు 450 మాడ్యూళ్లతో రూపొందించిన శిక్షణ కార్యక్రమం పోటీ పరీక్షల సన్నద్ధతలో డిజిటల్ బోధన ప్రాధాన్యాన్ని తెలియజేస్తున్నాయి. ఖరీదైన కోచింగ్ కోసం వేలాది రూపాయలు ఖర్చు చేయలేని పేద, మధ్యతరగతి విద్యార్థులకు ఉచితంగా నాణ్యమైన బోధన అందడం ఈ వేదిక ఉపయోగపడుతుందని కచ్చితంగా చెప్పవచ్చు. పాఠశాల విద్యా వ్యవస్థను బలోపేతం చేయాలనే లక్ష్యంతో టీ-శాట్ విద్యా శాఖతో సమన్వయం చేసుకుంటూ కార్యకలాపాలను విస్తరిస్తోంది. ఆగస్టు 22న పాఠశాల విద్యాశాఖ టీ-శాట్ మధ్య కుదిరిన అవగాహన ఒప్పందం ఈ దిశలో ముందడుగుగా నిలుస్తోంది. రాష్ట్రంలోని సుమారు 28వేల పాఠశాలల విద్యార్థులకు డిజిటల్ పాఠ్యాంశాలను చేరువ చేయడం, తరగతి గది బోధనకు అనుబంధంగా సాంకేతిక వనరులను వినియోగించడం ఈ ప్రయత్నంలో ముఖ్యమైన అంశాలు. ప్రత్యేకంగా తొమ్మిది, పదో తరగతుల విద్యార్థుల కోసం సాయంత్రం వేళల్లో పాఠ్యాంశాల బోధన, పరీక్షల కోసం పునశ్చరణ తరగతులు నిర్వహించడం ద్వారా విద్యార్థులు తమ చదువును మరింత పటిష్టం చేసుకునే అవకాశం కలుగుతుంది. పాఠశాలల్లో బోధించే అంశాలను మరోసారి వినడం, క్లిష్టమైన విషయాలను సులభంగా అర్థం చేసుకోవడం, పరీక్షలకు క్రమబద్ధంగా సిద్ధం కావడం వంటి ప్రయోజనాలు దీనివల్ల లభిస్తాయి. టీ-శాట్ సేవలు విద్యార్థులకే పరిమితం కావడం లేదు. ఉపాధ్యాయులకు ఉపయోగపడే శిక్షణ కార్యక్రమాలు, తల్లిదండ్రులకు అవగాహన కల్పించే ప్రసారాలు, విద్యా విధానాలు, ప్రభుత్వ కార్యక్రమాలపై సమాచారాన్ని అందించే కంటెంట్ కూడా ఇందులో భాగమవుతున్నాయి. విద్యార్థుల చదువులో వారి తల్లిదండ్రుల పాత్ర, పాఠశాలల్లో బోధనా పద్ధతుల మెరుగుదల, సాంకేతిక పరిజ్ఞానాన్ని సమర్థంగా వినియోగించడం అంశాలపై అవగాహన పెంచడం ద్వారా విద్యా వ్యవస్థలోని వివిధ వర్గాల మధ్య అనుసంధానానికి టీ-శాట్ వేదిక తోడ్పడుతోంది. ఒక అంశాన్ని పలు మార్గాల్లో నేర్చుకునే అవకాశం కల్పించడం వల్ల విద్యార్థుల అభ్యసన అనుభవం మరింత విస్తృతమవుతుంది.



స్విమ్మింగ్, సైక్లింగ్,అథ్లె టిక్స్,ఆర్చరీ,వాటర్ స్పోర్ట్స్ క్రీడలను ప్రారంభించిన పోలీస్ కమిషనర్

వివిధ జిల్లాల నుంచి హాజరైన క్రీడాకారులు





నిజామాబాద్ ప్రతినిధి నవంబర్ 26 (డీకే చాటింపు): నిజామాబాద్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న 5వ తెలంగాణ రాష్ట్ర పోలీస్ స్పోర్ట్స్ అండ్ గేమ్స్ మీట్--2026 క్రీడలను గురువారం నిజామాబాద్ పోలీస్ కమిషనర్ పి.సాయి చైతన్య,ప్రారంభించారు. జిల్లాలోని వివిధ క్రీడా వేదికల వద్ద ఏర్పాటు చేసిన స్విమ్మింగ్, సైక్లింగ్,అథ్లెటిక్స్ , ఆర్చరీ,వాటర్ స్పోర్ట్స్ తదితర క్రీడా పోటీలు నేడు ఉదయం నుంచి ప్రారంభమయ్యాయి. క్రీడాకారుల సౌకర్యార్థం ఆయా క్రీడా ప్రాంగణా ల్లో అవసరమైన ఏర్పాట్లు పూర్తి చేసి , పోటీలను సజావుగా నిర్వహిస్తున్నారు. తెలంగాణ రాష్ట్రంలోని వివిధ జిల్లాల నుంచి పెద్ద సంఖ్యలో పోలీస్ క్రీడాకారులు ఈ క్రీడా పోటీలలో పాల్గొంటు న్నారు. క్రీడాకారులు తమ ప్రతిభను చాటు కుంటూ , క్రీడాస్ఫూర్తి , పట్టుదల , క్రమశిక్షణతో పోటీలలో ఉ త్సాహం గా పాల్గొంటున్నారు. పోలీస్ శాఖలో విధి నిర్వహణతో పాటు శారీరక దృఢత్వం , మానసిక ఉల్లాసం , క్రమశిక్షణ మరియు పరస్పర స్నేహభావాన్ని పెంపొందించడంలో క్రీడలు కీలక పాత్ర పోషిస్తాయని పోలీస్ కమిషనర్ అన్నారు. వేడుకలను విజయ వంతంగా నిర్వహించేం దుకు పోలీస్ అధికా రులు,సిబ్బంది సమన్వ యంతో కృషి చేస్తు న్నారనీ అన్నారు.

ఎస్.ఐ.ఆర్ అమలులో నిజామాబాద్ జిల్లా పనితీరు భేష్

అభినందించిన రాష్ట్ర ఎన్నికల సంఘం అదనపు సీ.ఈ.ఓ వాసం వెంకటేశ్వర్లు





నిజామాబాద్ ప్రతినిధి, నవంబర్ 26 (డీకే చాటింపు): ప్రత్యేక ఓటరు సమగ్ర సవరణ (స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్) ప్రక్రియ అమలులో నిజామాబాద్ జిల్లా పనితీరు భేషుగ్గా ఉందని రాష్ట్ర ఎన్నికల సంఘం అదనపు సీ.ఈ.ఓ వాసం వెంక టేశ్వర్లు కితాబిచ్చారు. ఎన్నికల సంఘం మార్గదర్శకాలను అనుసరిస్తూ జిల్లా ఎన్నికల అధికారిగా వ్యవహరిస్తున్న కలెక్టర్ పర్యవేక్షణలో బీ.ఎల్. ఓలు మొదలుకుని ఈ.ఆర్.ఓల స్థాయి వరకు ఎంతో పకడ్బం దీగా, పారదర్శకంగా ఎస్.ఐ.ఆర్ ప్రక్రియను నిర్వహించారని ప్రత్యే కంగా అభినందించారు. జిల్లాలో నిర్వహించిన ఎస్.ఐ.ఆర్ అమలు తీరుపై గురువారం అదనపు సీఈఓ వాసం వెంకటేశ్వర్లు సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని ప్రధాన సమావేశ మందిరంలో ఈ.ఆర్. ఓలు, ఏ.ఈ.ఆర్.ఓలు, అదనపు ఏ.ఈ.ఆర్.ఓ లతో సమీక్ష జరిపారు. ఈ ప్రక్రియ అమలు తీరు గురించి కలెక్టర్ ఇలా త్రిపాఠి అడిషనల్ సీఈఓ దృష్టికి తెచ్చా రు. ఒక్కో నియోజక వర్గం వారీగా ఈ.ఆర్.ఓ లకు అదనపు సీఈఓ వివరాలు అడిగి తెలుసుకుంటూ క్షుణ్ణం గా సమీక్ష నిర్వహించా రు. ముఖ్యంగా ఏ.ఎస్. డీ.డీ (ఆబ్సెంట్, షిఫ్టెడ్, డెత్, డిలీటెడ్)జాబితా రూపకల్పనలో పాటించిన మార్గదర్శ కాలు, అనుసరించిన పద్ధతుల గురించి అడిగి తెలుసుకుని సంతృప్తి వ్యక్తం చేశారు. ఎస్.ఐ.ఆర్ షెడ్యుల్ కు అనుగు ణంగా పక్కాగా ఈ ప్రక్రియను నిర్వహిం చారని అన్నారు. తుది ఓటరు జాబితా రూపకల్పన కోసం ఎన్నికల సంఘం మరికొంత గడువును పొడిగించిన దృష్ట్యా, ఇదే స్ఫూర్తిని కొనసాగిస్తూ ఏ.ఎస్. డీ.డీ జాబితాను మరింత క్షుణ్ణంగా పరిశీలించుకోవాలని అడిషనల్ సీఈఓ సూచించారు.బీ.ఎల్.ఓలు క్షేత్రస్థాయికి వెళ్లి ఏ.ఎస్.డీ.డీ జాబితా లో ఉన్న ఒక్కో ఓటరు వారీగా పునఃపరిశీలన జరిపేలా చర్యలు తీసు కోవాలని ఆదేశించారు. ఒకవేళ ఎక్కడైనా పొర పాటు జరిగినట్లు గుర్తిస్తే, తక్షణమే దాని ని సరి చేసుకునేందుకు ప్రస్తుతం అవకాశం ఉందన్నారు. ఎట్టి పరిస్థితుల్లోనూ అర్హత కలిగిన ఏ ఒక్క ఓటరు పేరు సైతం ఓటరు జాబితానుండి తొలగిం చబడకూడదని, అదే సమయంలో అనర్హు లైన వారి పేర్లు జాబితా లో ఉండరాదని స్పష్టం చేశారు. ఓటరు తుది జాబితా ప్రకటన తరు వాత జాబితాలో తమ పేరు లేదని అర్హులైన వారి నుండి ఎలాంటి ఫిర్యాదులకు ఆస్కారం ఉండకూడదని అన్నా రు.ప్రధానంగాఆబ్సెంట్ , షిఫ్టెడ్ కేసుల విష యంలో నిశిత పరిశీ లన జరపాలని హితవు పలికారు. ఏ.ఎస్.డీ.డీ జాబితా రూపకల్పన సందర్భంగా బూత్ లెవెల్ ఏజెంట్ల పాత్ర ఎంతో క్రియాశీలకమని సూచించారు. గుర్తింపు పొందిన రాజకీయ పార్టీలతో క్రమం తప్ప కుండా సమావేశాలు నిర్వహిస్తూ ఏ.ఎస్. డీ.డీ జాబితాలో బీ.ఎల్.ఏ ల సంతకా లు తీసుకోవాలని తెలిపారు. ఒక వ్యక్తికి ఒకే చోట ఒక్కటే ఓటు ఉ ండాలన్న లక్ష్యంతోనే ఎన్నికల సంఘం ఎస్.ఐ.ఆర్ ప్రక్రియను చేపట్టిందనిఏ సందర్భం గా అదనపు సీఈఓ స్పష్టం చేశారు. ఒకటి కంటే ఎక్కువగా ఓట్లు కలిగి ఉండడం నేరంగా పరిగణించబడుతుందని,అలాంటి వారు శిక్షా ర్హులు అవుతారని అన్నారు.ఏవిషయాన్ని ఎన్నికల సంఘం విస్తృత స్థాయిలో ప్రచారం నిర్వహించిన ఫలితంగా రాష్ట్రంలో డబుల్ ఓట్లు పెద్ద సంఖ్యలోతొలగించబ డ్డాయని తెలిపారు. ఇందులో భాగంగానే నిజామాబాద్ జిల్లాలో కూడా ఏ.ఎస్.డీ.డీ జాబితాలో 2.11 లక్షల ఓట్లు తొలగింపునకు గురయ్యాయని అన్నా రు. అయితే వీరిలో ఇంకనూ ఎవరైనా అర్హులు ఉన్నారా అన్నది నిర్ణీత గడువు లోపు మరోమారు క్షుణ్ణంగానిర్ధారణ చేసు కోవాలనిసూచించారు.
సమావేశంలో అదనపు కలెక్టర్లు రాజాగౌడ్, భుజంగ రావు, ఆర్మూర్ సబ్ కలెక్టర్ అభిగ్యాన్ మాల్వియ, ట్రైనీ కలెక్టర్ పి.సురేష్, నగర పాలక సంస్థ కమిషన ర్ దిలీప్ కుమార్, నిజామాబాద్, బోధన్, బాన్సువాడ ఆర్డీఓలు రాజేంద్రకుమార్, విజయకుమారి, రవీందర్, ఏ.ఈ. ఆర్.ఓలు, అదనపు ఏ.ఈ.ఆర్.ఓ లు పాల్గొన్నారు. ఎస్.ఐ.ఆర్ అమలు తీరుపై సమీక్షకు హాజ రైన రాష్ట్ర ఎన్నికల సంఘం అదనపు సీ.ఈ.ఓ వాసం వెంకటే శ్వర్లు అధికారులతో సమీక్ష జరిపిన అనం తరం, కలెక్టర్ ఇలా త్రిపాఠి తో కలిసి క్షేత్రస్థాయిలో పోలింగ్ బూత్ లను సందర్శిం చారు. జిల్లా కేంద్రంలో ని గిరిరాజ్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల తో పాటు,వినాయక్ నగర్ లోని ప్రశాంతి టవర్స్ పోలింగ్ బూత్ ల వద్ద బీ.ఎల్.ఓలను కలిసి ఎస్.ఐ.ఆర్ అమలు తీరు, ఏ.ఎస్.డీ.డీ జాబితా రూపకల్పన తీరును పరిశీలించారు. పై బూత్ ల పరిధిలోని పలువురు ఓటర్లను పలుకరించి, బీ.ఎల్.ఓ లు ఇళ్ళను సందర్శిం చారా? ముసాయిదా ఓటరు జాబితాలో పేర్లు ఉ న్నాయా అని అడిగితెలుసుకున్నారు.

పాత చిన్నపిల్లల ఆసుపత్రిని సందర్శించిన జిల్లా కలెక్టర్

-ఆస్పత్రిలోని గదులను వినియోగంలోకి తీసుకొచ్చేందుకు చర్యలు...



నారాయణపేట,(డీకే చాటింపు):నారాయణపేట పట్టణంలోని పాత ఆర్టీసీ బస్టాండ్ వద్ద ఉన్న పాత చిన్నపిల్లల ఆసుపత్రిని జిల్లా కలెక్టర్ ప్రియాంక గురువారం సందర్శించారు.భవనంలోని అన్ని గదులను వినియోగంలోకి తీసుకురావాలని ఆమె సంబంధిత అధికారులను ఆదేశించారు.గతంలో ఈ భవనంలో చిన్నపిల్లల ఆసుపత్రి నిర్వహించబడగా ప్రస్తుతం ఆ ఆసుపత్రి మెడికల్ కాలేజీకి తరలించిన నేపథ్యంలో ఈ భవనంలోని ఖాళీగా ఉన్న అన్ని గదులను ప్రజల అవసరాలకు అనుగుణంగా పూర్తిస్థాయిలో ఆస్పాదించడం కోసం వినియోగంలోకి తీసుకురావాలని జిల్లా కలెక్టర్ జిల్లా మహిళా శిశు సంక్షేమ అధికారి(డిడబ్ల్యుఓ)కు సూచించారు.ఈ మేరకు నారాయణపేట మున్సిపల్ కమిషనర్,ఏఈ(పబ్లిక్ హెల్త్) అవసరమైన చర్యలు చేపట్టాలని ఆదేశించారు. భవనంలోని గదులను వినియోగంలోకి తీసుకురావడానికి అవసరమైన మౌలిక వసతులు, మరమ్మతులు, ఇతర సౌకర్యాల వివరాలను క్షుణ్ణంగా పరిశీలించాలని సూచించారు.అలాగే భవనంలో ఏవైనా మౌలిక వసతుల లోపాలు ఉ న్నట్లయితే వాటిని గుర్తించి,అవసరమైన ప్రతిపాదనలతో కూడిన సమగ్ర నివేదికను రెండు రోజుల్లోగా సమర్పించాలని జిల్లా కలెక్టర్ సంబంధిత అధికారులను ఆదేశించారు.ఈ కార్యక్రమంలో మెడికల్ కాలేజీ సూపరింటెండెంట్, నారాయణపేట మున్సిపల్ కమిషనర్,జిల్లా మహిళా శిశు సంక్షేమ అధికారి ఎల్. రాజేందర్ గౌడ్ సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు. జిల్లా కలెక్టర్ సి.హెచ్ ప్రియాంక నారాయణపేట పట్టణంలోని సుభాష్ రోడ్డు లోని బారం బావిని గురువారం సందర్శించారు. భారం బావి వద్ద రాత్రి వేళల్లో హై మాస్ట్ లైటింగ్,బారం బావి ఆవరణలో ఉన్న ఖాళీ స్థలంలో చిన్న పిల్లలు ఆడుకోవడానికి ప్లే కిట్‌లు (ఉ య్యాల,జారుబండ) ఇతర వస్తువులు ఏర్పాటు చేయుటకు కొనుగోలు చేయుటకు ఎస్టీ మెట్లు తయారు చేయాలని మున్సిపల్ కమీషనర్ ను ఆదేశించారు.మున్సిపల్ ఇంజినీర్ బారం బావి వద్ద హై మాస్ట్ లైటింగ్ కొరకు పర్యవేక్షణ చేసి ఎస్టిమేట్లు వేయాలని తెలిపారు.వెంటనే పనులు చేపట్టుటకు ఆదేశించారు.బారం బావి వద్ద చిన్న పిల్లలు ఆడుకోవడానికి ప్లే కిట్స్ కొరకు పర్యవేక్షణ చేసి, ఎస్టీమెట్లు చేసి తదుపరి పనులు వెంటనే చేపట్టాలని ఆదేశించారు.మున్సిపల్ కమీషనర్ ప్రతి రోజు బారం బావి లోపల,బయట శుభ్రముగా ఉంచుటకు ఆదేశాలు ఇచ్చారు.

సత్యనారాయణపురం లో ఘనంగా పడిపూజ



నిజామాబాద్ ప్రతినిధి నవంబర్ 26 (డీకే చాటింపు):బాన్సువాడ నియోజక వర్గం సత్యనారాయణ పురం శ్రీ అయ్యప్ప దేవాలయంలో పడి పూజ గురుస్వాముల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. గురు స్వాముల ఆధ్వర్యంలో కన్య స్వాములు కత్తి ,గద, ఇతర స్వాములు మాలలు ధరించి భక్తిశ్రద్ధలతో పూజా కార్యక్రమంలో పాల్గొంటున్నారు. ప్రతిరోజు బిక్ష, అల్పా హారం దేవాలయంలో ఏర్పాటు చేసినట్లు వివరించారు. దేవాలయంలో పడి పూజ గురుస్వాముల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. గురు స్వాముల ఆధ్వర్యంలో కన్య స్వాములు కత్తి ,గద, ఇతర స్వాములు మాలలు ధరించి భక్తిశ్రద్ధలతో పూజా కార్యక్రమంలో పాల్గొంటున్నారు. ప్రతిరోజు బిక్ష, అల్పాహారం దేవాలయంలో ఏర్పాటు చేసినట్లు వివరించారు. కన్య స్వాములు కత్తి ,గద, ఇతర స్వాములు మాలలు ధరించి భక్తిశ్రద్ధలతో పూజా కార్యక్రమంలో పాల్గొంటున్నారు. ప్రతిరోజు బిక్ష, అల్పాహారం దేవాలయంలో ఏర్పాటు చేసినట్లు వివరించారు.

బాధిత రైతులకు విద్యుత్ శాఖ ఆర్థిక సహాయం

-విద్యుత్ షాక్‌తో మృతి చెందిన ఎద్దుల యజమానులకు ఆర్థిక సహాయం అందజేత... -ఒక్కొక్కరైతుకు రూ.40 వేలు చొప్పున రూ.80వేలు-రైతులకు ఆర్థిక భరోసాను అందజేసిన నారాయణపేట విద్యుత్ శాఖ అధికారులు...



నారాయణపేట,(డీకే చాటింపు): నారాయణపేట జిల్లా ధన్వాడ మండలం యంనోని పల్లి గ్రామానికి చెందిన రైతులు ముష్టి నీలాద్రి, మీనింటి హనుమంతుకు చెందిన ఎద్దులు ఇటీవల విద్యుత్ షాక్‌కు గురై మృతి చెందాయి.ఈ ఘటనపై స్పందించిన విద్యుత్ శాఖ అధికారులు బాధిత రైతులకు ఆర్థిక సహాయాన్ని గురువారం అందజేశారు. నారాయణపేట విద్యుత్ శాఖ కార్యాలయంలో రైతులు ముష్టి నీలాద్రికి రూ.40 వేలు,మీనింటి హనుమంతుకు రూ.40 వేలు చొప్పున మొత్తం రూ.80వేల విలువైన చెక్కులను అందజేశారు.ఈ కార్యక్రమంలో విద్యుత్ శాఖ డిఈఈ వి.శ్రీనివాస్,జేఏవో మొగులప్ప,యంనోనిపల్లి గ్రామ నేత కావలి సచిన్ పాల్గొని రైతులకు చెక్కులను అందజేశారు.ఈ సందర్భంగా స్పందించి బాధిత రైతులకు ఆర్థిక సహాయం అందించిన విద్యుత్ శాఖ అధికారులకు రైతులు కృతజ్ఞతలు తెలిపారు.

మంచు చిరుతపులులు అంతరించనున్నాయా!



మంచు పర్వతాలకు అందాలను అద్దే జంతువులుగా “మంచు చిరుత పులులు” లేదా “స్నో లిపర్డ్”లు మన మనసులను దోచుకుంటూనే ఉన్నాయి. ప్రపంచవ్యాప్తంగా మంచు చిరుత పులుల సంఖ్య గణనీయంగా తగ్గుతూ, జీవ వైవిధ్యానికి విఘాతంగా నిలుస్తున్నాయి. ప్రపంచవ్యాప్తంగా వీటి సంఖ్య 3,920 నుంచి 6,590 వరకు మాత్రమే ఉండడాన్ని గమనించారు. వీటి వాస్తవ సంఖ్యను నిర్ధారించడం కష్టమే అయినప్పటికీ అంచనాలు వేయడం కొనసాగుతున్నది. ప్రపంచ దేశాల్లో మంచు చిరుతల సంఖ్య అత్యధికంగా చైనా (2,000 – 2,500)లో ఉండగా, మంగోలియా రెండవ స్థానంలో నిలిస్తున్నది. ఈ రెండు దేశాలతో పాటు ఇండియా, అఫ్ఘానిస్థాన్, పాకిస్థాన్, భూటాన్ లాంటి మరో 12 దేశాల్లో కూడా ఈ జంతువులు మనుగడ సాగిస్తున్నాయి. “అంతర్జాతీయ ప్రకృతి పరిరక్షణ సంఘం (ఐయూసిఎన్)” అధ్యయనాల ప్రకారం మంచు చిరుత పులుల మనుగడ ప్రశ్నార్థకంగా మారినుందని హెచ్చరిస్తున్నది. అంతరించే జీవ జాతుల జాబితాలో చేరడానికి దగ్గరగా ఉందని, ఈ జంతువులను పరిరక్షించుకోని యెడల రానున్న తరాలకు ఇవి కనిపించకుండా పోతాయని, కేవలం ఫోటోల్లో లేదా వీడియోల్లో మాత్రమే చూడాల్సి వస్తుందని విన్నవిస్తున్నారు. ఈ గంభీరమైన విషయాన్ని గుర్తించిన ఐరాన జనరల్ అసెంబ్లీ, వీటిని పరిక్షించుకోవడానికి కృషి చేయాల్సిన అవసరం ఏర్పడిందని తెలుపుతూ ప్రతి ఏట 23 అక్టోబర్ రోజున “అంతర్జాతీయ మంచు చిరుత పులుల దినోత్సవం (ఇంటర్నేషనల్ డే ఆఫ్ ది స్నో లిపర్డ్)” పాటించాలని ప్రపంచ దేశాలను కోరుతున్నది. కాల క్రమంలో మంచు చిరుతల సంఖ్య తగ్గడానికి ప్రధాన కారణాలుగా ప్రతికూల వాతావరణ మార్పులు, ఎముకలు/వెంట్రుకల కోసం అక్రమ వేటలు, సహజ ఆహారం అందక పోవడం, మానవ తప్పిదాలతో వీటి సంఖ్య తగ్గడం, వీటి ఆవాసాలు క్రమంగా కుచించుకుపోవడం లాంటివి ఉన్నాయి. అత్యధిక ఎత్తులపై మంచు పర్వతాల్లో నివసించగల మంచు చిరుతలు గర్జించలేవు. ఇవి ఒక రాత్రి పూట 25 మైళ్ల వరకు పరుగు తీయగలవు.

'కాంగ్రెస్ దొంగ హామీలకు నేటితో మూడేళ్లు'

దేవరకొండ మాజీ ఎమ్మెల్యే రమావత్ రవీంద్ర కుమార్



దేవరకొండ: కాంగ్రెస్ దొంగ హామీలకు నేటితో మూడేళ్లు అని దేవరకొండ మాజీ ఎమ్మెల్యే రమావత్ రవీంద్ర కుమార్ అన్నారు. మంగళవారం దేవరకొండ పట్టణంలోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వంపై తీవ్రస్థాయిలో విమర్శలు చేశారు. 2023 న ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే సమక్షంలో కాంగ్రెస్ పార్టీ విడుదల చేసిన మేనిఫెస్టోను భగవద్గీత, ఖురాన్, బైబిల్‌తో సమానమని అందులో ఇచ్చిన ప్రతి హామీని తూచా తప్పకుండా అమలు చేస్తామని రేవంత్ రెడ్డి ప్రకటించారన్నారు. ఆరు గ్యారెంటీలు, 420 హామీలతో తెలంగాణ ప్రజలను నమ్మించి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ, వంద రోజుల్లో హామీలన్నీ అమలు చేస్తామని చెప్పి నేటికీ ప్రజలను మోసం చేస్తోందని మండిపడ్డారు. 62 ప్రధాన అంశాలతో 42 పేజీల్లో రూపొందించిన 'అభయహస్తం' మేనిఫెస్టోలో రైతులకు రూ. 2 లక్షల రుణమాఫీ, తొలి ఏడాదిలోనే 2 లక్షల ఉద్యోగాల భర్తీ, విద్యార్థినులకు ఎలక్ట్రిక్ స్కూటీలు, విద్యార్థులకు ఫీజు రీయింబర్స్‌మెంట్, రైతు కమిషన్ ఏర్పాటు వంటి ఎన్నో హామీలు ఇచ్చారన్నారు. కానీ వాటిలో అనేక హామీలు నేటికీ పూర్తిస్థాయిలో అమలుకు నోచుకోలేదని విమర్శించారు. గొప్పగా ప్రచారం చేసుకున్న అభయహస్తం నేడు శూన్యహస్తంగా మారిందని ఎద్దేవా చేశారు. పవిత్ర మత గ్రంథాల సాక్షిగా మాటతప్పిన కాంగ్రెస్: ఓట్లు వేసిన ప్రజలను మాత్రమే కాకుండా, పవిత్ర గ్రంథాలను సాక్షిగా పెట్టుకుని ఇచ్చిన మాటను సైతం నిలబెట్టుకోలేని దుస్థితిలో కాంగ్రెస్ పార్టీ ఉందన్నారు. తొలి క్యాబినెట్ సమావేశంలోనే ఆరు గ్యారెంటీలకు చట్టబద్ధత కల్పిస్తామని ప్రకటించిన కాంగ్రెస్ ప్రభుత్వం, ఇప్పటివరకు జరిగిన 38 క్యాబినెట్ సమావేశాల్లో ఆ హామీని ఎందుకు అమలు చేయలేదని ప్రశ్నించారు. గాంధీభవన్ సాక్షిగా తెలంగాణ ప్రజలకు ఇచ్చిన మాటను ఎందుకు నిలబెట్టుకోలేకపోయారో ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మేనిఫెస్టో కమిటీ చైర్మన్ శ్రీధర్ బాబు, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క ప్రజలకు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. ప్రజల ఆశలను ఓట్లుగా మార్చుకుని అధికారంలోకి వచ్చిన తర్వాత వాటిని విస్మరించారని మండిపడ్డారు. రైతులు, నిరుద్యోగులు, విద్యార్థులు, మహిళలు సహా అన్ని వర్గాల ప్రజలను వంచించారన్నారు. కాంగ్రెస్ పార్టీ మోసపూరిత వైఖరిని తెలంగాణ ప్రజలు ఇప్పటికే గుర్తించారని, రాబోయే రోజుల్లో ప్రజలే తగిన గుణపాఠం చెబుతారన్నారు. రైతులు, కౌలు రైతులకు ఇచ్చిన హామీల అమలు ఏది?రైతులు, కౌలు రైతులకు ప్రతి ఏటా ఎకరానికి రూ. 15 వేల ఆర్థిక సాయం, వ్యవసాయ కూలీలకు రూ. 12 వేలు, వరి పంటకు క్వింటాలుకు రూ. 500 బోనస్ ఇస్తామని కాంగ్రెస్ హామీ ఇచ్చిందన్నారు. రైతులకు రూ. 2 లక్షల రుణమాఫీ, రూ. 3 లక్షల వరకు వడ్డీలేని పంట రుణాలు, 24 గంటల ఉచిత విద్యుత్, పంట నష్ట పరిహారం, రైతు బీమా వంటి హామీలను పూర్తిస్థాయిలో అమలు చేయాలని డిమాండ్ చేశారు. మహిళలకు ప్రతి నెలా రూ. 2,500 భృతి, రూ. 500కే గ్యాస్ సిలిండర్, ప్రతి కుటుంబానికి 200 యూనిట్ల ఉచిత విద్యుత్, ఇల్లు లేని పేదలకు ఇంటి స్థలం, ఇంటి నిర్మాణానికి రూ. 5 లక్షలు ఇస్తామని చెప్పి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ఆ హామీలను నెరవేర్చడంలో విఫలమైందన్నారు. వృద్ధులు, వితంతువులు, వికలాంగులకు రూ. 4 వేల పింఛన్, రాజీవ్ ఆరోగ్యశ్రీ ద్వారా రూ. 10 లక్షల ఆరోగ్య బీమా కల్పిస్తామని చెప్పిన హామీల అమలుపై ప్రభుత్వం సమాధానం చెప్పాలని అన్నారు. ఉద్యోగ నియామకాలు ఎటుపాయే?: నిరుద్యోగ యువతకు మొదటి ఏడాదిలోనే 2 లక్షల ప్రభుత్వ ఉద్యోగాలు, నెలకు రూ. 4 వేల నిరుద్యోగ భృతి, ఆరు నెలల్లో మెగా డీఎస్సీ ద్వారా ఖాళీగా ఉన్న ఉపాధ్యాయ పోస్టుల భర్తీ, ప్రతి సంవత్సరం జాబ్ క్యాలెండర్ విడుదల, సెప్టెంబర్ 17లోపు నియామకాల పూర్తి వంటి హామీలు ఏమయ్యాయని ప్రశ్నించారు. యువతకు ఎలక్ట్రిక్ స్కూటర్లు, వడ్డీలేని రుణాలు, ప్రతి జిల్లాలో స్కిల్ డెవలప్‌మెంట్ కేంద్రాలు, ప్రతి నియోజకవర్గంలో తెలంగాణ స్టడీ సర్కిళ్ల ఏర్పాటు చేస్తామన్న హామీలను కూడా అమలు చేయాలని కోరారు. విద్యారంగంలో ప్రతి విద్యార్థికి రూ. 5 లక్షల విద్యా భరోసా కార్డు, ప్రతి మండలంలో అంతర్జాతీయ ప్రమాణాలతో పాఠశాలలు, ఉచిత వైఫై, ఫీజు రీయింబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్‌ల పెంపు, ప్రభుత్వ పాఠశాలల్లో మధ్యాహ్న భోజన కార్మికులకు నెలకు రూ. 10 వేల వేతనం, విద్యారంగానికి బడ్జెట్‌లో 15 శాతం నిధుల కేటాయింపు వంటి హామీలు ఇచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం వాటి అమలుపై దృష్టి సారించడం లేదన్నారు. అలాగే బీసీలకు స్థానిక సంస్థల్లో 42 శాతం రిజర్వేషన్లు, బీసీ సంక్షేమానికి ఏటా రూ. 20 వేల కోట్ల చొప్పున ఐదేళ్లలో రూ. లక్ష కోట్లు, బీసీ సబ్‌ప్లాన్‌కు చట్టబద్ధత, అన్ని బీసీ కులాలకు కార్పొరేషన్లు, బీసీ యువతకు రూ. 10 లక్షల వరకు వడ్డీలేని రుణాలు, ప్రతి మండలంలో బీసీ గురుకులం ఏర్పాటు చేస్తామని ఇచ్చిన హామీలను కూడా నెరవేర్చాలని డిమాండ్ చేశారు. చేతి వృత్తులను విస్మరించిన ప్రభుత్వం: గౌడ, ముదిరాజ్, మత్స్యకారులు, గొర్రెల కాపరులు, చేనేత కార్మికులు, చేతివృత్తుల వారికి ఇచ్చిన హామీలను సైతం ప్రభుత్వం విస్మరించిందని విమర్శించారు. రెండో విడత గొర్రెల పంపిణీ, గీత కార్మికులకు ఈత చెట్ల పెంపకానికి భూమి కేటాయింపు, 90 శాతం సబ్సిడీ, గౌడలకు మద్యం దుకాణాల లైసెన్సుల్లో 25 శాతం రిజర్వేషన్ వంటి హామీలను వెంటనే అమలు చేయాలని కోరారు. ప్రజలకు ఇచ్చిన హామీలను ఎన్నికల సమయంలో ఓట్లు పొందేందుకు మాత్రమే ఉపయోగించుకొని, అధికారంలోకి వచ్చాక వాటిని విస్మరించడం కాంగ్రెస్ పార్టీ వైఖరికి నిదర్శనమన్నారు. హామీల అమలుపై ప్రజలకు స్పష్టమైన సమాధానం చెప్పాలని, మాటలతో కాలయాపన చేయకుండా ఎన్నికల మేనిఫెస్టోలో పేర్కొన్న ప్రతి హామీని తక్షణమే అమలు చేయాలని రవీంద్ర కుమార్ కాంగ్రెస్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ప్రజలకు ఇచ్చిన హామీలు అమలు చేయడం ప్రభుత్వ బాధ్యత. హామీల అమలులో జాప్యం చేస్తే ప్రజల తరఫున బీఆర్ఎస్ పార్టీ నిరంతరం పోరాటం చేస్తుందని స్పష్టం చేశారు. ఈ సమావేశంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు టీవీఎన్ రెడ్డి, రమావత్ దాస్రు నాయక్, మాజీ వైస్ ఎంపీపీ చింతపల్లి సుభాష్, మాజీ జడ్పీటీసీ బోయపల్లి శ్రీనివాస్ గౌడ్, పార్టీ సీనియర్ నాయకులు నీల రవికుమార్, గాజుల రాజేశ్, బీఆర్ఎస్వీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు వేముల రాజు, ముత్యాల రవి కుమార్, బీఆర్ఎస్వీ దేవరకొండ నియోజకవర్గ అధ్యక్షుడు బొడ్డుపల్లి కృష్ణ, సర్పంచులు ఆడారపు హరికృష్ణ, బషీర్, కార్మిక విభాగం రాష్ట్ర నాయకులు ఎండీ.జనీబాబా, యువజన విభాగం రాష్ట్ర నాయకులు ఇలియాస్ పటేల్, మకాం చంద్రమౌళి, మాడెం రాములు, ఆఫ్రోజ్, వంగూరి పాపయ్య గౌడ్, గుండాల వెంకట్ పాల్గొన్నారు.

సమ్మక్క సాగర్ బ్యారేజీ పూర్తికి ఎన్ఓసీ ఇవ్వండి

-ఛత్తీస్‌గఢ్ ముఖ్యమంత్రి విష్ణుదేవ్ సాయికి ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి విజ్ఞప్తి

రాయ్‌పూర్ : ములుగు జిల్లా తుపాకులగూడెం వద్ద గోదావరి నదిపై బహుళ ప్రయోజనాల సమ్మక్క సాగర్ బ్యారేజీ పూర్తి చేయడానికి వెంటనే నిరభ్యంతర పత్రం జారీ చేయాలని ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి ఛత్తీస్‌గఢ్ ముఖ్యమంత్రి విష్ణుదేవ్ సాయికి విజ్ఞప్తి చేశారు. ముఖ్యమంత్రి, నీటిపారుదల శాఖ మంత్రి ఎన్. ఉత్తమ్ కుమార్ రెడ్డి తో కలిసి రాయ్‌పూర్ లో ఛత్తీస్‌గఢ్ ముఖ్యమంత్రి రీ విష్ణుదేవ్ సాయితో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా సమ్మక్క సాగర్ ప్రాజెక్టుకు సంబంధించిన వివరాలను తెలియజేసి ఔఅ జారీ చేయాలని కోరారు. ఈ విషయంలో ఛత్తీస్‌గఢ్ ముఖ్యమంత్రి సానుకూలంగా స్పందించారు. ఎన్ఓసీ ప్రక్రియను త్వరగా పూర్తి చేస్తామని హామీ ఇచ్చారు. ఎల్‌నినో ప్రభావం, వర్షాభావ పరిస్థితుల నేపథ్యంలో తెలంగాణలో నీటి అవసరాలు పెరిగే అవకాశం ఉందని ముఖ్యమంత్రి సమగ్రంగా వివరించారు. సమ్మక్క సాగర్ బ్యారేజీలో నీటిని నిల్వ చేసుకునేందుకు అనుమతి ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. ప్రాజెక్టుకు సంబంధించిన మిగిలిన అనుమతులకూ సహకరించాలని కోరారు.తొలుత కాంతనపల్లి వద్ద ప్రతిపాదించిన ఈ ప్రాజెక్టు వల్ల ఆ ప్రాంతంలో 11,408 ఎకరాల భూమి ముంపునకు గురయ్యే అవకాశం ఉందని అంచనా వేశారు. తద్వారా 17 ఆదివాసీ గ్రామాల ముంపుతో పాటు భద్రత, మౌలిక సదుపాయాలపై కూడా ప్రభావం పడుతుందని గుర్తించారు. దీంతో ముంపు ప్రాంతాన్ని తగ్గించేందుకు బ్యారేజీ నిర్మాణ ప్రదేశాన్ని తుపాకులగూడెంకు మార్చారు. ప్రాజెక్టు అధ్యయనం కోసం ఛత్తీస్‌గఢ్ ప్రభుత్వం కోరిన మేరకు రూ. 9.883 కోట్లను తెలంగాణ ప్రభుత్వం ఏప్రిల్‌లోనే చెల్లించింది. ఐఐటీ ఖరగ్‌పూర్ తన నివేదికను జూలై 30న ఛత్తీస్‌గఢ్ ప్రభుత్వానికి



సమర్పించింది. తుపాకులగూడెం వద్ద చేపట్టడం వల్ల ఛత్తీస్‌గఢ్‌లో సుమారు 33 ఎకరాలు ముంపునకు గురవుతాయని ఐఐటీ ఖరగ్‌పూర్ అధ్యయనంతో తేలింది. భారీ వరదల సమయంలో కూడా ప్రభావిత ప్రాంతం వంద ఎకరాలకు మించదు. ములుగు జిల్లా తుపాకులగూడెం వద్ద సమ్మక్క సాగర్ బ్యారేజీ నిర్మాణం పూర్తయింది. బ్యారేజీ పూర్తిస్థాయి నీటిమట్టం +83 మీటర్ల వద్ద దీని నిల్వ సామర్థ్యం 6.94 టీఎంసీలు. కరువు ప్రభావిత, వెనుకబడిన, గిరిజన ప్రాంతాల సాగు, తాగునీటి అవసరాలకు గోదావరి జలాలను వినియోగించాలనేది ఈ ప్రాజెక్టు లక్ష్యం. ఛత్తీస్‌గఢ్‌లో భూసేకరణ, పరిహారం, పునరావాసానికి అవసరమైన నిధులను నిబంధనల ప్రకారం చెల్లించేందుకు తెలంగాణ ప్రభుత్వం సిద్ధంగా ఉందని ముఖ్యమంత్రి తెలిపారు. ప్రాజెక్టు నిర్మాణం పూర్తయిన నేపథ్యంలో ప్రజా ప్రయోజనాల దృష్ట్యా ఎన్ఓసీని త్వరగా జారీ చేయాలని కోరారు. మిగిలిన అనుమతుల ప్రక్రియను కూడా వేగవంతం చేయాలని ఈ సందర్భంగా విజ్ఞప్తి చేశారు.

పాకిస్థాన్‌తో దోస్తీ మళ్లీ మొదలా

మోదీ సర్కార్ నిర్ణయంపై కాంగ్రెస్ ఫైర్

- ఢిల్లీ వేదికగా జరిగే ఎస్సీఓ సదస్సుకు పాక్‌కు కేంద్రం ఆహ్వానం

- సదస్సుకు హాజరుకానున్నట్లు ప్రకటించిన పాక్ మంత్రి ముసాదిక్ మాలిక్



ఢిల్లీ: షాంఘై సహకార సంస్థ (ఎస్సీఓ) సదస్సుకు పాకిస్థాన్‌ను ఆహ్వానించడంపై దేశీయంగా తీవ్ర రాజకీయ దుమారం రేగింది. ఢిల్లీలోని పురానా ఖిలా వేదికగా నవంబర్ 20 నుంచి 22 వరకు జరగనున్న 'ఎస్సీఓ సివిలైజేషనల్ డైలాగ్' సదస్సులో పాల్గొనాలంటూ కేంద్ర ప్రభుత్వం పాకిస్థాన్‌కు ఆహ్వానం పంపింది. అందుకు ఆ దేశం అంగీకారం తెలిపింది. ఈ నేపథ్యంలో పాకిస్థాన్ ప్రేరేపిత ఉగ్రవాదంపై కేంద్ర ప్రభుత్వ వైఖరి ఏంటంటూ విపక్షాలు తీవ్రస్థాయిలో విరుచుకుపడుతున్నాయి.గత మే నెలలో 'ఆపరేషన్ సింధూర్' సైనిక చర్యల తర్వాత పాకిస్థాన్ మంత్రి స్థాయి ప్రతినిధికి భారత్ ఆహ్వానం పలకడం ఇదే తొలిసారి. దీంతో ఈ అంశం చర్చనీయాంశంగా మారింది. ఎస్సీఓ నియమావళి ప్రకారం అన్ని సభ్య దేశాలకూ ఆహ్వానాలు పంపినట్లే పాకిస్థాన్‌కూ పంపినట్లు అక్టోబర్ 28న కేంద్రం ప్రకటించింది. ఈ సదస్సుకు పాకిస్థాన్ వాతావరణ మార్పుల శాఖ మంత్రి ముసాదిక్ మాలిక్ హాజరవుతారని ఆ దేశ విదేశాంగ శాఖ వెల్లడించింది. ఎస్సీఓ వేదిక ద్వారా సాంస్కృతిక అవగాహన, నాగరికతల మధ్య చర్చలను పెంపొందించేందుకు కట్టుబడి ఉన్నామని పాక్ పేర్కొంది. కేంద్రం నిర్ణయంపై కాంగ్రెస్ పార్టీ తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేసింది. పహల్గామ్‌లోని బైసరన్‌లో మతం పేరుతో ప్రజలను లక్ష్యంగా చేసుకుని ఊచకోత కోసిన ఉగ్రదాడి తర్వాత ఇప్పటివరకు ఏం మారిందని పాకిస్థాన్‌కు ఆహ్వానం పంపారంటూ కాంగ్రెస్ ఎంపీ మనీష్ తివారి కేంద్రాన్ని నిలదీశారు. ఎస్సీఓ బహుళపక్ష వేదిక అయినప్పటికీ, భారీ ఉగ్రదాడి జరిగిన తర్వాత ప్రభుత్వ వైఖరిలో వచ్చిన మార్పు ఏంటో ప్రజలకు చెప్పాలని డిమాండ్ చేశారు. కేంద్ర విదేశాంగ శాఖ మాజీ మంత్రి సల్మాన్ ఖుర్షీద్ స్పందిస్తూ.. పాక్ విషయంలో ప్రభుత్వ విధానం ఏనాడూ స్పష్టంగా ఉండదని మండిపడ్డారు. ప్రభుత్వం ఏం చేయాలనుకుంటుందో స్పష్టం చేస్తేనే ప్రతిపక్షాలు తమ స్పందనను తెలియజేస్తాయని పేర్కొన్నారు. మరోవైపు విపక్షాల విమర్శలపై బీజేపీ నేత దిలీప్ ఘోష్ స్పందించారు. భారత్‌తో సంబంధాలను మెరుగుపరుచుకోవడం పాకిస్థాన్ ప్రయోజనాలకే మంచిదని హితవు పలికారు. ఉగ్రవాదాన్ని పెంచి పోషించిన పాక్‌లో ప్రస్తుతం శాంతిభద్రతలు పూర్తిగా క్షీణించాయన్నారు. అక్కడి ఉగ్రవాదులు పోలీస్ స్టేషన్లలోకి చొరబడి పోలీసులు, సైనికులను హతమారుస్తున్నారని తెలిపారు. దీంతో ప్రజలు దేశం విడిచి పారిపోతున్నారని ధ్వజమెత్తారు. సరిహద్దు ఉగ్రవాదం, టెర్రర్ ఫండింగ్‌పై ఎస్సీఓ సభ్యదేశాలన్నీ ద్వంద్వ ప్రమాణాలు వీడి ఉమ్మడిగా పోరాడాలని భారత్ ఎప్పటినుంచో స్పష్టం చేస్తోందని గుర్తుచేశారు. ఈ సదస్సుపై కేంద్ర సాంస్కృతిక శాఖ మంత్రి గజేంద్ర సింగ్ షెకావత్ మాట్లాడుతూ.. సదస్సుకు పాకిస్థాన్ హాజరవుతుందని ఆశిస్తున్నట్లు తెలిపారు. భారత్, పాక్‌ల సాంస్కృతిక, నాగరికతల వికాసం భిన్నమైనది కాదని, 1947 విభజనకు ముందు సమాంతరంగా సాగినందున ఈ విషయంలో భేదాభిప్రాయాలకు ఆస్కారం ఉండదనే అభిప్రాయం వ్యక్తం చేశారు. గత నెలలో ఇస్లామాబాద్‌లో జరిగిన ఎస్సీఓ సన్నాహక సమావేశానికి భారత్ తరఫున సమన్వయకర్త అలోక్ డిమ్రి హాజరయ్యారు.

మిక్సింగ్ లిక్కర్ గ్యాంగ్ పట్టివేత : ఇద్దరి అరెస్ట్

మిక్సింగ్ చేసిన మద్యం 10 బాటిల్లతో పాటు మరో 30 పైగా ఖాళీ బాటిల్ స్వాధీనం.బగ్గా డిస్టిలరీలో కొంతకాలంగా పని చేసి, అక్కడ పని మానివేసి క్యాబ్ డ్రైవర్ ముసుగులో మిక్సింగ్ లిక్కర్ అమ్మకాలు సాగిస్తూ సొమ్ము చేసుకుంటున్న ముఠాను గ్రేటర్ హైదరాబాద్ డిటిఎఫ్ టీం నరేందర్ సిబ్బంది కలిసి పట్టుకున్నారు. వివరాల్లోకి వెళితే... గత ఆరు నెలలుగా వంగలి అశోక్ (43) అనే వ్యక్తి బగ్గా. డిస్టలరీ మద్యం తయారీ పరిశ్రమలో లో పని మానివేసి క్యాబ్ డ్రైవర్ గా పని చేస్తున్నాడు. శంషాబాద్ లోని శాతం రాయి ప్రాంతంలో తన ఇంట్లో నే తక్కువ ధరలు కలిగిన చీప్ లిక్కర్ మద్యాన్ని ఖరీదైన మద్యం బాటిళ్లలో మిక్సింగ్ చేసి అమ్మకాలు జరుపుతున్నట్లు ఎక్సైజ్ విచారణలో వెల్లడయింది..మహమ్మద్ యాకూబ్ పాషా (29) అనే వ్యక్తికి చెందిన స్క్రాప్ దుకాణంలో ఖరీదైన మద్యం బాటిల్లను తీసుకొని వచ్చి వాటిని శుభ్రంగా కడిగి మూతలను తొలగించి అందులో రూ. 560 విలువచేసే డౌన్ టౌన్ అనే చీప్ లిక్కర్ను బాటిళ్లలో నింపుతూ అమ్మకాలు సాగిస్తున్నాడని గ్రేటర్ హైదరాబాద్ ఎక్సైజ్ సూపర్డెంట్ విజయ భాస్కర్ గౌడ్ తెలిపారు. చీప్ లిక్కర్ ను ఖరీదైన మద్యం సీసాలో పోసి అధిక ధరలకు అమ్ముతూ సొమ్ము చేసుకుంటున్నాడు. ఈ విషయాన్ని పసిగట్టిన కానిస్టేబుల్ ధనుంజయ్ సీఐ సమాచారం ఇవ్వడంతో అందరు కలిసి వెళ్లి దాడి చేసి అశోక్ ఇంట్లో పెద్ద మొత్తంలో మిక్సింగ్ బాటిల్లను మద్యాన్ని స్వాధీనం చేసుకున్నారు. శంషాబాద్ లోని శాతంబాయి ప్రాంతంలో తన ఇంట్లో దాడులు నిర్వహించగా 10 ఫుల్ బాటిల్లు మిక్సింగ్ చేసిన బాటిల్స్ తో పాటు మరో 30 పైగా ఖాళీ సీసాలను స్వాధీనం చేసుకున్నారు. మద్యం సీసాలను మహమ్మద్ యాకూబ్ పాషా 29 ఇయర్స్ క్యాబ్ దుకాణం నుంచి తీసుకు వస్తున్నట్లు తెలపడంతో అతన్ని కూడా అరెస్ట్ చేశారు.ఇలా తక్కువ ధర కలిగినటువంటి మద్యాన్ని ఖరీదైనటువంటి జాన్ వెల్స్ న్ జానీ వాకర్, దివార్స్, 100 పేపర్స్ లాంటి ఖరీదైన బాటిల్లో తక్కువ ధర కలిగిన మద్యాన్ని నింపి అమ్మకాలు సాగిస్తున్నారు. ఇలా చీప్ లిక్కర్ ను మిక్సింగ్ చేసి మద్యం బాటిలను స్థానికంగా ఉన్న ఒక పదిమందికి అమ్మకాలు సాగిస్తున్నట్లుగా ఎక్సైజ్ పోలీసులు గుర్తించారు వారిని కూడా అదువులోకి తీసుకోవాలని విచారించనున్నట్లు అధికారులు తెలిపారు.

పేదల కన్నీళ్లు తుడవడమే ప్రజాపాలన ప్రభుత్వ లక్ష్యం : మంత్రి వివేక్ వెంకటస్వామి

మందమర్రి:గత పదేళ్ల నిర్లక్ష్యానికి ప్రజాపాలన ప్రభుత్వం సమాధానం చెబుతోందని, పేదల సంక్షేమం, ఆత్మగౌరవంతో కూడిన జీవనమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని రాష్ట్ర కార్మిక, గనుల, ఉపాధి శాఖ మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి అన్నారు.మంచిర్యాల జిల్లా మందమర్రి మండలం గద్దెరాగడిలోని ఎన్‌వీఆర్ గార్డెన్‌లో క్యాతనపల్లి, మందమర్రి మున్సిపాలిటీలు, మందమర్రి మండల పరిధిలోని లబ్ధిదారులకు చేయూత పెన్షన్ మంజూరు పత్రాల పంపిణీ కార్యక్రమానికి మంత్రి ముఖ్య అతిథిగా హాజరై లబ్ధిదారులకు మంజూరు పత్రాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్, అదనపు కలెక్టర్ చంద్రయ్య, జిల్లా అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా నాలుగు లక్షలకు పైగా కొత్త పెన్షన్లు అందిస్తున్నామని తెలిపారు. గత బీఆర్ఎస్ పదేళ్ల పాలనలో నిరుపేదలకు రేషన్ కార్డులు, పెన్షన్లు మంజూరు చేయలేదని విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత పేదల కన్నీళ్లు తుడిచే ప్రయత్నం చేస్తోందని, సన్నబియ్యం, ఇందిరమ్మ ఇళ్లు, గృహజ్యోతి వంటి పథకాలతో పేదల జీవితాల్లో మార్పు



తీసుకొస్తోందని పేర్కొన్నారు.పెన్షన్ అనేది కేవలం ఆర్థిక సహాయం మాత్రమే కాదని, వృద్ధులు, వితంతువులు, దివ్యాంగులు ఇతరులపై ఆధారపడకుండా ఆత్మగౌరవంతో జీవించేందుకు ప్రభుత్వం అందిస్తున్న భరోసా అని వివరించారు. పార్టీలు చూడకుండా పేదరికాన్ని మాత్రమే ప్రామాణికంగా తీసుకుని సంక్షేమ పథకాలు అందిస్తున్నామని చెప్పారు.రాష్ట్రంలో 20 లక్షల మంది విద్యార్థులకు బ్రేక్‌ఫాస్ట్ అందిస్తున్నామని, దీపావళి నాటికి రెండు లక్షల ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం పూర్తిచేశామని, రానున్న మూడేళ్లలో మరో రెండు లక్షల ఇళ్ల నిర్మాణం చేపట్టడమే ప్రభుత్వ లక్ష్యమని తెలిపారు.

మురసుతో నీటి కష్టాలకు చెక్...

గుంటూరు, : మురసు తుఫానుతో రాష్ట్రంలో రాయలసీమ, పల్నాడు జిల్లాలలో నీటి లోటు తీరే పరిస్థితి కనిపిస్తోంది. నెల్లూరు సమీపంలో తీరందాటనున్న మురసు కారణంగా దక్షిణకోస్తా, రాయలసీమల్లో విస్తారంగా వర్షాలు కురుస్తాయని అధికారులు అంచనా వేస్తున్నారు. పల్నాడు జిల్లాలో 30 సెంటీమీటర్లు, ప్రకాశంలో 24, మార్కాపురంలో 19, కృష్ణా, గుంటూరు జిల్లాల్లో 9 సెంటీమీటర్ల వరకు వర్షపాతం నమోదయ్యే అవకాశం ఉందని భావిస్తున్నారు. అదేవిధంగా ఏలూరులో 9 సెం.మీ., నెల్లూరులో 9 సెం.మీ. మేర వర్షాలు కురిసే సూచనలు ఉన్నాయన్నారు. భారీ వర్షాల కారణంగా నాగార్జునసాగర్, పులిచింతల ప్రాజెక్టులకు 30 టీఎంసీల నుంచి 50 టీఎంసీల వరకు నీటి ప్రవాహాలు రావచ్చని అంచనా వేస్తున్నారు. పులిచింతలలో 18 టీఎంసీల మేర ఫ్లడ్ కుషన్ అందుబాటులో ఉండగా, నాగార్జునసాగర్‌కు కూడా భారీగా ప్రవాహాలను తట్టుకునే పరిస్థితి ఉందని చెబుతున్నారు. గుండ్లకమ్మ ప్రాజెక్టుకు 1.5 లక్షల క్యూసెక్కుల వరకు ఇన్‌ఫ్లో రావచ్చని అంచనా వేస్తున్నారు. ఇక తుఫాను హెచ్చరికలు, భారీ వరదలపై అంచనాలతో అధికారులను ముఖ్యమంత్రి చంద్రబాబు అప్రమత్తం చేశారు. తుఫాన్ నేపథ్యంలో ఢిల్లీ పర్యటనను రద్దు చేసుకున్న సీఎం చంద్రబాబు సోమవారం ఉదయం నుంచి సెక్రటేరియట్ లో రియల్ టైమ్ గవర్నెన్స్ సొసైటీలో తిష్ట వేశారు. అధికారులతో ఎప్పటికప్పుడు సమీక్షిస్తూ తగిన సూచనలు జారీ చేస్తున్నారు. భారీ వర్షాలు కురిసే ప్రాంతాల్లో డ్రెయిన్లను ముందుగానే శుభ్రం చేయాలని, వాగులు, వంకలు పొంగి ప్రవహించే ప్రాంతాల్లో అప్రమత్తంగా ఉండాలని సీఎం ఆదేశించారు. గుంటూరు, బాపట్ల, పల్నాడు, ప్రకాశం, నెల్లూరు, మార్కాపురం జిల్లాల్లో వర్షపాతం లోటు ఉన్నందున చెరువులు, రిజర్వాయర్‌లను నింపాలని సూచించారు. అర్నాబ్ కంటే తక్కువ ప్రభావం కోస్తాంధ్ర తీరంపై మురసు తుఫాను ప్రభావం తక్కువగానే ఉండే అవకాశం ఉందని ముఖ్యమంత్రి చంద్రబాబుకు అధికారులు తెలిపారు. అర్నబ్ తుఫానుతో పోలిస్తే గాలులు, వర్ష తీవ్రత కూడా తక్కువగానే ఉన్నట్లు అంచనాలు ఉన్నాయని వివరించారు. సచివాలయంలోని ఆర్టీజీఎస్ కేంద్రం నుంచి ఉన్నతాధికారులు, జిల్లా కలెక్టర్లతో ముఖ్యమంత్రి సమీక్ష నిర్వహించారు. దక్షిణ కోస్తాంధ్ర, రాయలసీమ జిల్లాల్లో మోస్తరు నుంచి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున యంత్రాంగం పూర్తి అప్రమత్తంగా ఉండాలని ముఖ్యమంత్రి చంద్రబాబు ఆదేశించారు. తుపాను ప్రభావంతో వచ్చే వర్షాలను సమర్థంగా వినియోగించుకుని చెరువులు, రిజర్వాయర్‌లను నింపాలని సూచించారు. ఎక్కడా ప్రాణ, ఆస్తి నష్టం జరగకుండా పటిష్ట చర్యలు తీసుకోవాలన్నారు. మురసు తుఫాను గాలుల ప్రభావం దక్షిణ కోస్తా, రాయలసీమ జిల్లాల్లోని సుమారు 8 వేల విద్యుత్ స్తంభాలపై పడే అవకాశం ఉందని అధికారులు అంచనా వేశారు. విద్యుత్ పునరుద్ధరణ కోసం చెన్నై నుంచి మరో వెయ్యి మంది సిబ్బంది వస్తున్నారని, వారిని నెల్లూరు, ప్రకాశం సహా వివిధ జిల్లాల్లో వినియోగించాలని సీఎం సూచించారు. చెరువులకు గండ్లు పడకుండా చర్యలు మురసు తుఫాను ప్రభావం ఉన్న 6 జిల్లాల పరిధిలోని 6,800 చెరువుల భద్రతపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. సాగునీటి సంఘాలను క్రియాశీలం చేసి ప్రజల భాగస్వామ్యంతో చెరువుల పరిస్థితిని పర్యవేక్షించాలన్నారు. జలధార కార్యక్రమం కింద చేపట్టిన పనులను వినియోగించుకోవాలని, ఎక్కడా చెరువులకు గండ్లు పడకుండా చూడాలని స్పష్టం చేశారు. డ్రెయిన్లలో పూడిక కారణంగా పంటలు ముంపునకు గురికాకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని సూచించారు. తుపాను ప్రభావిత జిల్లాల్లో గర్భిణులను ముందుగానే ఆసుపత్రుల్లో చేర్పించాలని సీఎం ఆదేశించారు. ఇప్పటికే 3,066 మంది గర్భిణీలను తరలిస్తున్నట్లు అధికారులు తెలిపారు. కచ్చా ఇళ్లలో నివసించే వారిని పునరావాస కేంద్రాలకు తరలించాలని, అవసరమైన నిత్యావసర వస్తువులను సిద్ధంగా ఉంచాలని సూచించారు. ఎన్డీఆర్ఎఫ్, ఎన్డీఆర్ఎఫ్ బృందాలను అవసరాన్ని బట్టి మోహరించాలన్నారు.

వంద శాతం లక్ష్యంతో జనసేన

ఒంగోలు: ఏపీలో రెండో విడత పట్టణ స్థానిక సంస్థల ఎన్నికల రాజకీయం ఊపందుకుంది. నాలుగు కార్పొరేషన్లు, 19 మున్సిపాలిటీలు, నగర పంచాయతీల్లో ఎన్నికలకు సర్వం సిద్ధం అయింది. ఇప్పటికే పొలిటికల్ పార్టీలు క్యాండిడేట్స్‌ను అనౌన్స్ చేసి క్యాంపెయిన్‌లో జోరు పెంచుతున్నాయి. ఎస్పెషల్‌గా ఫస్ట్ ఫేజ్‌లో పురపోరలో వచ్చిన ఫలితాల్లో కూటమిలో జోరు ఎక్కువగా కనిపిస్తోంది. జనసేన పార్టీ ఇప్పుడు జరుగుతున్న మున్సిపల్ ఎన్నికలను ప్రతిష్ఠాత్మకంగా తీసుకుంటుంది.ఇప్పటికే తొలి విడతలో మంచి ఫలితాలు సాధించిన ఆ పార్టీ..రెండో విడతలోనూ అదే జోరును కొనసాగించాలని భావిస్తోంది. ఇందులో భాగంగా మేయర్, మున్సిపల్ చైర్మన్ పదవులకు అభ్యర్థులను ఖరారు చేశారు ఆ పార్టీ అధినేత, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్. స్థానిక రాజకీయ పరిస్థితులు, పార్టీ బలాబలాలను పరిగణనలోకి తీసుకొని క్యాండిడేట్స్‌ను సెలెక్ట్ చేసిన పవన్..కూటమిలో టీడీపీ, బీజేపీ కోఆర్డినేషన్‌పై పార్టీ నేతలకు డైరెక్షన్స్ ఇచ్చారట.ఏపీలో కూటమిలో రెండో బలమైన మిత్రపక్షంగా ఉన్న జనసేనకు పొత్తులో భాగంగా నాలుగు మేయర్ పదవులతో పాటు 21 మున్సిపల్, నగర పంచాయతీ ఛైర్మన్ పదవులు దక్కాయి. అయితే కొన్ని అనివార్య కారణాలు, న్యాయపరమైన ఇబ్బందులతో కొన్ని కార్పొరేషన్లు, మున్సిపాలిటీలకు ఎన్నికలు జరగలేదు. అందులో జనసేనకు కేటాయించిన నాలిగింటిలో రెండు కార్పొరేషన్లతో 3 మున్సిపాలిటీలు ఉన్నాయి. శ్రీకాకుళం మేయర్ అభ్యర్థిగా డాక్టర్ దానేటి రాధారాణి, కాకినాడ మేయర్ అభ్యర్థిగా ఆకుల భవాని పేర్లు ఖరారు చేశారు. అలాగే రాజాం మున్సిపల్ చైర్‌పర్సన్ అభ్యర్థిగా బనిశెట్టి సౌజన్య లత, భీమవరం మున్సిపల్ చైర్‌పర్సన్ అభ్యర్థిగా డాక్టర్ చుండూరి మల్లేశ్వరి, తాడేపల్లిగూడెం చైర్మన్ అభ్యర్థిగా పాలూరు వెంకటేశ్వరరావు పేర్లను ఎంపిక చేశారు పవన్.మ్యాప్‌లు చూడండిమొదటి దశలో జనసేన పోటీ చేసిన 15 మున్సిపాలిటీలు, 3 నగర పంచాయతీల చైర్మన్ స్థానాలన్నింటిలో ఘన విజయం సాధించింది. పిఠాపురం, గొల్లప్రోలు, తుని, నిడదవోలు, నరసాపురం, పెడన, తిరువూరు, చిలకలూరిపేట, సాలూరు, అమలాపురం, సామర్లకోట మున్సిపాలిటీల్లో జెండా ఎగరవేసింది ఆ పార్టీ. విజయవాడ, ఏలూరు మేయర్ పీఠాలను కూడా స్వాధీనం చేసుకుంది. దీంతో రెండో విడతలో కూడా సెంట్ పర్సెంట్ విజయాలను దక్కించుకోవాలని జనసేన వ్యూహ రచన చేస్తోంది.తొలి విడత ఎన్నికల్లో జనసేనకు అనుకూలమైన ఫలితాలు రావడం పార్టీ



నాయకత్వంలో ఉత్సాహాన్ని పెంచింది. ఆ దశలో పోటీ చేసిన 15 మున్సిపాలిటీలు, మూడు నగర పంచాయతీల చైర్మన్ స్థానాలను పార్టీ గెలుచుకుని ఫుల్ జోష్‌లో ఉంది. పట్టణ ప్రాంతాల్లో తమ పార్టీకి ప్రజాదరణ పెరుగుతోందని జనసేన నాయకులు అంచనా వేస్తున్నారట. అయితే రెండో విడతలో పరిస్థితులు ఎలా ఉంటాయన్నది ఆసక్తికరంగా మారింది. స్థానికంగా అభ్యర్థుల ఎంపిక, కూటమి పార్టీల మధ్య సమన్వయం, ఓటర్ల మద్దతు ఫలితాలను ప్రభావితం చేయనున్నాయి.కేవలం అభ్యర్థులను ప్రకటించడమే కాకుండా, క్షేత్రస్థాయిలో టీడీపీ, బీజేపీ శ్రేణులను సమన్వయం చేసుకోవడం, ప్రజలు ఆకట్టుకోవడం సవాల్‌గా చెబుతున్నారు. అయితే కాకినాడలో జనసేనకు అనుకూలంగానే ఉన్నా..20ఏళ్ల తర్వాత జరుగుతున్న సిక్కోలు కార్పొరేషన్‌లోనే ఎలాంటి సీన్ ఉండబోతుందనే చర్చ జరుగుతోంది. అక్కడ వైసీపీ టీడీపీ నుంచి మాజీ ఎమ్మెల్యే గుండలక్ష్మిని అభ్యర్థిగా పెడుతుంది. సేమ్‌టైమ్ మాజీమంత్రి ధర్మాన సిక్కోలు మేయర్ ఎన్నికలకు అత్యంత ప్రతిష్టాత్మకంగా తీసుకొని పనిచేస్తున్నారు. శ్రీకాకుళంలో బలమైన అనుచర వర్గం, ఫాలోయింగ్ ఉన్న గుండలక్ష్మిని పార్టీలోకి చేర్చుకొని కూటమికి సవాల్ విసురుతోంది వైసీపీ.మరోవైపు మేయర్ పీఠం ఆశించి నిరాశపడ్డ తెలుగు తమ్ముళ్లు జనసేన అభ్యర్థి విజయానికి ఎంతవరకు సహకరిస్తారన్నది కూడా బిగ్ క్వశ్చన్‌గా మారిందట. అయితే జిల్లా మంత్రులు, జనసేన కోఆర్డినేటర్లు..సిక్కోలు కార్పొరేషన్‌పై జెండా ఎగరవేసేందుకు అన్ని ప్రయత్నాలు చేస్తున్నట్లు టాక్. ఈ నెల 26న జరగనున్న రెండో దశ పురపోరుకు జనసేన రాజకీయ బలానికి మరో పరీక్షగా నిలవనుందనే చర్చ జరుగుతుంది. ఫస్ట్ ఫేజ్ రిజల్ట్‌లాగే అదే స్ట్రైక్ రేటును కొనసాగించి రెండో దశలోనూ మెరుగైన ఫలితాలు సాధిస్తుందా.? లేదా అన్నది.? పొలిటికల్ ఇంట్రెస్టింగ్‌గా మారింది.

సమ్మిట్ తో ఏ జిల్లాకు ఎంత పెట్టుబడులు

తిరుపతి, ,ఆంధ్రప్రదేశ్‌లో పారిశ్రామిక రంగానికి కొత్త ఊపు వచ్చింది. విశాఖపట్నం వేదికగా రెండు రోజుల పాటు జరిగిన సీఐఐ సమ్మిట్‌లో భారీ పెట్టుబడుల ఒప్పందాలు కుదిరాయి. దేశ, విదేశాలకు చెందిన దిగ్గజ కంపెనీలు ఏపీలో పరిశ్రమలు పెట్టేందుకు ముందుకొచ్చాయి. క్లీన్ ఎనర్జీ నుంచి డేటా సెంటర్ల వరకు.. తయారీ రంగం నుంచి పర్యాటకం వరకు అన్ని రంగాల్లో పెట్టుబడులకు మార్గం సుగమమైంది. ఈ సమ్మిట్‌లో మొత్తం 303 అవగాహన ఒప్పందాలు కుదిరాయి. వీటి ద్వారా రాష్ట్రానికి రూ. 9.89 లక్షల కోట్ల పెట్టుబడులు రానున్నాయని సీఎం చంద్రబాబు ప్రకటించారు. ఈ ఒప్పందాల ద్వారా భారీగా ఉద్యోగ అవకాశాలు కూడా అందుబాటులోకి రానున్నాయని వెల్లడించారు.మ్యాప్‌లు చూడండి

ఏ జిల్లాలో ఏ కంపెనీ.. ఎంత పెట్టుబడి పెడుతుంది..?

? రిలయన్స్ ఇండస్ట్రీస్ (ఆర్ఐఎల్) తూర్పు గోదావరి జిల్లాలో రూ.2,73,00 కోట్లు పెట్టుబడి పెడుతుంది. సంప్రదాయ తయారీ రంగంలో ఈ పెట్టుబడులు ఉండనున్నాయి.

? గ్రీన్‌కో సంస్థ రూ.45,000 కోట్ల పెట్టుబడులతో వివిధ జిల్లాల్లో పునరుత్పాదక ఇంధన ప్రాజెక్టులను చేపట్టనుంది.

? క్లీన్‌మాక్స్ సంస్థ రూ.41,000 కోట్ల పెట్టుబడులతో వివిధ జిల్లాల్లో పునరుత్పాదక ఇంధన ప్రాజెక్టులను ఏర్పాటు చేయనుంది.

? మెఘా ఇంజినీరింగ్ సంస్థ కృష్ణా జిల్లాలో రూ.36,000 కోట్ల పెట్టుబడులు పెట్టనుంది.

? కియా ఇండియా శ్రీ సత్యసాయి జిల్లా పెనుకొండలో రూ.18,878 కోట్ల పెట్టుబడులతో ఆటోమొబైల్, ఎలక్ట్రిక్ వాహనాల రంగంలో కార్యకలాపాలను విస్తరించనుంది.

? రెడ్డి మెటలర్జికల్ ఇండస్ట్రీస్ శ్రీకాకుళం జిల్లాలో రూ.18,500 కోట్ల పెట్టుబడులు పెట్టనుంది.

? జేఎస్‌డబ్ల్యూ గ్రూప్ వైఎస్సార్ కడప జిల్లాలో రూ.15,000 కోట్లతో తయారీ రంగంలో ప్రాజెక్టును చేపట్టనుంది.

? వారీ క్లీన్ ఎనర్జీ సంస్థ వివిధ జిల్లాల్లో రూ.15,000 కోట్ల



పెట్టుబడులతో పునరుత్పాదక ఇంధన రంగంలో ప్రాజెక్టులు ఏర్పాటు చేయనుంది.

? గెయిల్ సంస్థ తీరప్రాంత జిల్లాల్లో రూ.13,500 కోట్ల పెట్టుబడులతో కెమికల్స్, పెట్రోకెమికల్స్ రంగంలో ముందుకెళ్లనుంది.

? ఫాబ్రిక్ ప్రైవేట్ లిమిటెడ్ రూ.4,300 కోట్ల పెట్టుబడులతో అనంతపురం, విశాఖ ప్రాంతాల్లో ఎలక్ట్రానిక్స్, సెమికండక్టర్ల రంగంలో ప్రాజెక్టులు చేపట్టనుంది.

? మాగ్నటిక్ ప్రైవేట్ లిమిటెడ్ నెల్లూరు జిల్లాలో రూ.3,000 కోట్ల పెట్టుబడులతో తయారీ రంగంలో కార్యకలాపాలు చేపట్టనుంది.

? ఎస్ఎల్ఎన్ కాఫీ సంస్థ నెల్లూరులో రూ.2,500 కోట్ల పెట్టుబడులతో ఫుడ్ ప్రాసెసింగ్ రంగంలో ప్రాజెక్టును ఏర్పాటు చేయనుంది.

? ఎస్ఎంఎస్ సిరామిక్స్ గ్రూప్ తిరుపతి జిల్లాలో రూ.1,800 కోట్ల పెట్టుబడులతో తయారీ రంగంలోకి రానుంది.

? ఆస్ట్రాటెక్ స్పేస్ టెక్నాలజీస్ శ్రీ సత్యసాయి జిల్లా తిమ్మసముద్రం ప్రాంతంలో రూ.800 కోట్ల పెట్టుబడులతో ఏరోస్పేస్, రక్షణ రంగానికి సంబంధించిన ప్రాజెక్టును చేపట్టనుంది.

? వజ్రశక్తి వెంచర్స్ నెల్లూరు జిల్లాలో రూ.500 కోట్ల వ్యయంతో ఏరోస్పేస్ అండ్ డిఫెన్స్ లో పెట్టుబడులు పెట్టనుంది.

? శ్రీ వసుధ ఫుడ్స్ అనంతపురం జిల్లాలో రూ.400 కోట్లతో ఫుడ్ ప్రాసెసింగ్ లో పెట్టుబడులు పెట్టనుంది.

టీడీపీ తమ్ముళ్లలో బయటపడుతున్న అసంతృప్తి

కాకినాడ : ఆంధ్రప్రదేశ్‌లో టీడీపీ నాయకత్వంపై క్యాడర్ అంత సంతృప్తికరంగా లేరు. ఇటీవల జరిగిన జరిగిన పట్టణ స్థానిక సంస్థలు, ఎంపీటీసీ, జెడ్పీటీసీ ఎన్నికల సందర్భంగా ఎన్డీఏ కూటమి భారీ విజయం సాధించినప్పటికీ, సీట్ల సర్దుబాటు మరియు స్థానిక నాయకత్వ నిర్ణయాలపై తెలుగుదేశం పార్టీ క్యాడర్‌లో పలుచోట్ల అసంతృప్తి వ్యక్తమైంది. కూటమి ధర్మం పేరుతో మిత్రపక్షాలకు సీట్లు కేటాయించడంపై క్షేత్రస్థాయి శ్రేణులు, ఆశావహులు తమ అసహనాన్ని వెళ్లగక్కారు. పార్టీ నుంచి కష్టపడిన తమకు ఎలాంటి పదవులు ఇవ్వకుండా, టీడీపీ కార్యకర్త జెండా వదలకుండా పనిచేస్తాడని చంద్రబాబు కితాబు ఇవ్వడాన్ని కొందరు సోషల్ మీడియా వేదికగా తప్పుపడుతున్నారు. అధికారంలో ఉన్నప్పుడు ఒకలా, లేనప్పుడు మరొకలా వ్యవహరించడం ఈ నాయకత్వానికి పరిపాటిగా మారిందని, సీటు దక్కకపోతే రెబల్స్ గా పోటీ చేస్తే తిరిగి పార్టీలోకి చేర్చుకోలేదని చంద్రబాబు చెప్పడంపై కూడా కార్యకర్తలు అభ్యంతరం వ్యక్తం చేస్తున్నారు.ఎన్నికల సమాచారం చూడండికూటమి సీట్ల పంపకాలపై అసంతృప్తిగా క్యాడర్ లో నెలకొంది. రాష్ట్రవ్యాప్తంగా పట్టణ స్థానిక సంస్థల్లో టీడీపీ 89, జనసేన 25, బీజేపీ 9 స్థానాల్లో పోటీ చేసేలా సీట్ల పంపకాలు జరిగాయి. అయితే, రెండు దశాబ్దాలుగా కోర్టు కేసులతో పోరాడి ఎన్నికలకు సిద్ధం చేసిన రాజాం మున్సిపల్ చైర్‌పర్సన్ స్థానాన్ని జనసేనకు కేటాయించడంపై స్థానిక టీడీపీ నేతలు ఎమ్మెల్యే కొండ్రు మురళీమోహన్‌కు వినతిపత్రం ఇచ్చి తమ అసంతృప్తిని అధిష్టానానికి తెలియజేశారు. తమ అభిప్రాయాలను తీసుకోకుండా, స్థానిక సంస్థల నాయకత్వం మనసులో ఉన్నది తెలుసుకోకుండా, కనీసం ఎమ్మెల్యేలను కూడా భాగస్వామ్యులుగా చేయకుండా నిర్ణయం తీసుకోవడం ఏంటని కొందరు సూటిగా ప్రశ్నిస్తున్నారు. అధికారంలోకి వచ్చినప్పుడల్లా తమను పదవులకు దూరం చేయడం, అధికారం కోల్పోయిన తర్వాత మీ తర్వాతే ఎవరైనా అని ప్రకటనలు చేయడం షరా మామూలుగా మారిందని



సోషల్ మీడియాలో క్యాడర్ చేస్తున్న కామెంట్స్ వైరల్ గా మారాయి.రెబల్స్‌పై అధిష్టానం వేటు వేయడాన్ని కూడా తప్పుపడుతున్నారు. టికెట్లు దక్కని ఆశావహులు పార్టీ ఆదేశాలను ధిక్కరించి స్వతంత్ర అభ్యర్థులుగా బరిలోకి దిగితే తప్పేంటని ప్రశ్నిస్తున్నారు. పలు జిల్లాలకు చెందిన 11 మందికి పైగా నేతలను టీడీపీ సస్పెండ్ చేసిందని, విజయనగరం, కృష్ణా, ఆలూరు, జెడి నెల్లూరు తదితర నియోజకవర్గాల్లో పార్టీ వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడ్డారనే కారణంతో ఈ చర్యలు తీసుకుంటే కార్యకర్తలకు ఏం సందేశం ఇవ్వగలరని వారు ప్రశ్నిస్తున్నారు. నియోజకవర్గాల్లో వర్గ విభేదాలు. స్థానిక సంస్థల ఎన్నికల టికెట్ల కేటాయింపు మరియు సమన్వయకర్తల నియామకం విషయంలో అన్నమయ్య జిల్లా రాజంపేట వంటి నియోజకవర్గాల్లో టీడీపీ నాయకుల మధ్య అంతర్గత విభేదాలు, వర్గ పోరు బహిర్గతమైన విషయాన్ని గుర్తించలేదని, కార్యకర్తలకు మాత్రం అన్యాయం చేస్తున్నారని అన్నారు. ఎన్నికల సమాచారం చూడండిరాబోయే పంచాయతీ ఎన్నికల్లోనూ మిత్రపక్షాలకు సీట్లు ఇలాగే పంచుకుంటూ పోతే సాధారణ ఎన్నికలకు మనసుపెట్టి పనిచేసెదవరని వారు ప్రశ్నిస్తున్నారు. ఈ ప్రశ్నలకు చంద్రబాబు మాత్రమే సమాధానమివ్వాలని కోరుతున్నారు.

విజయసాయిరెడ్డి రాజకీయ పార్టీ.. వైసిపికి నష్టమేనా..

నెల్లూరు, : వైసిపి మాజీ నాయకుడు.. విజయసాయిరెడ్డి తన కొత్త పార్టీని ప్రకటించారు. పరివర్తన రాజనీతి పార్టీ అంటూ దానికి పేరు పెట్టారు. జెండాను కూడా ఆవిష్కరించారు. దేశభక్తి.. ప్రజల సంక్షేమం.. ఆంధ్రప్రదేశ్ ప్రయోజనాల పరిరక్షణ తమ ప్రధాన లక్ష్యాలని ఆయన ప్రకటించారు.వైసిపి నుంచి నాయకులు బయటికి వస్తారా.. ఇది ఈ పార్టీకి సంబంధించిన కీలకమైన అంశం. విజయసాయిరెడ్డి ఒకప్పుడు వైసీపీలో కీలక నాయకుడు. జగన్ కు అత్యంత సన్నిహితుడు. పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శిగా.. పార్లమెంటు వ్యవహారాలలో కీలకపాత్ర పోషించారు. గత ఎడాది జనవరిలో రాజకీయాలనుంచి తప్పుకుంటున్నట్టు ప్రకటించారు. ఇప్పుడు కొత్త పార్టీని ప్రకటించారు.కొత్త పార్టీ ప్రకటించిన విజయ సాయి రెడ్డికి వైసీపీలో ఉన్న పాత పరిచయాలు ఉపయోగపడే అవకాశం ఉంది. ముఖ్యంగా పార్టీలో ప్రాధాన్యం కోల్పోయిన నాయకులు.. జగన్ నాయకత్వం మీద అసంతృప్తితో ఉన్న నాయకులు.. రాజకీయంగా కొత్త వేదిక కోసం ఎదురుచూస్తున్న యువ నాయకులు విజయసాయి రెడ్డికి ఉపయోగపడే అవకాశం ఉంది.విజయసాయిరెడ్డి తన పార్టీని కేవలం వైసీపీకి ప్రత్యామ్నాయంగా కాకుండా టిడిపి.. వైసిపి.. జనసేనకు భిన్నమైన రాజకీయ వేదికగా పరిచయం చేశారు. ఈ ప్రకారం ఆయన మూడు పార్టీలకు బయట ఉన్న ఓటర్లను ఆకర్షించడమే లక్ష్యంగా పెట్టుకున్నారు. విజయసాయి రెడ్డి ప్రకటించిన ప్రతిపాదనలలో కొన్ని ఆసక్తికరమైన అంశాలు ఉన్నాయి. 25 నుంచి 40 సంవత్సరాల వయసు ఉన్న యువతకు 66% టికెట్లు ఇస్తారు. నిత్యావసర వస్తువుల ధరలను తగ్గిస్తారు. సౌర విద్యుత్ ద్వారా ఉచిత విద్యుత్ అందిస్తారు.



ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేస్తారు. నిరుద్యోగ గ్రాడ్యుయేట్లకు భృతి కల్పిస్తారు. ఇవి ఆయన గతంలో ప్రకటించిన ప్రతిపాదనలు.విజయసాయిరెడ్డికి నెల్లూరు ప్రాంతంలో పాటు ఉత్తరాంధ్రలో రాజకీయ పరిచయాలు ఉన్నాయి. జగన్ తో సుదీర్ఘకాలం పనిచేసిన నాయకుడు ఇప్పుడు రాజకీయ వేదిక ఏర్పాటు చేయడం ఏపీ రాజకీయాలలో సంచలన పరిణామం లాగా మారింది. ఇది వైసిపి రాజకీయాల్లో ఎలాంటి మార్పులకు దారితీస్తుందో చూడాలి. 2029 అసెంబ్లీ ఎన్నికలకు ముందే పార్టీ సంస్థ గతంగా బలపడాలి. అభ్యర్థులను సిద్ధం చేసుకోవాలి. ప్రజల్లోకి తన విధానాలను తీసుకెళ్లాలి. ఇవన్నీ కూడా విజయసాయిరెడ్డి ముందు ఉన్న లక్ష్యాలు.విజయసాయి రెడ్డి పార్టీ పెట్టడం రాజకీయంగా కీలక పరిణామం. కానీ పార్టీ ఆవిర్భావ సభలో కనిపించే జనసమూహం కంటే.. ఆ తర్వాత గ్రామాలలో ఏర్పడే పార్టీ కమిటీలు.. చేరే నాయకులు.. ప్రజా సమస్యలపై చేసే పోరాటాలు.. వంటివి ఆ పార్టీ భవిష్యత్తును నిర్ణయిస్తాయి.

ఏపీలో పెరుగుతున్న అవకాశాలు...



విజయవాడ, : తలసరి ఆదాయంలో 13వ ర్యాంక్.. ప్రజలకు సమాన అవకాశాలు కల్పించడంలో రెండో ర్యాంక్. అందుబాటులో ఉన్న వనరులతోనే అద్భుత ఫలితాలు సాధించిన ఆంధ్రప్రదేశ్. అభివృద్ధి అంటే సంపద సృష్టించడం మాత్రమే కాదు.. ఆ సంపదతో ప్రజల జీవితాల్లో మార్పు తీసుకురావడమని నిరూపిస్తున్న ఏపీ పాలనా నమూనాకు జాతీయ స్థాయిలో గుర్తింపు లభించింది.రాష్ట్ర విభజన తర్వాత ఆంధ్రప్రదేశ్ ఎదుర్కొంటున్న సవాళ్లు అన్నీఇన్నీ కావు. రాజధాని నుంచి మౌలిక సదుపాయాల వరకు ఎన్నో అంశాల్లో కొత్తగా నిర్మాణం చేపట్టాల్సిన పరిస్థితి. మరోవైపు ఆర్థిక పరిమితులు, పెరుగుతున్న ప్రజల అవసరాలు, సంక్షేమ పథకాల అమలు.. ఇలా అనేక బాధ్యతలు ప్రభుత్వంపై ఉన్నాయి. ఇలాంటి పరిస్థితుల్లో ఒక రాష్ట్రం అభివృద్ధి పథంలో ఎంతవరకు ముందుకు వెళ్లగలదు? ప్రజలకు ఎలాంటి అవకాశాలు కల్పించగలదు? అన్న ప్రశ్నలకు ఆంధ్రప్రదేశ్ తన ర్యాంకుతో సమాధానం చెప్పింది.దేశంలో ప్రజలకు సమాన అవకాశాలు కల్పించడంలో ఆంధ్రప్రదేశ్ రెండో స్థానాన్ని సాధించింది. ఓపీ జిందాల్ గ్లోబల్ యూనివర్సిటీకి చెందిన సెంటర్ ఫర్ న్యూ ఎకనామిక్స్ స్టడీస్ విడుదల చేసిన 'యాక్సెస్ ఈక్వాలిటీ ఇండెక్స్ 2026'లో ఏపీ 0.66 స్కోరుతో ఈ ఘనత సాధించింది. 0.68 స్కోరుతో గోవా మొదటి స్థానంలో ఉండగా, పెద్ద రాష్ట్రాల జాబితాలో మాత్రం ఆంధ్రప్రదేశ్ అగ్రస్థానంలో నిలవడం ప్రత్యేకత.ఈ నివేదికలో అందరినీ ఆకర్షిస్తున్న అంశం మరొకటి ఉంది. తలసరి ఆదాయంలో ఆంధ్రప్రదేశ్ దేశంలో 13వ స్థానంలో ఉంది. కానీ ప్రజలకు విద్య, వైద్యం, భద్రత, మౌలిక సదుపాయాలు వంటి అవకాశాలు కల్పించడంలో మాత్రం రెండో స్థానానికి చేరుకుంది. రాష్ట్ర ఆర్థిక స్థాయిని పరిగణనలోకి తీసుకుంటే ఏపీకి 0.51 స్కోరు మాత్రమే రావాల్సి ఉండగా, ఏకంగా 0.66 స్కోరు సాధించింది.అంటే రాష్ట్రానికి అందుబాటులో ఉన్న వనరులతోనే ప్రజలకు మెరుగైన సేవలు అందించడంలో గణనీయమైన వనితీరు కనబరిచిందన్నమాట. సంపద ఎంత ఉందన్నది మాత్రమే కాదు.. ఉన్న సంపదను ప్రజల కోసం ఎంత సమర్థవంతంగా వినియోగిస్తున్నామన్నదే అభివృద్ధికి అసలైన కొలమానమని ఈ ఫలితాలు సూచిస్తున్నాయి.ఈ ర్యాంకుల కోసం విద్య, వైద్యం, మౌలిక సదుపాయాలు, సామాజిక–ఆర్థిక భద్రత, న్యాయ సేవలు అనే ఐదు కీలక రంగాలను పరిగణనలోకి తీసుకున్నారు. వీటికి సంబంధించిన 60 సూచికల ఆధారంగా రాష్ట్రాల పనితీరును అంచనా వేశారు.ముఖ్యంగా సామాజిక, ఆర్థిక భద్రత కల్పించడంలో ఆంధ్రప్రదేశ్ 0.69 స్కోరుతో దేశంలోనే మొదటి స్థానాన్ని దక్కించుకుంది. రెండో స్థానంలో ఉన్న గోవా కంటే 0.19 పాయింట్లు అధికంగా సాధించడం ఏపీ పనితీరును చాటుతోంది. ప్రజలకు సంక్షేమ భరోసా కల్పించడం, సామాజిక భద్రతను బలోపేతం చేయడం వంటి అంశాల్లో రాష్ట్రం మెరుగైన ఫలితాలు సాధించినట్లు నివేదిక వెల్లడించింది.ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం అభివృద్ధి, సంక్షేమాన్ని సమన్వయం చేస్తూ ముందుకు సాగుతోంది. ఒకవైపు పెట్టుబడులను ఆకర్షించడం, పరిశ్రమలను తీసుకురావడం, ఉద్యోగ అవకాశాలను పెంచడం ద్వారా సంపద సృష్టించాలనే లక్ష్యం పెట్టుకుంది. మరోవైపు ప్రజలకు మెరుగైన విద్య, వైద్యం, మౌలిక సదుపాయాలు, సామాజిక భద్రత అందించడంపై దృష్టి సారిస్తోంది. ఈ రెండు లక్ష్యాల మధ్య సమతుల్యత సాధించడమే ప్రభుత్వానికి అసలైన సవాలు. తాజాగా వెలువడిన యాక్సెస్ ఈక్వాలిటీ ఇండెక్స్ ఫలితాలు ఈ దిశగా రాష్ట్రం సాధించిన పురోగతికి గుర్తింపుగా నిలుస్తున్నాయి. ఈ ర్యాంకుపై సీఎం చంద్రబాబు హర్షం వ్యక్తం చేశారు.జాతీయ స్థాయిలో రెండో ర్యాంకు సాధించడం ఆంధ్రప్రదేశ్‌కు గర్వకారణమే. అయితే ఈ గుర్తింపును నిలబెట్టుకోవడం, మరింత మెరుగైన స్థానానికి చేరుకోవడం ప్రభుత్వానికి తదుపరి సవాలు. ముఖ్యంగా విద్య, వైద్యం, ఉపాధి, గ్రామీణ మౌలిక సదుపాయాల రంగాల్లో ఈ పురోగతి క్షేత్రస్థాయిలోనూ కనిపించాలి. ప్రజల జీవన ప్రమాణాల్లో శాశ్వతమైన మార్పు రావాలి

మాటల్లో కాదు... చేతల్లో ఎక్కడ
అమలు కాని జగన్ వ్యూహాలు

గుంటూరు, : వైసీపీఅధినేత వైఎస్ జగన్ కార్యకర్తలను దగ్గరకు తీసుకోవడం లేదు. అసలు వారిని గురించి పట్టించుకోవడం లేదు. కేవలం సమావేశాల్లో ప్రసంగాల్లో తప్ప ఆయన స్వయంగా కార్యకర్తలతో సమావేశం నిర్వహించిన పాపాన పోలేదని వాపోతున్నారు. పార్టీ కోసం ఏమీ ఆశించకుండా పోరాడుతున్న కార్యకర్తలను అధికారంలో ఉన్నప్పుడు అంతే. లేనప్పుడు కూడా తీరు మారకపోవడాన్ని కొందరు తీవ్రంగా తప్పుపడుతున్నారు. మరొకవైపు వైసీపీ కోసం సోషల్ మీడియా కార్యకర్తలతో సమావేశాలను నిర్వహించలేదు. ప్రధాన మీడియాకు పోటీగా కార్యకర్తలు ఎప్పటికప్పుడు సోషల్ మీడియా కార్యకర్తలు పార్టీ కోసం కష్టపడుతున్నా వారిని గుర్తించడం లేదని, కనీసం గుర్తింపు కార్డు కూడా ఇవ్వకపోవడమేంటని వైఎస్ జగన్ ను కొందరు సోషల్ మీడియా వేదికగా ప్రశ్నిస్తున్నారు. కార్యకర్తల బీమా పథకాన్నికూడా అమలు చేయడం లేదు. కానీ నిన్న గాక మొన్న వచ్చిన పార్టీలు కూడా బీమా సౌకర్యాలను కల్పిస్తుంటే పార్టీ పెట్టి ఇన్నేళ్లవుతున్నా పట్టించుకోకపోవడాన్ని బట్టి జగన్ కు క్యాడర్ పట్ల ఎంత మమకారం ఉందో అర్థమవుతుందని తెలిపారు. పెట్టుబడి దారులకు రక్షణ చట్టం స్వచ్ఛందంగా పనిచేస్తున్న వారిని... వైఎస్ జగన్ మోహన్ రెడ్డి పార్టీ సోషల్ మీడియా విభాగంతో సమావేశం నిర్వహించారు. కానీ వారంతా డబ్బులు తీసుకుని పనిచేసేవారని, అయితే స్వచ్ఛందంగా వైఎస్ రాజశేఖర్ రెడ్డి, జగన్ పై అభిమానంతో కష్టపడుతున్న వారిని మాత్రం గుర్తించడం లేదని కార్యకర్తలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఎమ్మెల్సీ లేళ్ల అప్పిరెడ్డి, రాష్ట్ర సోషల్ మీడియా అధ్యక్షుడు దొడ్డ అంజిరెడ్డి తదితర నేతల ఆధ్వర్యంలో సోషల్ మీడియా కార్యకర్తల సమావేశం జరిగిందని, అంతే తప్ప జగన్ ఇందులో పాల్గొనకపోవడాన్ని కూడా తప్పుపట్టింది. 2024న విశాఖపట్నం జిల్లా పెదిపాలెంలోని చెన్నాస్ కన్వెన్షన్ హాల్‌లో సోషల్ మీడియా ఇన్‌ఫ్లుయెన్సర్లతో జగన్ ముఖాముఖి సమావేశం నిర్వహించారు. ఆ తర్వాత ఎక్కడని ప్రశ్నిస్తున్నారు. రాబోయే రోజుల్లో సోషల్ మీడియా వర్కర్లతో ప్రత్యేకంగా ఎక్కడెక్కడ సమావేశాలు నిర్వహిస్తారనే పూర్తి షెడ్యూల్ వివరాలు అందుబాటులో లేవు. ఎంత సేపటికి నియోజకవర్గాల ఇన్ ఛార్జులతోనే సమావేశమవుతున్నారని, పార్టీ గెలుపునకు కష్టపడే వారికి గుర్తింపు దక్కడం లేదని అంటున్నారు. కార్యకర్తలకు బీమా సౌకర్యం కల్పిస్తామని జగన్ ప్రకటన కూడా ఆచరణలో సాధ్యం కావడం లేదని కొందరు సోషల్ మీడియా వేదికగా వాపోతున్నారు. నాడు జగన్ ఏదైనా అనుకోని ఘటనలోనో, ప్రమాదవశాత్తూ మరణించిన వైసీపీ కార్యకర్తల కుటుంబాలకు పార్టీ తరఫున రూ. 5 లక్షల ఆర్థిక సాయం అందించనున్నట్లుఈ ఏడాది సెప్టంబరు లో వైఎస్ జగన్ ప్రకటించారు. ఈ కార్యక్రమం అక్టోబర్ 1, 2026 నుంచి అమల్లోకి వస్తుందని పార్టీ పేర్కొంది. ఆర్థిక సాయం పొందేందుకు పార్టీ జారీ చేసిన ఐడి కార్డులు మరియు అవసరమైన డాక్యుమెంట్లను సమర్పించాల్సి ఉంటుందని చెప్పింది. అయితే ఇప్పటి వరకూ దానిపై ముందడుగు పడలేదని అంటున్నారు. సోషల్ మీడియా వేదికగా అధికార పార్టీ పై పోరు చేస్తున్న కార్యకర్తలకు న్యాయ సహాయం విషయంలో అన్యాయం జరుగుతుందన్నారు. కేసులు ఎదుర్కొంటున్న సోషల్ మీడియా కార్యకర్తలకు పార్టీ తరఫున పూర్తి న్యాయ సహాయం అందిస్తామని, వారి వేధింపులను నమోదు చేసేందుకు 'డిజిటల్ డైరీ'ని ఉపయోగిస్తామని జగన్ చెప్పినా అది పెద్దగా వర్క్ అవుట్ కావడం లేదని అంటున్నారు. జగన్ ఇప్పటికీ మారకపోతే మొన్నటి ఎన్నికల పరిస్థితి తప్పదు.

పేదరికం నుంచి అభివృద్ధి పథం వైపు భారత్....



భారత ఆర్థిక పురోగతిని కేవలం ఆ దేశం ప్రస్తుతం ఎంత పేదరికంలో లేదా ధనిక దేశంగా ఉందనే దాని ఆధారంగా కాకుండా, అక్కడి ప్రజల జీవన ప్రమాణాలు ఎంత వేగంగా మెరుగుపడుతున్నాయనే కోణంలో చూడాలని దక్షిణ కొరియాకు చెందిన ప్రముఖ ఆర్థికవేత్త క్యుంగ్‌హూన్ కిమ్ అభిప్రాయపడ్డారు. కొరియా ఇన్‌స్టిట్యూట్ ఫర్ ఇంటర్నేషనల్ ఎకనామిక్ పాలసీ (కేఐఈపీ) నిపుణులైన కిమ్.. గత మూడు దశాబ్దాలుగా, ముఖ్యంగా గత 10 ఏళ్లలో భారత్‌లో జరిగిన వేగవంతమైన ఆర్థిక పరివర్తనకు అంతర్జాతీయంగా మరింత గుర్తింపు రావాలని వ్యాఖ్యానించారు. 1990లో అల్ప-ఆదాయ దేశాల సగటు కంటే కేవలం 15 శాతం మాత్రమే ఎక్కువగా ఉన్న భారత తలసరి జీడీపీ, 2025 నాటికి ఏకంగా నాలుగు రెట్లకు పైగా పెరిగి 2,702 డాలర్లు(రూ. 2.56 లక్షలు) కొనుగోలు శక్తి ప్రమాణాల ప్రకారం 11,784 డాలర్లు(రూ. 11.20 లక్షల)కు చేరుకుంది. చైనా, వియత్నాం వంటి మధ్య-ఆదాయ దేశాలతో పోల్చినా, వాటి సగటులో 64 శాతానికి భారత్ చేరుకోవడం గత దశాబ్దంలో సాధించిన అసాధారణ వృద్ధికి నిదర్శనమని ఆయన వెల్లడించారు. భారత్ సాధించిన ఈ ఆర్థిక వృద్ధిలో అత్యంత కీలకమైన ఫలితం పేదరికం గణనీయంగా తగ్గడమేనని కిమ్ స్పష్టం చేశారు. రోజుకు 4.40 డాలర్లు(రూ. 420) ఆదాయ ప్రాతిపదికన చూస్తే.. 2004లో 73 శాతంగా ఉన్న భారత పేదరిక రేటు, గత మూడు దశాబ్దాలుగా, ముఖ్యంగా గత 10 ఏళ్లలో భారత్‌లో జరిగిన వేగవంతమైన ఆర్థిక పరివర్తనకు అంతర్జాతీయంగా మరింత గుర్తింపు రావాలని వ్యాఖ్యానించారు. 1990లో అల్ప-ఆదాయ దేశాల సగటు కంటే కేవలం 15 శాతం మాత్రమే ఎక్కువగా ఉన్న భారత తలసరి జీడీపీ, 2025 నాటికి ఏకంగా నాలుగు రెట్లకు పైగా పెరిగి 2,702 డాలర్లు(రూ. 2.56 లక్షలు) కొనుగోలు శక్తి ప్రమాణాల ప్రకారం 11,784 డాలర్లు(రూ. 11.20 లక్షల)కు చేరుకుంది. 2023 నాటికి 14 శాతానికి పడిపోయింది. అంటే కేవలం రెండు దశాబ్దాల వ్యవధిలోనే దాదాపు 62.7 కోట్ల మంది భారతీయులు పేదరికం నుంచి బయటపడ్డారు. ధనిక దేశాలలో ఆర్థిక వృద్ధి మందగించిన సమయంలో, భారత్ స్థిరంగా వృద్ధి నమోదు చేస్తూ అధిక-ఆదాయ దేశాలతో ఉన్న అంతరాన్ని 6 శాతం నుంచి 17 శాతానికి తగ్గించుకోగలిగింది. 140 కోట్ల భారీ జనాభా ఉన్న దేశం అనేక సవాళ్లను అధిగమిస్తూ, మధ్యకాలిక వృద్ధి అవకాశాలలో ఇంతటి సానుకూల దృక్పథాన్ని కనబరచడం అభినందనీయమని ఆయన కొనియాడారు.

పండుగల సీజన్ వేళ ఎఫ్ఎస్ఎస్ఏఐ కఠిన ఆదేశాలు

దేశంలో పండుగల సీజన్‌ను దృష్టిలో ఉంచుకుని, ప్రజారోగ్యాన్ని దృష్టిలో ఉంచుకుని ఫుడ్ సేఫ్టీ అండ్ స్టాండర్డ్స్ అథారిటీ ఆఫ్ ఇండియా (ఎఫ్ఎస్ఎస్ఏఐ) ఫుడ్ బిజినెస్ ఆపరేటర్లకు (ఎఫ్‌బీఓ) కఠినమైన ఆదేశాలు జారీ చేసింది. ఖోయా, పనీర్, మాంసం, చేపలు వంటి త్వరగా పాడైపోయే ఆహార పదార్థాలను సేకరణ దశ నుండి తుది వినియోగదారునికి చేరే వరకు పరిశుభ్రమైన వాతావరణంలో, సరైన ఉష్ణోగ్రతలో నిల్వ చేయడం, ప్యాక్ చేయడం, రవాణా చేయడం తప్పనిసరి అని స్పష్టం చేసింది. ఈ ఉత్పత్తులను రవాణా చేసేటప్పుడు గోనె సంచులు లేదా ఫుడ్-గ్రేడ్ కాని ప్లాస్టిక్ కవర్లను వాడకూడదని, కేవలం శుభ్రమైన మూత ఉన్న వాహనాలు, నాణ్యమైన ప్యాకేజింగ్ మెటీరియల్ మాత్రమే ఉపయోగించాలని ఆదేశించింది. ఫుడ్ సేఫ్టీ అండ్ స్టాండర్డ్స్ యాక్ట్, 2006 నిబంధనల ప్రకారం.. రవాణా, నిల్వ సమయంలో ఉష్ణోగ్రతల నిర్లక్ష్యానికి పాల్పడినా, సరుకు రవాణా పత్రాలను సమర్పించకపోయినా లేదా పరిశుభ్రతా ప్రమాణాలను ఉల్లంఘించినా సదరు ఆహార ఉత్పత్తులను స్వాధీనం చేసుకుని నిర్వీర్యం చేయడంతో పాటు కఠిన చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించింది. ఈ మేరకు దేశవ్యాప్తంగా వ్యాపారాల వద్ద తనిఖీలు ముమ్మరం చేయాలని రాష్ట్ర ఆహార భద్రతా కమిషనర్లు, రైల్వే అధికారులు, ఎఫ్ఎస్ఎస్ఏఐ ప్రాంతీయ డైరెక్టర్లను ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ డాక్టర్ అమిత్ శర్మ ఆదేశించారు.

డీజిల్ కార్లకు రెనాల్ట్ గుడ్‌బై..



భారతీయ ఆటోమొబైల్ మార్కెట్లో తన స్థానాన్ని తిరిగి పటిష్టం చేసుకునేందుకు ఫ్రెంచ్ కార్ల తయారీ దిగ్గజం రెనాల్ట్ కీలక నిర్ణయాలు తీసుకుంటోంది. రాబోయే రెండు మూడు సంవత్సరాలలో దేశంలో తమ మొత్తం కార్ల విక్రయాలలో దాదాపు సగం వాటా హైబ్రిడ్, సీఎన్‌జీ మోడళ్లదే ఉంటాయని కంపెనీ సీఈఓ స్టెఫాన్ డెబ్టెస్ స్పష్టం చేశారు. ఇందులో భాగంగా, లీటరుకు ఏకంగా 29 కిలోమీటర్ల మైలేజీ, 160 పీఎస్ పవర్ అందించే 1.8-లీటర్ పెట్రోల్ ఇంజన్ కూడిన 'డస్టర్' స్ట్రాంగ్ హైబ్రిడ్ ఎస్‌యూవీని విడుదల చేయడంతో పాటు, ట్రైబర్ కాంపాక్ట్ ఎంపీవీలో ఫ్యాక్టరీ-ఫిట్టెడ్ సీఎన్‌జీ వెర్షన్‌ను పరిచయం చేసినట్టు ఆయన తెలిపారు. డీజిల్ వాహనాలకు సరైన ప్రత్యామ్నాయంగా డీజిల్ ధరకు సమానంగానే మెరుగైన మైలేజీ, పెర్ఫార్మెన్స్ ఇచ్చే హైబ్రిడ్ కార్లను వినియోగదారులకు అందించడమే తమ ప్రధాన లక్ష్యమని ఆయన స్పష్టం చేశారు. 'ఫ్యూచర్‌రెడీ' వ్యూహంలో భాగంగా ఈ దశాబ్దం చివరి నాటికి భారత్‌లో 7 కొత్త మోడళ్లను తెస్తామని, 2030 నాటికి 3 నుండి 5 శాతంమార్కెట్ వాటాను సొంతం చేసుకోవడంతో పాటు ఏటా 2 బిలియన్ యూరోల(రూ. 21 వేల కోట్ల) విలువైన వాహనాలు, విడిభాగాలను భారత్ నుండి ఎగుమతి చేస్తామని రెనాల్ట్ పేర్కొంది.

అమెజాన్‌లో మళ్లీ లే ఆఫ్స్.. డెలివరీ విభాగంలో భారీగా కోతలు..

మేయర్ జోహ్రాన్ మామ్దాని మద్దతు ఇస్తున్న ఈ బిల్లు ప్రకారం.. ప్రస్తుతం 40 థర్డ్-పార్టీ కాంట్రాక్టర్ల కింద పనిచేస్తున్న 5,000 మందికి పైగా డెలివరీ వర్కర్లను అమెజాన్ నేరుగా తన ఉద్యోగులుగా నియమించుకోవాల్సి ఉంటుంది. అమెజాన్ సాధారణంగా డెలివరీ డ్రైవర్లను నేరుగా నియమించుకోకుండా, థర్డ్-పార్టీ కాంట్రాక్టర్లపై ఆధారపడుతుంది. ఈ బిల్లు కనుక పాస్ అయితే, కంపెనీ తన డెలివరీ మోడల్‌ను మార్చుకోవాల్సి వస్తుంది. ఉద్యోగులకు మెరుగైన వేతనాలు, పని పరిస్థితులు కల్పించేందుకే ఈ బిల్లు తెస్తున్నట్లు మద్దతుదారులు చెబుతున్నప్పటికీ, దీనివల్ల భారీగా ఉద్యోగాలు కోల్పోయే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తమవుతోంది.

కెనడాలోని క్యూబెక్‌లో యూనియనీకరణ కారణంగా అమెజాన్ తన వేర్‌హౌస్‌లను మూసివేసిన ఉదాహరణను ఈ సందర్భంగా ప్రస్తావిస్తున్నారు. ఆ సమయంలో అక్కడ వేలాది మంది ఉద్యోగాలు కోల్పోయారు. ఈ బిల్లు వల్ల కాంట్రాక్టర్లు తమ వ్యాపారాన్ని కోల్పోయే ప్రమాదం ఉందని, వేలాది మంది ఉపాధి గాలిలో కలిసిపోతుందని కాంట్రాక్టర్లు హెచ్చరిస్తున్నారు. వేర్‌హౌస్‌ల మూసివేత వల్ల డెలివరీ వేగం తగ్గిపోయి, వినియోగదారులపై అదనపు భారం పడుతుందని అమెజాన్ వాదిస్తోంది. ఈ చట్టం అమలైతే డెలివరీ ఖర్చులు విపరీతంగా పెరిగి, ఒక ప్యాకేజీపై అదనంగా డెలివరీ ఛార్జీలు పడే అవకాశం ఉందని కంపెనీ పేర్కొంది. ఇప్పటికే ప్రపంచవ్యాప్తంగా తన వర్క్‌ఫోర్స్‌ను



తగ్గిస్తున్న అమెజాన్, రిటైల్ విభాగంలో ఉద్యోగులను తొలగిస్తోంది. పాండమిక్‌సమయంలో అధిక నియామకాలు జరగడం వల్లే ఈ కోతలు తప్పవని అమెజాన్ వ్యవస్థాపకుడు జెఫ్ బెజోస్ తెలిపారు.

డాక్టర్లు నాలుకను ఎందుకు పరీక్షిస్తారో తెలుసా?



మనం డాక్టర్ దగ్గరకు వెళ్ళినప్పుడు, వారు ముందుగా చేసే పని 'నాలుక చూపించమని' అడగడం. ఇది ఏదో సాధారణ పరీక్ష అని మనం అనుకుంటాం, కానీ మన నాలుక మన శరీర ఆరోగ్యానికి ఒక అద్దం వంటిది. మనకు తెలియకుండానే లోపల పెరుగుతున్న ఇన్ఫెక్షన్లు, పోషకాహార లోపాలు, చివరికి క్యాన్సర్ వంటి వ్యాధులను కూడా నాలుక రంగు మరియు ఆకృతిని బట్టి గుర్తించవచ్చు. ఆమె రోజూ ఉదయం లేవగానే అద్దంలో తన ముఖాన్ని చూసుకుంటుంది కానీ, తన నాలుకలో వస్తున్న మార్పులను గమనించలేదు. అతనికి నాలుకపై ఒక చిన్న పుండు పడింది, అది వారం గడిచినా తగ్గడం లేదు. మనం సాధారణంగా నాలుకను కేవలం రుచి చూడటానికే వాడుతాం, కానీ అది మన శరీరంలోని అనారోగ్యాలను ముందే హెచ్చరించే ఒక 'అలారం' అని మీకు తెలుసా? రంగు మారినా, పగుళ్లు వచ్చినా లేదా వింతైన పూత కనిపిస్తున్నా.. అది మీ శరీరం పంపుతున్న అత్యవసర సంకేతం కావచ్చు. ఉదయం లేవగానే నాలుకపై పల్చని తెల్లటి పొర ఉండటం సహజం. కానీ, ఆ పూత మందంగా ఉండి, బ్రష్ చేసినా పోకపోతే అది 'ఓరల్ థ్రష్' (ఫంగల్ ఇన్ఫెక్షన్) కావచ్చు. ముఖ్యంగా డయాబెటిస్ ఉన్నవారిలో లేదా రోగనిరోధక శక్తి తగ్గిన వారిలో కాండిడా అనే ఈస్ట్ పెరగడం వల్ల ఇలా జరుగుతుంది. మీ నాలుక అసాధారణంగా ఎర్రగా, ఉబ్బినట్లు కనిపిస్తే దానిని 'స్ట్రాబెర్రీ టంగ్' అంటారు. ఇది శరీరంలో విటమిన్ బి12 లేదా ఫోలిక్ యాసిడ్ లోపాన్ని సూచిస్తుంది. అలసట, చేతులు తిమ్మిర్లు రావడం వంటి లక్షణాలు కూడా దీనికి తోడైతే వెంటనే రక్త పరీక్ష చేయించుకోవడం మంచిది.సాధారణంగా నోటి పూత వారం రోజుల్లో తగ్గిపోతుంది. కానీ, నాలుకపై వచ్చిన పుండు రెండు వారాలు దాటినా తగ్గకుండా, నొప్పిగా ఉంటే అది ఓరల్ క్యాన్సర్ సంకేతం కావచ్చు. ముఖ్యంగా ధూమపానం, మద్యం సేవించే వారు ఇటువంటి మార్పుల పట్ల అత్యంత అప్రమత్తంగా ఉండాలి.నాలుక తన సహజ సిద్ధమైన గులాబీ రంగును కోల్పోయి పాలిపోయినట్లు కనిపిస్తే, అది శరీరంలో రక్తం తక్కువగా ఉందని (అనీమియా) చెప్పడానికి ఒక నిదర్శనం. ఐరన్ లోపం వల్ల ఎర్ర రక్త కణాలు తగ్గడం వల్ల ఇలా జరుగుతుంది.నాలుకపై లోతైన గీతలు లేదా పగుళ్లు ఉండటం సాధారణంగా ప్రమాదకరం కానప్పటికీ, అక్కడ ఆహార పదార్థాలు చేరి ఇన్ఫెక్షన్లకు దారితీయవచ్చు. అలాగే, పసుపు రంగు పూత ఉంటే అది జీర్ణక్రియ సమస్యలను లేదా నోటి పరిశుభ్రత లోపాన్ని సూచిస్తుంది.ఆధునిక వైద్యంలో ఎన్ని స్కానింగ్లు వచ్చినా, శారీరక పరీక్షలో నాలుకకు ఉండే ప్రాధాన్యత తగ్గలేదు.

మార్కెట్లోకి కల్తీ పుచ్చకాయలు...!

ప్రస్తుతం కల్తీ సమస్య ఆహార పదార్థాలన్నింటినీ ప్రభావితం చేస్తోంది. కొందరు వ్యాపారులు పుచ్చకాయలను త్వరగా పండేలా చేయడానికి, లోపలి భాగం ఎర్రగా కనిపించేలా చేయడానికి ఇంజెక్షన్లు ఉపయోగిస్తున్నారని నిపుణులు హెచ్చరిస్తున్నారు. ఇలా కల్తీ చేసిన పుచ్చకాయలను తినడం వల్ల ఆరోగ్య సమస్యలు వచ్చే ప్రమాదం ఉందని సూచిస్తున్నారు. ఈ ఏడాది ఎండలు తీవ్రంగా ఉండేట్లే ఉన్నాయి. ఇంకా ఏప్రిల్ నెల రాకముందే పగటిపూట ఉష్ణోగ్రతలు పెరిగి ప్రజలను ఉక్కిరిబిక్కిరి చేస్తున్నాయి. ఈ వేడి నుంచి ఉపశమనం పొందేందుకు చాలా మంది మజ్జిగ, కొబ్బరి నీళ్లు, చెరుకు రసం వంటి చల్లని పానీయాలతో పాటు శరీరానికి చలువ చేసే పండ్లను ఎక్కువగా తీసుకుంటున్నారు.

వేడి నుంచి ఉపశమనం కలిగించే అలాంటి పండ్లలో పుచ్చకాయ మొదటి స్థానంలో ఉంటుంది. ఇందులో నీటి శాతం ఎక్కువగా ఉండటంతో పాటు పీచు, పొటాషియం, కాల్షియం, మెగ్నీషియం, విటమిన్ సి, విటమిన్ అ వంటి పోషకాలు సమృద్ధిగా ఉంటాయి. అందువల్ల పిల్లల నుంచి పెద్దల వరకు అందరూ ఈ పండును ఎంతో ఇష్టంగా తింటారు. అయితే ప్రస్తుతం కల్తీ సమస్య ఆహార పదార్థాలన్నింటినీ ప్రభావితం చేస్తోంది. కొందరు వ్యాపారులు పుచ్చకాయలను త్వరగా పండేలా చేయడానికి, లోపలి భాగం ఎర్రగా కనిపించేలా చేయడానికి ఇంజెక్షన్లు ఉపయోగిస్తున్నారని నిపుణులు హెచ్చరిస్తున్నారు.



బాదం పప్పుల గురించి నిజాలు....



బాదం పప్పులు అనగానే మనకు గుర్తొచ్చేది సూపర్ ఫుడ్. జ్ఞాపకశక్తి పెరగాలన్నా, చర్మం మెరవాలన్నా బాదం తినాలని పెద్దలు చెబుతుంటారు. కానీ అతి సర్వత్ర వర్జయేత్ అన్నట్లు.. ఆరోగ్యానికి మంచివి కదా అని వీటిని అపరిమితంగా తీసుకుంటే మాత్రం శరీరానికి తీవ్ర నష్టం వాటిల్లుతుందని ఆరోగ్య నిపుణులు హెచ్చరిస్తున్నారు.

మీ శరీరంలో కొన్ని అసాధారణ మార్పులు కనిపిస్తే బాదం మీకు సరిపడటం లేదని గుర్తించాలి. జీర్ణ సమస్యలు: బాదంలో ఫైబర్ పుష్కలంగా ఉంటుంది. ఇది జీర్ణక్రియకు మేలు చేసినప్పటికీ అధికంగా తీసుకోవడం వల్ల రివర్స్ అవుతుంది. రోజుకు పరిమితికి మించి బాదం తింటే గ్యాస్, కడుపు ఉబ్బరం, మలబద్ధకం లేదా విరేచనాలు వంటి సమస్యలు తలెత్తుతాయి. అందుకే వీటిని మితంగా తీసుకోవడం శ్రేయస్కరం. కిడ్నీలో రాళ్ల ప్రమాదం: బాదంపప్పులో ఆక్సలేట్ అనే సమ్మేళనం అధికంగా ఉంటుంది. శరీరంలో ఆక్సలేట్ పరిమాణం పెరిగితే, అది మూత్రపిండాల్లో పేరుకుపోయి రాళ్లుగా మారే ప్రమాదం ఉంది. ఇప్పటికే కిడ్నీ సంబంధిత సమస్యలు ఉన్నవారు బాదానికి దూరంగా ఉండటం లేదా వైద్యుల సలహా తీసుకోవడం ఉత్తమం.బరువు పెరిగే అవకాశం: బాదంలో ఆరోగ్యకరమైన కొవ్వులు, కేలరీలు ఎక్కువగా ఉంటాయి. వీటిని స్నాక్స్‌లాగా కుప్పలు కుప్పలుగా తింటే శరీరంలో కేలరీల శాతం పెరిగి, బరువు తగ్గడానికి బదులు పెరిగే అవకాశం ఉంటుంది. బరువును అదుపులో ఉంచుకోవాలనుకునే వారు రోజుకు 5-10 పప్పులకు మించి తినకూడదు. అలెర్జీల పట్ల అప్రమత్తత: కొంతమందికి నట్స్ అంటే అలెర్జీ ఉంటుంది.

అందరికి మేలు చేసే అవకాడో వారికి చాలా డేంజర్..



మనలో చాలా మంది అవకాడోను ఎక్కువగా తింటారు. వీటిని అధికంగా తింటే ఆరోగ్య సమస్యలు వస్తాయని నిపుణులు వెల్లడించారు. జీర్ణ సంబంధిత సమస్యలతో ఇబ్బంది పడేవారు అస్సలు తినకూడదు. మగవారిలో ఎంతో మంది అవకాడోను ఎక్కువగా తింటారు. వీటిని తినడం వలన కొందరికి ఆరోగ్య సమస్యలు వస్తాయని నిపుణులు చేసిన పరిశోధనల్లో తేలింది. జీర్ణ సంబంధిత సమస్యలతో ఇబ్బంది పడేవారు అవకాడోను తినకపోవడమే మంచిది. తింటే కడుపు నొప్పి వచ్చే అవకాశం ఉంది. మైగ్రేన్ తలనొప్పి ఉన్నవారు అవకాడోను దూరం పెట్టాలి. ఎందుకంటే వీటిలో ఉండే 'టైరమైన్' తల నొప్పిని పెంచుతుంది. ఈ అవకాడోను తింటే బరువు ఈజీగా పెరుగుతారు. వారు మాత్రం అస్సలు తినొద్దు. సన్నగా ఉండే వాళ్ళు ఉంటే లావు అవుతారని నిపుణులు చెబుతున్నారు.

అవకాడో తిన్న తర్వాత దురదలు వస్తాయి ఇలాంటి వారు అస్సలు తినకండి. ఇంకా నోటి పుండ్లు కూడా వస్తాయి. మగవారిలో ఎంతో మంది అవకాడోను ఎక్కువగా తింటారు. వీటిని తినడం వలన కొందరికి ఆరోగ్య సమస్యలు వస్తాయని నిపుణులు చేసిన పరిశోధనల్లో తేలింది. జీర్ణ సంబంధిత సమస్యలతో ఇబ్బంది పడేవారు అవకాడోను తినకపోవడమే మంచిది. తింటే కడుపు నొప్పి వచ్చే అవకాశం ఉంది. మైగ్రేన్ తలనొప్పి ఉన్నవారు అవకాడోను దూరం పెట్టాలి. ఎందుకంటే వీటిలో ఉండే 'టైరమైన్' తల నొప్పిని పెంచుతుంది.

భారత్- అమెరికా చారిత్రక వాణిజ్య ఒప్పందం కొలిక్కి

భారత్- అమెరికా మధ్య ఎంతోకాలంగా కొనసాగుతున్న ప్రతిష్ఠాత్మక ద్వైపాక్షిక వాణిజ్య ఒప్పందం తుది దశకు చేరుకుంది. ఇరు దేశాల మధ్య సమగ్ర ఒప్పందాన్ని ఖరారు చేసేందుకు అత్యంత చేరువలో ఉన్నామని, కేవలం కొన్ని వారాల వ్యవధిలోనే ఈ ఒప్పందంపై అధికారిక ప్రకటన వెలువడే అవకాశం ఉందని అమెరికా విదేశాంగ కార్యదర్శి మార్కో రుబియో వెల్లడించారు. ఈ భారీ వాణిజ్య డీల్‌కు సంబంధించిన 99 శాతం కసరత్తు ఇప్పటికే పూర్తయిందని, కేవలం సాంకేతిక, న్యాయపరమైన భాషా పదాల స్పష్టతపై మాత్రమే చర్చలు జరుగుతున్నాయని ఆయన స్పష్టం చేశారు. భారతదేశ పర్యటనలో భాగంగా భారత విదేశాంగ మంత్రి ఎస్. జైశంకర్‌తో ద్వైపాక్షిక సంబంధాలు, ఇంధన భాగస్వామ్యంపై విస్తృత చర్చలు జరిపిన అనంతరం రుబియో ఈ కీలక ప్రకటన చేశారు. మరోవైపు అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ సైతం భారత్‌తో వాణిజ్య ఒప్పందం దాదాపు ఖరారైనట్లేనని ప్రకటించారు. ఏడాదికి పైగా సాగుతున్న తీవ్రస్థాయి సంప్రదింపుల అనంతరం ఈ ఒప్పందం చివరి అంకానికి చేరిందని, ఇది గతంలో జరిగిన సాంప్రదాయ ఒప్పందాల కంటే చాలా భిన్నంగా, సరికొత్త తరహాలో ఉండబోతోందని ట్రంప్ వ్యాఖ్యానించారు. ఇరు దేశాల పరస్పర ప్రయోజనాలు, భౌగోళిక-రాజకీయ ప్రాధాన్యతలు, ఇంధన భద్రతను సమతుల్యం చేస్తూ ఈ సరికొత్త ఒప్పంద రూపురేఖలు ఉంటాయని విశ్లేషకులు భావిస్తున్నారు.

ఈ భారీ వాణిజ్య డీల్‌కు సంబంధించిన 99 శాతం కసరత్తు ఇప్పటికే పూర్తయిందని, కేవలం సాంకేతిక, న్యాయపరమైన భాషా పదాల స్పష్టతపై మాత్రమే చర్చలు జరుగుతున్నాయని ఆయన స్పష్టం చేశారు. భారతదేశ పర్యటనలో భాగంగా భారత విదేశాంగ మంత్రి ఎస్. జైశంకర్‌తో ద్వైపాక్షిక సంబంధాలు, ఇంధన భాగస్వామ్యంపై విస్తృత చర్చలు జరిపిన అనంతరం రుబియో ఈ కీలక ప్రకటన చేశారు.ఈ ద్వైపాక్షిక వాణిజ్య ఒప్పందం కార్యరూపం దాల్చితే రెండు అతిపెద్ద ప్రజాస్వామ్య దేశాల మధ్య ఎగుమతులు, దిగుమతులు, భారీ పెట్టుబడులకు సరికొత్త ద్వారాలు తెరుచుకోనున్నాయి.



అంతర్జాతీయ మార్కెట్ల ఎఫెక్ట్.. సెన్సెక్స్ పరుగులు



దేశీయ మార్కెట్లు బుధవారం లాభాల్లో ప్రారంభమయ్యాయి. అంతర్జాతీయ మార్కెట్లలోని సానుకూల సంకేతాల నడుమ మన సూచీలు రాణిస్తున్నాయి. అయితే, చమురు మంటలు సూచీల దూకుడును అడ్డుకుంటున్నాయని విశ్లేషకులు చెప్తున్నారు. ఉదయం 9.43 గంటల సమయంలో సెన్సెక్స్ 800 పాయింట్లు ఎగబాకి, 74,917 వద్ద కదలాడుతోంది. నిఫ్టీ 211 పాయింట్లు పుంజుకొని, 23,100 వద్ద ట్రేడవుతోంది. నిఫ్టీ సూచీలో ఇన్ఫోసిస్, టీసీఎస్, ఐసీఐసీఐ బ్యాంక్, రిలయన్స్, అల్ట్రా టెక్ సిమెంట్ షేర్లు లాభాల్లో ఉండగా.. బజాజ్ ఫైనాన్స్, ట్రెంట్, భారత్ ఎలక్ట్రానిక్స్, బజాజ్ ఫిన్‌సర్వ్ షేర్లు నష్టపోతున్నాయి. డాలర్‌తో పోలిస్తే రూపాయి మారకం విలువ ట్రేడింగ్ ప్రారంభంలో 18 పైసలు పెరిగి రూ. 94.73గా ఉంది. అంతర్జాతీయ మార్కెట్లలోని సానుకూలతలతో పాటు ట్రేడింగ్ ప్రారంభంలో ఐటీ, చమురు, గ్యాస్ షేర్లకు కొనుగోళ్ల మద్దతు లభించింది. అలాగే ప్రముఖ కంపెనీల రెండో త్రైమాసిక ఫలితాలు మదుపర్లకు ఆశాజనకంగానే కనిపించాయి.

దాంతో కార్పొరేట్ కంపెనీల పనితీరు మెరుగ్గా ఉంటుందనే అంచనాలు వారిలో ఉత్సాహాన్ని నింపాయని విశ్లేషకులు చెప్తున్నారు. దేశీయంగా ద్రవ్యలభ్యత మరో కారణంగా పేర్కొన్నారు. పశ్చిమాసియా ఘర్షణల్లో మధ్యవర్తిత్వం అంచనాలు ఉన్నాసరే సరఫరా అంతరాయాలు ఉండటంతో చమురు ధరలు భారీగానే కొనసాగుతున్నాయి. బ్రెంట్ క్రూడ్ బ్యారెల్‌కు 110 డాలర్ల వద్ద ట్రేడవుతోంది. మరోవైపు అమెరికా అధ్యక్షుడు ట్రంప్, విదేశాంగ మంత్రి మార్కో రూబియోలు వాణిజ్య ఒప్పందం అతి త్వరలో జరగొచ్చని ప్రకటనలు చేయడం కూడా సూచీలపై ప్రభావం చూపింది.

చమురు వల్లే 'రూపాయి' పతనం కాలేదు.. ఆర్‌బీఐ పూర్వ గవర్నర్ దువ్వూరి సుబ్బారావు



డాలర్‌తో పోలిస్తే రూపాయి మారకపు విలువ బలహీనపడటానికి ఇరాన్ సంక్షోభం కారణంగా పెరుగుతున్న ముడి చమురు ధరలే పూర్తి కారణంగా భావించడం సరికాదని రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఆర్‌బీఐ) పూర్వ గవర్నర్ దువ్వూరి సుబ్బారావు తెలిపారు. పశ్చిమాసియా పరిస్థితులు సాధారణ స్థితికి చేరగానే, రూపాయి మళ్లీ కోలుకుంటుందని అంచనా వేయడం సమస్యను తప్పుగా అర్థం చేసుకోవడమేనని పేర్కొన్నారు. కొన్నేళ్లుగా విదేశీ పెట్టుబడులు నిరంతరం తరలిపోవడమూ రూపాయిపై ఒత్తిడికి కారణమని వివరించారు. 'చమురు ధరలు కీలకమే కానీ, దేశీయ, అంతర్జాతీయ పరిణామాలూ.. మూలధన ప్రవాహాలపై ప్రభావం చూపుతున్నాయి.

భారత కుటుంబాలు షేర్లు, మ్యూచువల్ ఫండ్లలో పెద్ద ఎత్తున పెట్టుబడులు పెట్టడం మన స్టాక్‌మార్కెట్‌కు మద్దతునిచ్చాయి. ఫలితంగా షేర్ల విలువలు పెరిగాయి. దీంతో ప్రస్తుత ధరల వద్ద భారత మార్కెట్లో మరింత రాబడికి అవకాశాలు పరిమితంగా ఉన్నాయని విదేశీ పోర్ట్‌ఫోలియో పెట్టుబడిదారులు భావిస్తున్నార'ని సుబ్బారావు తెలిపారు. అమెరికాలోని పెద్ద టెక్నాలజీ సంస్థల్లో కృత్రిమ మేధ (ఏఐ) రంగం వృద్ధి, పెట్టుబడులను ఆకర్షిస్తోందన్నారు. 'అమెరికాతో పాటు తైవాన్, చైనాల్లో సెమికండక్టర్లు, బయోటెక్నాలజీ, అధునాతన తయారీ, పునరుత్పాదక ఇంధన సాంకేతికత రంగాలపై పెట్టుబడిదారులు ఆసక్తి చూపుతున్నారు. పెట్టుబడిదారులు కేవలం ఆర్థిక వృద్ధి అవకాశాలనే కాకుండా, అత్యాధునిక సాంకేతికతల్లో నాయకత్వం, వాటి ద్వారా లభించే రాబడికీ ప్రాధాన్యమిస్తున్నారు. భారత్ కొత్త సాంకేతిక రంగాల్లో ఇంకా వెనకబడే ఉంది. ఉత్పాదకత పెంచడం, ఎగుమతుల పోటీతత్వాన్ని మెరుగుపర్చడం, అనవసర లావాదేవీ వ్యయాలు, విధానపరమైన అనిశ్చితిని తగ్గించడం ద్వారా భారత ఆస్తులను విదేశీ పెట్టుబడిదారులకు ఆకర్షణీయంగా మార్చాల'ని సూచించారు. ఆర్‌బీఐ రెపో రేటును 25 బేసిస్ పాయింట్లు పెంచడాన్ని సుబ్బారావు సమర్థించారు. చమురు ధరలు పెరగడం, ప్రతికూల రుతుపవనాల వంటి సమస్యలను ద్రవ్య విధానం నేరుగా పరిష్కరించలేదని చెప్పారు. ధరల ఒత్తిడి కొనసాగితే ద్రవ్యోల్బణ అంచనాలు పెరిగి, అది విస్తృత సమస్యగా మారే ప్రమాదం ఉందని హెచ్చరించారు. విదేశీ కరెన్సీ నాన్-రెసిడెంట్(ఎఫ్‌సీఎన్ఆర్) పథకాన్ని.. అత్యవసర పరిస్థితుల్లో మార్కెట్ విశ్వాసాన్ని నిలబెట్టేందుకు ఉపయోగించొచ్చని సుబ్బారావు అన్నారు. విదేశీ మారకపు నిల్వలు వృద్ధి చెందినంత మాత్రాన, దేశ ఆర్థిక పరిస్థితి మెరుగుపడినట్లు కాదని స్పష్టం చేశారు. ఎఫ్‌సీఎన్ఆర్ డిపాజిట్లు తిరిగి చెల్లించాల్సిన బాధ్యతలతో కూడుకున్నవని, మారకపు రేటుకు హామీ ఇవ్వడం వల్ల వీటి వ్యయం అధికమయ్యే అవకాశం ఉందన్నారు.

జియో ప్లాట్‌ఫామ్స్ రూ. 30,188 కోట్ల ఇష్యూ?



రిలయన్స్ ఇండస్ట్రీస్‌కు చెందిన డిజిటల్ సేవల సంస్థ జియో ప్లాట్‌ఫామ్స్ లిమిటెడ్ ఐపీఓ నేటి నుంచి ప్రారంభం కానున్నది. ఈ పబ్లిక్ ఇష్యూ ద్వారా కంపెనీ రూ.30,188 కోట్లు సమీకరించాలని లక్ష్యంగా పెట్టుకుంది. అక్టోబర్ 23 వరకు ఈ ఐపీఓలో పెట్టుబడిదారులు దరఖాస్తు చేసుకోవచ్చు. ఐపీఓలో భాగంగా యాంకర్ ఇన్వెస్టర్ల కోసం రూ.8,110 కోట్ల విలువైన షేర్లను కేటాయించగా, దీనికి 30 రెట్లకు పైగా బిడ్లు వచ్చినట్లు సమాచారం. అంతర్జాతీయ ఆస్తుల నిర్వహణ సంస్థలు, సావరిన్ వెల్త్ ఫండ్స్, పెన్షన్ ఫండ్స్‌తో పాటు దేశీయ సంస్థాగత పెట్టుబడిదారులు ఆసక్తి చూపినట్లు పేర్కొంది. విదేశీ పెట్టుబడిదారుల్లో బ్లాక్‌రాక్, ఫిడెలిటీ, జేపీ మోర్గాన్ అసెట్ మేనేజ్‌మెంట్, ఫ్రాంక్లిన్ టెంపుల్టన్, క్యాపిటల్ గ్రూప్ వంటి సంస్థల పేర్లు ఉన్నాయి. సింగపూర్‌కు చెందిన ఉఎఅ, అబుదాబి, ఖతార్ ప్రభుత్వ పెట్టుబడి నిధులు కూడా ఆసక్తి చూపాయి. దేశీయంగా ఎస్‌బీఐ, ఐసీఐసీఐ ప్రుడెన్షియల్, హెచ్‌డీఎఫ్‌సీ, కోటక్, నిప్పాన్ ఇండియా వంటి మ్యూచువల్ ఫండ్స్‌తో పాటు ఎల్ఐసీ, హెచ్‌డీఎఫ్‌సీ లైఫ్, ఎస్‌బీఐ లైఫ్ సంస్థల భాగస్వామ్యం ఉన్నట్లు సమాచారం. రిటైల్ పెట్టుబడిదారులు కనీసం ఒక లాట్ అంటే 12 షేర్ల కోసం దరఖాస్తు చేసుకోవచ్చు. ఎగువ ధరల శ్రేణి వద్ద ఈ పెట్టుబడికి రూ.13,428 అవసరమవుతుంది. గరిష్ఠంగా 14 లాట్లకు, అంటే 168 షేర్లకు బిడ్లు వేయవచ్చు. జియో ఐపీఓ గ్రే మార్కెట్ ప్రీమియం సుమారు రూ.252గా ఉంది. ఈ అంచనా ప్రకారం షేరు లిస్టింగ్ ధర రూ.1,371 సమీపంలో ఉండవచ్చని, సుమారు 22.5 శాతం లిస్టింగ్ లాభం వచ్చే అవకాశం ఉందని అంచనాలు వెలువడ్డాయి. అయితే, గ్రే మార్కెట్ ప్రీమియం అనేది అనధికారిక సూచిక మాత్రమే. ఇది మారుతూ ఉంటుంది. లిస్టింగ్ ధర లేదా లాభాలకు ఎలాంటి హామీ ఉండదు. జియో ప్లాట్‌ఫామ్స్ రిలయన్స్ గ్రూప్ టెలికాం, డిజిటల్ వ్యాపారాల్లో కీలక సంస్థ. 50 కోట్లకు పైగా వినియోగదారులు ఉన్న రిలయన్స్ జియో ఇన్ఫోకామ్ ఈ వ్యాపార వ్యవస్థలో ముఖ్యమైన భాగంగా ఉంది. టెలికాం సేవలతో పాటు ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ంఎ), క్లౌడ్ సేవలు, ఎంటర్‌ప్రైజ్ టెక్నాలజీ రంగాల్లోనూ విస్తరించేందుకు కంపెనీ దృష్టి సారిస్తోంది. ఐపీఓలో పెట్టుబడిపెట్టే ముందు కంపెనీ ఆర్థిక ఫలితాలు, అప్పులు, విలువ నిర్ధారణ,భవిష్యత్తు వృద్ధి అవకాశాలు, ఐపీఓ ధరను పరిశీలించడం అవసరం. గ్రే మార్కెట్ ప్రీమియం ఎక్కువగా ఉందనే కారణంతో మాత్రమే పెట్టుబడి నిర్ణయం తీసుకోకూడదు.

ఆధార్ పేరు మార్పు నిబంధనలు సులభతరం....



ఆధార్ కార్డుదారులు తమ పేర్లలో ఉండే సవరణలు, మార్పులను సులభంగా పూర్తి చేసుకునేందుకు యూఐడీఏఐ కొత్త నిబంధనలను అందుబాటులోకి తెచ్చింది.

గత నెలలో జారీ చేసిన ఈ కొత్త విధానం సెప్టెంబర్ 18 నుండి అమలులోకి తెచ్చారు. ఇనిషియల్స్ పొడిగించడం, ఇంటిపేరు మార్చడం, పేర్లలో చిన్న చిన్న స్పెల్లింగ్ తప్పులు సరిదిద్దడం, చుక్కలు తొలగించడం, క్యాపిటల్ అక్షరాల లోపాలను సరిచేయడం వంటి చిన్న మార్పులను ఉచితంగా లేదంటే సరళమైన ఐడెంటిటీ ప్రూఫ్ ఇచ్చి ఆధార్ కేంద్రాల్లో సులభంగా అప్‌డేట్ చేసుకోవచ్చు. అలాగే, ఎన్‌రోల్‌మెంట్ సమయంలో సిబ్బంది వల్ల జరిగిన డేటా-ఎంట్రీ లోపాలు లేదా ఇంగ్లీషు నుండి ప్రాంతీయ భాషకు అనువాదంలో వచ్చిన తప్పుల సవరణకు సంబంధిత అఫిడవిట్లు సమర్పిస్తే సరిపోతుంది.

వివాహం లేదా విడాకుల తర్వాత మహిళలు తమ ఇంటిపేరును మార్చుకోవాలనుకుంటే, ప్రూఫ్ ఆఫ్ ఐడెంటిటీ డాక్యుమెంట్‌తో పాటు నిబంధనల ప్రకారం అఫిడవిట్‌ను సమర్పించాల్సి ఉంటుంది. అయితే, పేరును పూర్తిగా మార్చడం లేదా వేరే కొత్త గుర్తింపును పొందడం వంటి పెద్ద మార్పుల కోసం మాత్రం అధికారిక గెజిట్ నోటిఫికేషన్‌తో పాటు అవసరమైన ధృవీకరణ పత్రాలు సమర్పించడం తప్పనిసరి. సమీపంలోని ఆధార్ సేవా కేంద్రంలో అవసరమైన పత్రాలు, బయోమెట్రిక్‌తో పాటు రూ. 75 రుసుము చెల్లించి ప్రక్రియను పూర్తి చేసుకోవచ్చు

ప్రియాగోల్డ్ బిస్కెట్లపై నేపాల్ నిషేధం...



భారత్‌కు చెందిన ప్రముఖ కంపెనీ 'సూర్య ఫుడ్ అండ్ ఆగ్రో లిమిటెడ్' తయారు చేసే 'ప్రియాగోల్డ్ బిస్కెట్ల' దిగుమతి, అమ్మకాలు, పంపిణీపై నేపాల్ ప్రభుత్వం పూర్తి నిషేధం విధించింది. భారత ఆహార భద్రతా మండలి (ఎఫ్ఎస్ఎస్ఏఐ) సూర్య ఫుడ్స్ తయారీ కేంద్రంలో నిర్వహించిన తనిఖీలలో తీవ్రమైన పరిశుభ్రతా లోపాలతో పాటు, మనుషులు వాడేందుకు పనికిరాని పశువుల మేత తవుడును బిస్కెట్ల తయారీలో ఉపయోగిస్తున్నట్లు తేలడంతో చట్టపరమైన చర్యలు చేపట్టింది.

లఎఫ్ఎస్ఎస్ఏఐ అందించిన ఈ నివేదిక, లైసెన్స్ నిలిపివేత ఆదేశాల ఆధారంగా, నేపాల్ ఆహార సాంకేతిక, నాణ్యత నియంత్రణ విభాగం (ఎఫ్‌టీక్యూసీడీ) డైరెక్టర్ జనరల్ సంజీవ్ కుమార్ కర్ణ అత్యవసర సమావేశం నిర్వహించి, ప్రజారోగ్య ప్రయోజనాల దృష్ట్యా ప్రియాగోల్డ్ ఉత్పత్తులను తమ దేశంలో నిషేధిస్తున్నట్లు ప్రకటన విడుదల చేశారు. నేపాల్‌లోని దిగుమతిదారులు, వ్యాపారులు తమ వద్ద ఉన్న ప్రియాగోల్డ్ బిస్కెట్ నిల్వలను తక్షణమే మార్కెట్ నుండి వెనక్కి తీసుకోవాలని, పంపిణీని నిలిపివేయాలని ఆదేశించారు.

ఏఐ ఏజెంట్లను గుడ్డిగా నమ్మలేం....



కంపెనీలలో వ్యాపార నిర్ణయాలు తీసుకోవడం, కీలక సమాచారాన్ని ఉపయోగించడం వంటి పనులు పూర్తి చేస్తున్న ఏఐ ఏజెంట్లను గుడ్డిగా నమ్మలేమని, వాటిని అంతర్గత ప్రమాదాలుగా (ఇన్‌సైడర్ రిస్క్‌లుగా) పరిగణించాలని మైక్రోసాఫ్ట్ హెచ్చరించింది. సరైన ఫలితాలు సాధించేందుకు శిక్షణ పొందిన ఈ మోడళ్లు సంస్థాగత నియమాలను పక్కనబెట్టి, రివార్డ్ హ్యాకింగ్‌కు పాల్పడే అవకాశముందని మైక్రోసాఫ్ట్ సెక్యూరిటీ వైస్ ప్రెసిడెంట్ హయతే గ్యాలట్ వెల్లడించారు. ఈ అవాంఛనీయ ప్రవర్తనకు అడ్డుకట్ట వేసేందుకు సీఈఓ సత్య నాదెళ్ల 'ప్రాజెక్ట్ పర్సెషన్' అనే సెక్యూరిటీ ప్రోగ్రామ్‌ను ప్రకటించారు. దీని ద్వారా ఇతర ఏఐ ఏజెంట్ల కార్యకలాపాలు, అనుమతులను నిరంతరం పర్యవేక్షించి, ముప్పు తలెత్తినప్పుడు వెంటనే నిరోధించేలా 'గార్డియన్ ఏజెంట్లను' మైక్రోసాఫ్ట్ ప్రవేశపెడుతోంది. కేవలం ఏఐ ఏం చేస్తోందో చూడటమే కాకుండా, అది ఆ నిర్ణయం ఎందుకు తీసుకుందో గ్రహించేలా మోడళ్ల ఆలోచనా విధానంలో పారదర్శకత ఉండాలని, అప్పుడే ఊహించని ఏఐ చర్యలకు అడ్డుకట్ట వేయగలమని సంస్థ స్పష్టం చేసింది.

'వారణాసి' ఓ అందమైన ప్రేమకథ



సినీ ప్రేక్షకులు ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్న చిత్రం 'వారణాసి'. దర్శకుడు ఎస్.ఎస్. రాజమౌళి తెరకెక్కిస్తున్న ఈ సినిమాలో మహేష్ బాబు, ప్రియాంక చోప్రా జంటగా నటిస్తున్నారు. సినిమా ప్రకటన వెలువడినప్పటి నుంచి కథాంశంపై అనేక ఊహాగానాలు వినిపిస్తున్నాయి. తాజాగా ఓ అంతర్జాతీయ మీడియా సంస్థకు ఇచ్చిన ఇంటర్వ్యూలో రాజమౌళి ఈ సినిమా కథ, అందులోని భావోద్వేగాల గురించి ఆసక్తికర విషయాలు పంచుకున్నారు. 'వారణాసి' టైమ్ ట్రావెల్ నేపథ్యంలో సాగే చిత్రమని ఇప్పటికే వెల్లడైంది. అయితే ఇందులో కేవలం సైన్స్ ఫిక్షన్ అంశాలకే పరిమితం కాకుండా, పౌరాణిక నేపథ్యం, భావోద్వేగాలకు కూడా పెద్దపీట వేసినట్లు రాజమౌళి వివరించారు. తండ్రికొడుకుల మధ్య అనుబంధంతో పాటు యువతీయువకుల మధ్య సాగే అందమైన ప్రేమకథ కూడా ఇందులో ఉంటుందని తెలిపారు. ఆరు లేదా ఏడు విభిన్న చిత్రాల కథాంశాలను ఒకే సినిమాలో మేళవించిన అనుభూతి 'వారణాసి'ని చూస్తున్నప్పుడు కలుగుతుందని రాజమౌళి పేర్కొన్నారు. భిన్నమైన అంశాలన్నింటినీ సమన్వయం చేసి ఒకే కథగా మలచడం ఈ సినిమా నిర్మాణంలో అతిపెద్ద సవాలుగా నిలిచిందని చెప్పారు. మరోవైపు, చిత్రీకరణకు ఇంకా పది రోజుల సమయం మాత్రమే మిగిలి ఉందని రాజమౌళి వెల్లడించారు. దీంతో అక్టోబరు నాటికి షూటింగ్ పూర్తయ్యే అవకాశముంది. నవంబరు నుంచి పోస్ట్ ప్రొడక్షన్ పనులతో పాటు సినిమా ప్రచార కార్యక్రమాలపైనా దృష్టి సారించనున్నట్లు తెలుస్తోంది.

'స్పిరిట్'.... కొత్త రిలీజ్ డేట్ ఫిక్స్



అగ్ర కథానాయకుడు ప్రభాస్, దర్శకుడు సందీప్ రెడ్డి వంగా కాంబినేషన్‌లో తెరకెక్కుతున్న భారీ చిత్రం 'స్పిరిట్'. ఈ సినిమా థియేట్రికల్ రిలీజ్ డేట్‌ను లాక్ చేసుకుంది. భారీ అంచనాలున్న ఈ యాక్షన్ డ్రామా 2027 అక్టోబర్ 29న దీపావళి పండుగ సందర్భంగా ప్రపంచవ్యాప్తంగా థియేటర్లలో విడుదల కానుంది. మేకర్స్ తాజాగా విడుదల చేసిన కొత్త రిలీజ్ పోస్టర్ ద్వారా విడుదల తేదీని ప్రకటించారు. ఈ పోస్టర్‌లో ప్రభాస్ ఇంటెన్స్, స్టైలిష్, మిస్టీరియస్ అవతార్‌లో కనిపిస్తున్నారు. భారీ స్థాయి సినిమాలతో ప్రేక్షకులను ఆకట్టుకునే రెండు పవర్ హౌస్ లు స్పిరిట్'తో ఒక్కటవుతున్నారు. తన మొదటి మూడు సినిమాలతోనే బాక్సాఫీస్ వద్ద బలమైన ట్రాక్ రికార్డ్‌ను సొంతం చేసుకున్న సందీప్ రెడ్డి వంగా.. ప్రభాస్‌ను మరో ఇంటెన్స్, పవర్ ఫుల్ కథలో ఆవిష్కరించబోతున్నారు. ఈ క్రేజీ కాంబినేషన్‌పై ఇప్పటికే భారీ ఆసక్తి నెలకొంది. పాన్ ఇండియా స్టార్ ప్రభాస్ కోసం దర్శకుడు ఎలాంటి పాత్రను, ఎలాంటి ప్రపంచాన్ని సృష్టించారో తెలుసుకోవడానికి ప్రేక్షకులు ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. త్రిప్తి డిమ్రి కథానాయికగా, వివేక్ ఒబెరాయ్ కీలక పాత్రలో కనిపించనున్నారు. భద్రకాళి పిక్చర్స్, టీ-సిరీస్ ఫిల్మ్స్ బ్యానర్లపై ప్రణయ్ రెడ్డి వంగా, భూషణ్ కుమార్ భారీ స్థాయిలో ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. ప్రభాస్ స్టార్‌డమ్, సందీప్ రెడ్డి వంగా ప్రత్యేకమైన స్టోరీ టెల్లింగ్, దీపావళి పండుగ విడుదల.. ఈ మూడు అంశాలతో ఈ సినిమా భారీ థియేట్రికల్ అట్రాక్షన్‌గా రూపుదిద్దుకుంటోంది అని మేకర్స్ అన్నారు.

సంక్రాంతి రేసులో సాయి ధరమ్ తేజ్ మూవీ..



మెగామేనల్లుడు సాయి ధరమ్ తేజ్ నటిస్తున్న లేటెస్ట్ యాక్షన్ డ్రామా 'సంబరాల ఏటిగట్టు'. రోహిత్ కేపీ దర్శకత్వం వహిస్తున్న ఈ మూవీ షూటింగ్ కంప్లీట్ చేసుకున్న తాజాగా అఫీషియల్ అప్డేట్ ఇచ్చారు మేకర్స్. 'మెగా సుప్రీమ్ హీరో సాయి ధరమ్ తేజ్ కెరీర్‌లోనే అత్యంత ప్రతిష్ఠాత్మకంగా తెరకెక్కుతున్న సంబరాల ఏటిగట్టు సినిమా షూటింగ్ అధికారికంగా పూర్తయింది. వాడని వెపన్ లేదు, రక్తం వాడని రోజు లేదు.. ఈ సంక్రాంతికి ఫ్యామిలీ సినిమాలతో పాటు బ్లడ్ బాత్‌కు సిద్ధంగా ఉండండి.. పోస్ట్ ప్రొడక్షన్ పనులు ఫుల్ స్వింగ్‌లో జరుగుతున్నాయి' అంటూ ఓ స్పెషల్ వీడియో పంచుకున్నారు. 160 రోజులకు పైగా, 10కి పైగా భారీ షెడ్యూళ్లలో ఎంతో శ్రమించి సాగిన షూటింగ్‌కు ఎట్టకేలకు ముగింపు పలకడంతో.. ఈ వీడియో చివరిలో సాయి ధరమ్ తేజ్ మూవీ టీమ్ అందరిపై రక్తం పోసి రివేంజ్ తీర్చుకున్నాడు. ప్రజెంట్ ఈ స్పెషల్ వీడియో వైరల్ అవుతుంది. కాగా.. ఇప్పటికే ఈ మూవీ నుంచి వచ్చిన ప్రతి అప్డేట్ ప్రేక్షకులను ఎంతగానో ఆకట్టుకోగా.. తాజాగా సాయి ధరమ్ తేజ్ బర్త్‌డే సందర్భంగా విడుదల చేసిన పోస్టర్‌లో.. అతడు 'బాలి' అనే పాత్రలో చేతిలో కత్తితో యుద్ధవీరుడిలా కనిపిస్తూ సినిమాపై అంచనాలను పెంచేశారు.

వివాదాస్పద వ్యాఖ్యలపై క్లారిటీ ఇచ్చిన అనుపమ!



యంగ్ హీరోయిన్ అనుపమ పరమేశ్వరన్, విలక్షణ నటుడు నరేష్, దర్శకుడు తరుణ్ భాస్కర్, అఖిల్ రాజ్ ప్రధాన పాత్రల్లో నటించిన లేటెస్ట్ మూవీ 'క్రేజీ కల్యాణం'. బద్రప్ప గాజుల దర్శకత్వంలో తెరకెక్కిన ఈ చిత్రం అక్టోబర్ 16న థియేటర్లలో విడుదల వర్కింగ్ రన్‌తో ప్రేక్షకులను ఆకట్టుకుంటోంది. అయితే, ఈ మూవీ ప్రమోషన్స్ సమయంలో నరేష్ పెళ్లి, పిల్లల గురించి చేసిన వ్యాఖ్యలు తీవ్ర దుమారం రేపాయి. ఈ వివాదంపై ఓ ప్రెస్‌మీట్‌లో భాగంగా నరేష్ వ్యాఖ్యలపై అనుపమ ఓపీనియన్ అడగ్గా.. దానికి ఆమె ఆమె పెళ్లి వద్దని, కేవలం పిల్లలను మాత్రమే కనాలని చెప్పినట్లుగా ఒక చిన్న వీడియో క్లిప్ నెట్టింట విపరీతంగా వైరల్ అయింది.

దీనిపై నెటిజన్లు తీవ్రస్థాయిలో విమర్శలు గుప్పించడంతో తాజాగా, 'క్రేజీ కల్యాణం' సక్సెస్ మీట్‌లో పాల్గొన్న అనుపమ దీనిపై స్పందిస్తూ అసలు నిజాలను వెల్లడించారు. తన వ్యాఖ్యలను సగం మాత్రమే కట్ చేసి తప్పుగా ప్రచారం చేస్తున్నారని ఆమె మండిపడ్డారు. తానెప్పుడూ పెళ్లి చేసుకోవద్దని చెప్పలేదని అనుపమ స్పష్టం చేశారు. పెళ్లి చేసుకోకపోయినా పిల్లలు కావాలనుకుంటే ప్లాన్ చేసుకోవచ్చని, కానీ కేవలం పిల్లల కోసమే పెళ్లి చేసుకుని ఆ తర్వాత విడాకులు తీసుకోవడం సరైన పద్ధతి కాదని మాత్రమే చెప్పానని వివరించారు.

పిల్లల్ని కనేటప్పుడు వారికి సంతోషకరమైన జీవితాన్ని అందించడం ముఖ్యమనితన అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు. ఇక పక్కనే ఉన్న నరేష్ కూడా ఈ విషయంలో క్లారిటీ ఇచ్చారు. తన వ్యాఖ్యల వల్ల ఎవరైనా బాధపడి ఉంటే క్షమించాలని కోరారు. ప్రపంచంలో జనాభా తగ్గిపోతోందని, పెళ్లిళ్లకు భయపడి లివిన్ రిలేషన్‌షిప్‌ల వైపు మొగ్గు చూపుతున్నారని అన్నారు. పెళ్లి చేసుకున్నా లేదా రిలేషన్‌షిప్‌లో ఉన్నా పిల్లలను కనాలని, లేకపోతే సృష్టి ఆగిపోతుందనే ఉద్దేశంతోనే మాట్లాడానని తెలిపారు. దీంతో ఈ వివాదానికి చెక్ పడినట్లు అయింది.

'భోగి' సెకండ్ సింగిల్ అప్డేట్!



హీరో శర్వానంద్, పవర్ ఫుల్ డైరెక్టర్ సంపత్ నంది కాంబినేషన్‌లో వస్తున్న లేటెస్ట్ యాక్షన్ ఎంటర్‌టైనర్ 'భోగి'. 1960ల కాలం నాటి పీరియాడిక్ బ్యాక్‌డ్రాప్‌లో తెరకెక్కుతున్న ఈ సినిమా నుంచి ఇప్పటికే వచ్చిన ప్రతి అప్డేట్‌తో పాటు.. ఇప్పుడు ఇదే జోష్‌తో తాజాగా సెకండ్ సింగిల్ అప్డేట్ ఇచ్చారు మేకర్స్.

'హింస అనేది కథలో సగం మాత్రమే.. మిగిలిన సగం ఒక మధురమైన రాగం.. భోగి చిత్రం నుండి రెండవ పాట విడుదల కార్యక్రమం రేపు (అక్టోబర్ 19) రాత్రి 8 గంటల నుండి.. మాకినేని బసవ పున్నయ్య స్టేడియం, విజయవాడలో జరగబోతున్నది.. అక్కడ కలుద్దాం!' అంటూ ఓ పోస్టర్ రిలీజ్ చేశారు. ప్రజెంట్ నెట్టింట వైరల్ అవుతూ ఆకట్టుకుంటోంది. కాగా.. ఈ సినిమాలో అనుపమ పరమేశ్వరన్,డింపుల్ హయాతీ హీరోయిన్లుగా నటిస్తున్నారు. శ్రీసత్యసాయి ఆర్ట్స్ బ్యానర్‌పై నిర్మాత కె.కె. రాధామోహన్ ఈ సినిమాను నిర్మిస్తుండగా, భీమ్స్ సిసిరోలియో తన సంగీతంతో అదరగొట్టడానికి సిద్ధమయ్యారు. ప్రస్తుతం షూటింగ్ శరవేగంగా జరుపుకుంటున్న ఈ సినిమా ఈ ఏడాది నవంబర్ 12న విడుదల కాబోతున్నది.

అమ్మవారి అపారమైన శక్తి, కరుణకు ప్రతిబింబం



నవరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని బిర్లా స్టూడియోస్, టెంపుల్ టౌన్ పిక్చర్స్ సంయుక్తంగా నిర్మిస్తున్న భక్తిరస చిత్రం 'కనకదుర్గ'. ఈ చిత్రంలో అల్లరి నరేశ్, కాజల్ చౌదరి ప్రధాన పాత్రల్లో నటిస్తున్నారు. ప్రదీప్ మద్దాలి దర్శకత్వం వహిస్తుండగా, బీవీఎస్ రవి కథను అందించారు. ఈ సినిమా నుంచి తొలి పాట 'అమ్మ కనకదుర్గ'ను విజయవాడలో ఏర్పాటు చేసిన ఓ ప్రత్యేక కార్యక్రమంలో విడుదల చేశారు. సంగీత దర్శకుడు తమన్ స్వరపరిచిన ఈ పాటను జీ మ్యూజిక్ కంపెనీ ప్రేక్షకుల ముందుకు తీసుకొచ్చింది. ఈ పాటకు సిరాశ్రీ సాహిత్యం అందించారు. కనకదుర్గమ్మ దివ్య అనుగ్రహం, శక్తి, ఆధ్యాత్మిక విశిష్టతను చాటిచెప్పేలా ఈ పాటను రూపొందించారు. ఈ సందర్భంగా హీరో అల్లరి నరేష్ మాట్లాడుతూ, 'నేను ఇప్పటివరకు ఎన్నో డిఫరెంట్ జోనర్స్ మూవీస్ చేశాను. అయితే తొలిసారి ఇలాంటి భక్తిరస చిత్రంలో నటిస్తున్నాను. ఈ నవరాత్రుల్లో ఎక్కడ చూసినా మార్మోగిపోయేలా ఒక పాటను కంపోజ్ చేయాలని తమన్ని కోరాను. ఆయన అద్భుతమైన పాటను అందించారు. సినిమా షూటింగ్ పూర్తయింది.

సినిమా త్వరలోనే ప్రేక్షకుల ముందుకు వచ్చేందుకు సిద్ధమవుతోంది' అని అన్నారు. 'తమన్ తనదైన శైలిలో ఈ పాటకు ప్రాణం పోశారు.ప్రదీప్ మద్దాలి దర్శకత్వం వహిస్తుండగా, బీవీఎస్ రవి కథను అందించారు. ఈ సినిమా నుంచి తొలి పాట 'అమ్మ కనకదుర్గ'ను విజయవాడలో ఏర్పాటు చేసిన ఓ ప్రత్యేక కార్యక్రమంలో విడుదల చేశారు. సంగీత దర్శకుడు తమన్ స్వరపరిచిన ఈ పాటను జీ మ్యూజిక్ కంపెనీ ప్రేక్షకుల ముందుకు తీసుకొచ్చింది. ఈ పాటకు సిరాశ్రీ సాహిత్యం అందించారు. కనకదుర్గమ్మ దివ్య అనుగ్రహం, శక్తి, ఆధ్యాత్మిక విశిష్టతను చాటిచెప్పేలా ఈ పాటను రూపొందించారు.

సినిమాలో కీలకమైన భక్తి భావాన్ని, ఆధ్యాత్మికతను తన సంగీతంతో అద్భుతంగా ఆవిష్కరించారు' అని బిర్లా స్టూడియోస్ సహ నిర్మాత సునీల్ చైనాని చెప్పారు. టెంపుల్ టౌన్ పిక్చర్స్ నిర్మాతలు అజిత్ ఠాకూర్, బీవీఎస్ రవి మాట్లాడుతూ, 'ఈ పాట భక్తుల హృదయాల్లో ప్రత్యేక స్థానం సంపాదించుకోవడంతో పాటు, వారి ప్రార్థనలు, పండుగ వేడుకల్లో భాగం కావాలని కోరుకుంటున్నాం' అని తెలిపారు. 'సంగీతానికి భాష, సంస్కృతి, తరాలకు అతీతంగా ప్రజలను అనుసంధానించే శక్తి ఉందని జీ మ్యూజిక్ కంపెనీ విశ్వసిస్తుంది. ఈ పాట కనకదుర్గమ్మవారి ఆధ్యాత్మిక విశిష్టతను, భక్తి సంగీతానికి ఉన్న శక్తిని చాటిచెబుతుంది' అని జీ మ్యూజిక్ కంపెనీ చీఫ్ బిజినెస్ ఆఫీసర్ సుజల్ పరేఖ్ చెప్పారు.

నేనెవరో ప్రపంచానికి తెలిసింది!



పీపుల్ మీడియా ఫ్యాక్టరీ బ్యానర్ పై టీజీ విశ్వ ప్రసాద్, కృతి ప్రసాద్ నిర్మించిన సినిమా 'గరివిడి లక్ష్మి'. ఆంధ్రప్రదేశ్‌కి చెందిన లెజెండరీ జానపద గాయని గరివిడి లక్ష్మి కథని ప్రేక్షకులు ముందుకు తీసుకొచ్చారు. గరివిడి లక్ష్మి పాత్రలో ఆనంది నటించారు. గౌరి నాయుడు జమ్ము దర్శకత్వం వహించారు. ప్రేక్షకులు ముందుకు వచ్చిన ఈ సినిమాకి అద్భుతమైన రెస్పాన్స్ వస్తోంది.

ఈ సందర్భంగా మేకర్స్ సక్సెస్ మీట్ నిర్వహించారు.

ఈ వేడుకలో గాయని గరివిడి లక్ష్మికి మేకర్స్ సన్మానం చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, 'నా కథ కోసం డైరెక్టర్ గౌరీ నాయుడు చాలా తిరిగాడు. తను పడిన శ్రమ చూసి నా కథ చెప్పాను. అలా చెప్పినందుకు ఈ రోజు నన్ను ప్రపంచానికి పరిచయం చేశాడు. నేను బుర్రకథ ఆడాను. బుర్రకథలో నాకు పేరు ఉంది. కానీ ఈ సినిమా ద్వారా ప్రపంచం మొత్తానికి తెలిసింది. నిర్మాత కృతి చిన్న పాప. తనకు నా కథను ఎందుకు తీసుకోవాలనిపించిందో తెలియదు.

నా కథను సినిమాగా చేసినందుకు, సినిమా చూసిన అందరికీ ధన్యవాదాలు. ఈ సినిమా చూసిన వాళ్లందరూ కూడా నాలాగే ఆనంది చేసిందని చెబుతుంటే ఆనందంగా అనిపించింది' అని తెలిపారు. 'చాలామంది 'ఈ స్టోరీని నువ్వు ఎందుకు సెలెక్ట్ చేసుకున్నావు? ఇందులో ఏం స్పెషాలిటీ కనిపించింది?' అని అడిగారు.

Edited, Printed, Published & Owned by PUSALA SRINIVAS, Printed at D.K. Publications,2-3-691/1/A CPL Main Road, Amberpet, Hyderabad and Published # Do.No. 2-2-1075/20/E/1, Opp. Bathukammakunta, Bagh Amberpet, Hyderabad - 13. Editor : PUSALA SRINIVAS, RNI. NO. APTEL/2008/26737. Cell: 9603754136, 9949653944 E-mail: dkchaatimpu80@gmail.com